సామాన్యుడు
గత వారంలో...పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
2-10-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 243 పేజీలు : 10+4 వెల : 6.50

లండన్ నుంచి భారత్‌కు
ఛత్రపతి 'పులిపంజా'
తుర్కియే పార్లమెంటు
వద్ద ఆత్మాహుతి దాడి
5లో

## తెలంగాణలో జాతీయ పసుపు బోర్డు

### వరాల జల్లు కురిపించిన ప్రధాని

రూ.900 కోట్లతో గిరిజన వర్సిటీ
సమ్మక్క-సారక్క పేరు
కాచిగూడ- రాయచూర్ మధ్య కొత్త రైలు
హనుమకొండ - మహబూబాబాద్ - వరంగల్- ఖమ్మం జిల్లాలతో ఆర్థిక కారిడార్
చమురు గ్యాస్ పైప్‌లైన్‌కు శంకుస్థాపన
రూ. 13,500 కోట్ల అభివృద్ధి పథకాలు
జాతికి అంకితం చేసిన ప్రధాని మోడీ

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** తెలంగాణలోని మహ బూబ్‌నగర్‌లో రూ.13500 కోట్ల విలువైన అభివృద్ధి పథకాలను ప్రధాని నరేంద్ర మోడీ జాతికి అంకితం చేశారు. ఈమేరకు ఆ పనులకు వర్చువల్ విధానంలో ప్రధాని శంకుస్థాపన చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూ ర్‌లోని అమిస్తాపూర్‌లో నిర్వహించిన బహిరంగ సభ వేదికగా జాతికి అంకితం చేసినట్లు ప్రకటించారు. పాలమూరు వేదికగా పలు అభివృద్ధి పథకాలను జాతికి అంకితం చేయడంతో పాలమూరు నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాగ్‌పూర్-విజయవాడ ఆర్థిక కారిడార్‌లోని కీలక రహదారి ప్రాజెక్టుకు శంకస్థాపన చేశారు. హైదరాబాద్- ≫2

# మార్పు దిశగా జనం




'నా కుటుంబ సభ్యులారా!' అంటూ తెలుగులో ప్రసంగం ప్రారంభించిన ప్రధాని మోడీ

ఆదివారం పాలమూరు ప్రజాగర్జన సభకు హాజరైన జనసందోహం. సభలో అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ

## అవినీతి రహిత పాలన కావాలంటున్న తెలంగాణ ప్రజలు

బిజెపితోనే మార్పు సాధ్యం
కాంగ్రెస్, బిఆర్ఎస్ కుటుంబ పార్టీలు
పాలమూరు ప్రజాగర్జన సభలో ప్రధాని మోడీ

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** తెలంగాణ మార్పు కోరుకుం టుందని, అవినీతి రహిత పాలన రావాలని, ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అది బీజేపీ వల్లే సాధ్యం అని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలం పరిధిలోని అమిస్తా పూర్ వద్ద ఆదివారం నిర్వహించిన పాలమూరు ప్రజాగర్జన సభలో మోడీ ప్రసంగించారు. ముందుగా గవర్నర్ తమిళిసైతో కలిసి రూ.13500కోట్ల విలువైన అభివృద్ధి పథకాలను వర్చువల్ విధానంలో ప్రారంభించి జాతికి అంకితం చేశారు. అనంతరం బహిరంగ సభలో నా కుటుంబ సభ్యులారా అంటూ మోడీ ప్రసంగం ప్రారంభించడంతో ప్రజల ఈలలు, హర్షద్వానాలు మోర్మోగాయి. ఈ సందర్భంగా మోడీ ప్రసంగిస్తూ 2014కు ముందు తెలంగాణలో కేవలం 2500 కిలోమీటర్ల జాతీయ రహదారులు నిర్మిస్తే తొమ్మిదేండ్లలోనే తెలంగాణలో ≫2

## అంగన్వాడీ టీచర్లకు పీఆర్సీ

పెండింగ్ బిల్లులకు నిధులు విడుదల: మంత్రి హరీష్‌రావు
2లో

## 'నమో' అంటే నమ్మించి మోసం చేయడం

రైతు హంతక రాజ్యం మీది, జైకిసాన్ సర్కార్ మాది
రుణమాఫీ జరగలేదనడం మిలియన్ డాలర్ జోక్
ప్రధాని మోడీ వ్యాఖ్యలపై మంత్రి కెటిఆర్ కౌంటర్


**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్1:** 'నమో' అంటే నమ్మించి మోసం చేయడమని తెలంగాణ ప్రజలకు తెలుసని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఎద్దేవా చేశారు.' పాలమూరు ప్రజాగర్జన' సభలో ప్రధాని నరేంద్రమోడీ చేసిన వ్యాఖ్యలపై కెటిఆర్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. తెలం గాణ ప్రజలు కాదు.. జాతీయస్థాయిలో అధికార మార్పు ≫2




## రాజకీయ పునరావాస కేంద్రంగా మారిన టిఎస్‌పిఎస్సీ

రహదారుల దిగ్బంధానికి కాంగ్రెస్ మద్దతు: రేవంత్

**హైదరాబాద్, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** తెలంగాణకు పట్టిన చీడ,పీడ కమిషన్ల కెసిఆర్ నిరుద్యోగల జీవితాలతో చెలగాటమాడుతు న్నాడని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం ≫2





ఆదివారం కాచిగూడ– రాయచూర్ మధ్య కొత్త రైలును ప్రారంభించిన ప్రధాని మోడీ. చిత్రంలో గవర్నర్ తమిళిసై, ఎంపి సంజయ్



ఆదివారం పాలమూరు ప్రజాగర్జన సభలో ప్రధాని మోడీకి అభివాదం చేస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, చిత్రంలో లక్ష్మణ్, అరుణ, ఈటల తదితరులు

# మార్పు దిశగా జనం

≫ రూ.లక్ష కోట్లతో అదనంగా 2,500కిలోమీటర్ల జాతీయ రహదారులు నిర్మించామన్నారు. రాణిరుద్రమదేవి లాంటి వీరవనితలు పుట్టిన గడ్డ ఇది అన్నారు. కొద్ది రోజుల క్రితమే మహిళలకు చట్టసభల్లో నారీ శక్తి బిల్లుతో 33శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లు ఆమోదించడంతో వారికి రాజకీయ అవకాశాలు పెరుగుతాయన్నారు. తెలంగాణ సోదరిమణులకు ఢిల్లీలో ఒక సోదరుడున్నాడని, వారి అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తాడన్నారు. ఎలాంటి షూరిటీలు లేకుండా ముద్ర పథకం కింద మహిళలకు రుణాలు మంజూరు చేశామన్నారు. పీఎం ఆవాస్ యోజనా కింద ఇండ్లు లేని పేదలకు ఇండ్ల నిర్మాణం చేపట్టామన్నారు.

రైతుగాలం ఆరుగాలం కష్టించి పండించే పంటకు కేంద్రం మద్దతు ధర ఇస్తుందన్నారు. కాంగ్రెస్ హయాంలో తెలంగాణకు 2014లో రూ.3400కోట్లు గిట్టుబాటు కల్పిస్తే బీజేపీ అధికారంలోని వచ్చాక ఒక్క ఏడాదిలోనే రైతు శ్రేయస్సు రూ.27వేల కోట్ల ఖర్చు చేస్తూ నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసిందన్నారు. తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టుల పేరుతో అవినీతి జరుగుతుంది. తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టులు ప్రారంభోత్సవాలు జరుగుతాయి కానీ రైతులకు నీళ్ల మాత్రం రావడంలేదన్నారు. రుణమాఫీ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం మాట తప్పిందని, రైతులు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి నెలకొన్నదన్నారు. తెలంగాణలో బీజేపీ లేకున్నా, ఎరువులు, పెట్టుబడి కింద రూ.10వేల కోట్లు కిసాన్ సమ్మాన్ నిధి అందజేశామన్నారు. కరోనాకు ముందు తర్వాత పసుపు ఉత్పత్తి ఎగుమతి రెట్టింపు అయిందన్నారు. అందుకే దీన్నిదృష్టిలో ఉంచుకొని తెలంగాణలో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని, ఇది తెలంగాణకు ఎంతో మేలు చేస్తుందన్నారు. తెలంగాణ గొప్ప కళలతో కూడుకున్నదని, నైపుణ్యాలకు ప్రత్యేకత, ఇక్కడి ఉత్పత్తులు ప్రపంచంలో పేరుందని ప్రసంశించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం హస్తకళలు, చేనేత వారికి గొప్ప ఉత్పత్తులు, ఎగుమతులకు అవకాశం కల్పిస్తామన్నారు. ములుగు జిల్లాలో కేంద్ర ఆదివాసీ యూనివర్సిటీ రూ.900కోట్లతో ప్రారంభిస్తామన్నారు. రాష్ట్రం ప్రభుత్వం మాత్రం స్థలం ఇవ్వడంలేదన్నారు. కారు స్టీరింగ్ ఎవరి వద్ద ఉందో తెలుసని మజ్లిస్ పార్టీని ఉద్దేశించి అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు కుటుంబ పార్టీలన్నారు. తెలంగాణ అభివృద్ధి కుంటుపడిందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అవినీతి, కమిషన్ కోసమే పని చేస్తున్నాయన్నారు. వారి అవసరాల కోసం ఇతరుకుల చిన్న చిన్న పదవులు కట్టబెడుతున్నారని ఆరోపించారు. రెండు పార్టీలు అధికారం మొత్తం వారి గుప్పెట్లో పెట్టుకుని ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలుగా మారి ప్రభుత్వాన్ని నడుపుతున్నాయన్నారు. దోచుకోవడం తప్పా వారికి ఇంకేమీ పట్టదన్నారు. తెలంగాణలో బీజేపీ ఆదరణ పెరుగుతుందని, మోదీ ఇచ్చే గ్యారంటీపై ప్రజలకు నమ్మకం ఉందని, మోడీ హామీ ఇస్తే నెరవేరుస్తాడన్నారు. పాలమూరు ప్రజల ఉత్సాహం చూసేత కాంగ్రెస్, టీఆర్ఎస్‌కు నిద్రపట్టదన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, జాతీయ కార్యవర్గ సభ్యుడు జితేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ఈటల రాజేందర్‌రెడ్డి, రఘునందన్, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, బీజేపీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్, మాజీ ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి, నేతలు శాంతికుమార్, పద్మాజారెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మాచారి , మాజీ మంత్రి పీ చంద్రశేఖర్, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యు ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## 'మోడీ నోట 'పాలమూరు' మాట రాలే..'

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** పాలమూరు –రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సంబంధించి మోడీ ప్రసంగంలో లేకపోవడం ఉమ్మడి జిల్లా ప్రజలను నిరాశపరిచినట్లే అని బీఆర్ఎస్ నాయకులు అంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందించిన పాలమూరు ఎత్తిపోతల పథకానికి సంబంధించి ఏండ్లుగా జాతీయ హోదా ఇవ్వాలంటూ బీఆర్ఎస్ నేతలు కోరుతూ వచ్చారు. కృష్ణాజలాల్లోనూ తెలంగాణ వాటా తేల్చాలని పలుమార్లు స్వయంగా మోడీకి లేఖ రాశానని సీఎం కేసీఆర్ చెప్పారు. ఇటీవల మంత్రి కేటీఆర్ వనపర్తి పర్యటన సందర్భంగా కూడా జాతీయ హోదా విషయమై మాట్లాడుతూ కేంద్రం నాన్చుతుందని చెప్పారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి ప్రధాని మోడీకి తెలంగాణ అంటే అక్కసు అని, కర్ణాటకలోని అప్పర్‌భద్రకు జాతీయ హోదా ఎలా ఇస్తారు..పాలమూరు ప్రాజెక్టుకు ఎందుకు ఇవ్వరో చెప్పాలంటూ డిమాండ్ చేశారు. పాలమూరు ప్రజలకు వివరించాలని కోరారు. ఈ క్రమంలో మోడీ సభ దృష్ట్యా ఏదైనా ప్రకటన వెలువడుతుందని ఆశించిన నేతలకు నిరాశమిగిలింది. ఇదిలా ఉండగా పాలమూరు –రంగారెడ్డి ఎత్తిపోతల పథకం 2016లో రూ,35వేలకోట్ల కేసీఆర్ శంకుస్థాపన చేశారని, పలుమార్లు డిజైన్ మార్చారని,ఆయకట్టు పెంచారని దానికి సంబంధించిన డీపీఆర్ కేంద్రానికి సమర్పించకుండానే జాతీయ హోదా విషయం ఎలా మాట్లాడుతారని అంటున్నారు.

# గోల్కొండపై కాషాయ జెండా ఎగరేస్తాం..

## బిఆర్ఎస్, కాంగ్రెస్, మజ్లిస్‌ది ఒక్కటే డిఎన్ఎ

## తెలంగాణలో అభివృద్ధి పనుల ప్రారంభానికి ప్రధాని వస్తే ముఖ్యమంత్రికి తీరిక లేదు..

### భూత్పూర్ బహిరంగ సభలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** 'సమ్మక్క –సారక్క పేరుతో గిరిజన విశ్వవిద్యాలం ఏర్పాటు చేయడం చాలా సంతోషాన్నిచ్చింది.. పసుపు రైతులు తమకు పసుకు బోర్డు కావాలని పోరాటాలు, ఉద్యమాలు చేశారు..అది బీజేపీ హయాంలోనే నెరవేరింది..తెలంగాణలో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటుకు కేంద్రం అంగీరించడం తెలంగాణ జాతి గర్వించదగ్గ విషయం..బీజేపీ కార్యకర్తగా నేను గర్వపడుతున్నా" నని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్‌లోని అమిస్తాపూర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. పోరాటాలు చేసి సాధించుకున్న తెలంగాణ నేడు ఎలా మారిందో ప్రజలు గమనించాలన్నారు. ఇంత దరిద్రపు ముఖ్యమంత్రిని, మోసపూరితమైన, అబద్ధాలు మాట్లాడే ముఖ్యమంత్రిని తాను ఎప్పుడు చూడలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం తొమ్మిది లక్షల కోట్లు తెలంగాణకు ఖర్చు చేస్తే కేసీఆర్ మాత్రం కేంద్రం ఏమీ ఇవ్వలేదంటూ అబద్ధపు ప్రచారం చేస్తున్నారన్నారని చెప్పారు. రూ.1350 కోట్లతో ఎయిమ్స్ హాస్పిటల్ బిల్డింగ్‌కు శంకుస్థాపన సీఎం కేసీఆర్‌కు కార్యక్రమానికి రావడానికి తీరిక లేదన్నారు. రామగుండంలో రూ.6500కోట్లతో తెలంగాణ రైతులకు యూరియా పరిశ్రమ ప్రారంభిస్తే ప్రారంభానికి రావడానికి సీఎంకు తీరిక లేదన్నారు. ఎంఎంటీఎస్ ఫేజ్–2 ప్రారంభిస్తే ప్రధాని వస్తే సీఎంకు తీరికలేదన్నారు. రూ.425కోట్లతో నాంపల్లి రైల్వే స్టేషన్ ఏర్పాటుకు ఫౌండేషన్ వేస్తే కేసీఆర్‌కు తీరికలేదన్నారు. రూ.30వేల కోట్లతో అనేక రైల్వే స్టేషన్ల అభివృద్ధి చేస్తే ముఖ్యమంత్రికి తీరికలేదన్నారు. ముఖ్యమంత్రి మాత్రం ఫాంహౌస్‌లోనే ఉంటాడని, ఆయన మాటలు కోటలు దాటుతాయని, అడుగు మాత్రం ప్రగతి భవన్ దాటదన్నారు. లక్ష కోట్లతో జాతీయ రహదారులు ప్రారంభిస్తే ప్రధాని మోడీ వచ్చినా మన ముఖ్యమంత్రికి మాత్రం తీరిక ఉండదన్నారు. తెలంగాణలో నిజాం, రజాకార్ల పాలన ఉందన్నారు. కాంగ్రెస్ కుంభకోణాల పార్టీ, అవినీతి పార్టీ అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలవి కుటుంబ పాలన అని, రెండు పార్టీలకు గురువు మూర్ఖుడు అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌కు అమ్ముడుపోతారని, బీఆర్ఎస్‌కు ఓటేస్తే మజ్లిస్‌కు ఓటిసినట్లేనని, ఆ మూడు పార్టీల డీఎన్ఏ ఒక్కటేనన్నారు. హైదరాబాద్‌లోని గోల్కొండపై కాషాయం జెండా ఎగురవేయాలని, కేసీఆర్‌ను ఫాంహౌస్‌కు పంపించాలన్నారు.

## రాజకీయ పునరావాస కేంద్రంగా మారిన టిఎస్‌పిఎస్సీ

≫ చేశారు. రాజకీయ నిరుద్యోగులకు పునరావాస కేంద్రంగా టిఎస్‌పిఎస్‌సిని మార్చడంతో ఉద్యోగ నియాకాల్లో అక్రమాలకు తెరలేచాయని విమర్శించారు. ఆదివారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో టిఎస్‌పిఎస్‌సి ప్రక్షాళన పై నిరుద్యోగులు ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుమాస్తా స్థాయి కూడా లేని అనర్హులు పాలకమండలిలో సభ్యులుగా వుంటే గ్రూప్–1 పరీక్ష నిర్వహణకు ఎలా నిర్వహిస్తారని ఆయన ప్రశ్నించారు. యువత జీవితాలను ప్రభావితం చేసే టిఎస్‌పిఎస్‌సి పాలకమండలి నియామకాలు చేసేప్పుడు అర్హులను నియమించాలని కాంగ్రెస్ పార్టీ ముందుగానే హెచ్చరించినా ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని నిస్సహాయతను వ్యక్తం చేశారు.ఇపుడు లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుకుంటున్నారని ఆవేదన చెందారు.కంప్యూటర్లతో పేపర్లు లీకేజి అవుతుంటే ఐటి మంత్రి కెటిఆర్ ఏం చేస్తున్నాడని నిలదీశారు.

గ్రూప్–1 పరీక్ష అంశంలో హైకోర్టు తప్పుబట్టినా ఇంకా రాష్ట్రపాలకులకు బుద్ధిరాలేదని విమర్శించారు. నిరుద్యోగుల సమస్య పరిష్కారంలో కెసిఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రేవంత్ ఆరోపించారు. టిఎస్‌పిఎస్‌సి నియామకాల్లో అక్రమాలపై ఉద్యమిస్తున్నామని ముందు కూడా బాసటగా వుంటామని ఆయన నిరుద్యోగులకు మద్దతు తెలిపారు. రాజకీయ పదవులు ఇవ్వలేని వారికి టిఎస్‌పిఎస్‌సి పాలకమండలిలో చోటు కల్పించారని అలాంటి వారిని నియమిస్తే పేపర్ లీకేజీ చేయకపోతే ఇంకేం చేస్తారని ఆయన అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే జాబ్‌కాలెండర్ వేస్తామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన ఏడాదే 2లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు.తెలంగాణ తెచ్చుకున్నాం కానీ సరైన నాయకుడు తెచ్చుకోలేదని ఆశించిన తెలంగాణ రూపుదాల్చలేదని అందుకే తెలంగాణ భూమిపుత్రుల కోసం తుది దశ ఉద్యమం కోదండరామ్ నాయకత్వంలో ముందుకు తీసకెళ్తామని ఆయన చెప్పారు. తుది దశ తెలంగాణ ఉద్యమం శాశ్వత పరిష్కారం చూపుతుందని రేవంత్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## 'నమో' అంటే నమ్మించి మోసం చేయడం

≫ కావాలని కోరుతోంది దేశ ప్రజలేనని చెప్పారు.' బిఆర్ఎస్ స్టీరింగ్ సిఎం కెసిఆర్ చేతిలో పదిలంగా ఉందని, బిజెపి స్టీరింగే ఆదానీ చేతిలోకి వెళ్లిపోయిందని పేర్కొన్నారు. మీరు కిసాన్ సమ్మాన్ కింద ఇచ్చింది కేవలం నామ మాత్రమేనని, తెలంగాణ కొత్త రాష్ట్రమైనప్పటికీ 70లక్షల మంది రైతులకు రూ.72 వేల కోట్లను నేరుగా ఖాతాల్లో తమ రాష్ట్ర ప్రభుత్వం వేసిన విషయం మీరు తెలుసుకుంటే మంచిదని తెలిపారు. రైతుల రుణమాఫీ జరగనే లేదని మాట్లాడటం మిలియన్ డాలర్ జోక్ అని ప్రధానిపై విమర్శలు సంధించారు. స్వతంత్ర భారత చరిత్రలోనే ఒక కొత్త రాష్ట్రం రెండు సార్లు రైతుల రుణమాఫీకి నడుం బిగించిందని పేర్కొన్నారు. అన్నదాత అప్పులు మాఫీ చేసిన జైకిసాన్ ప్రభుత్వం మాది అని తెలిపారు. కార్పొరేట్ దోస్తులకు రూ.14.5 లక్షల కోట్ల రుణాలను రద్దు చేసిన నై కిసాన్ సర్కార్ మీది అని మోడీ ప్రభుత్వాన్ని తప్పుపట్టారు. కర్షకుల రక్తం కండ్ల జూసిన రైతు హంతక రాజ్యం మీది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లపాటు విభజన హామీలను పాతరేసి... మీ ఎన్నికల హామీలను గాలికి వదిలేసి... ఓట్ల వేటలో ఇప్పుడొచ్చి మాట్లాడితే నమ్మేదెవరు? ప్రాజెక్టులు వల్ల చుక్క నీరు రాలేదనడం... మీ అవివేకానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. తెలంగాణలో సాగుతోంది సాగునీటి విప్లవం, తెలంగాణ రైతు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయలేక చేతులెత్తేసిన మీరా మాట్లాడేది? మీరు ఎన్ని చెప్పినా... బిజెపికి తెలంగాణలో నూకలు చెల్లిపోయాయని తెలిపారు. నిన్న కాళేశ్వరం అయినా.. నేడు పాలమూరు ప్రాజెక్టు అయినా.. ప్రపంచసాగునీటి చరిత్రలోనే అతిగొప్ప మానవనిర్మిత అద్భుతాటు,భవిష్యత్ ఇరిగేషన్ రంగానికే సరికొత్త పాఠాలు. వీటిపై మీ ఆరోపణలు పూర్తిగా అవాస్తవాలు' అని మంత్రి కెటిఆర్ కౌంటర్ ఇచ్చారు.

# అంగన్వాడీ టీచర్లకు పీఆర్సీ

## పెండింగ్ బిల్లులకు నిధులు విడుదల: మంత్రి హరీష్‌రావు

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** అంగన్వాడీ టీచర్లకు పే రివిజన్ కమిషన్ (పీఆర్సీ) వర్తింప చేయనున్నట్లు ఆర్థిక శాఖ మంత్రి టి హరీష్‌రావు వెల్లడించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అంగన్వాడీ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. హైదరాబాద్‌లో ఆదివారం అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల జాయింట్ యాక్షన్ కమిటీ నేతలు మంత్రిని కలిశారు. అంగన్వాడీ ఉద్యోగుల సమ్మెపై మంత్రి హరీష్‌రావు సమక్షంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్‌తో కమిటీ నేతలు చర్చలు జరిపారు. వారి డిమాండ్లను విన్న మంత్రులు సానుకూలంగా స్పందించారు. సీఎం కేసీఆర్ నిర్ణయం మేరకు త్వరలో ప్రభుత్వం ఇవ్వనున్న పిఆర్సీలో అంగన్వాడీలను చేర్చుతామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులతో పాటు అంగన్వాడీ ఉద్యోగుల వేతనాలు కూడా పెంచుతామన్నారు. ఈ నిర్ణయం వల్ల తెలంగాణలోని దాదాపు 70 వేల మంది అంగన్వాడీ ఉద్యోగులకు ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. అదేవిధంగా అంగన్వాడీ సెంటర్లలో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న బిల్లులను విడుదల చేశామని, ఒకటి, రెండు రోజుల్లో సొమ్ములు వారి ఖాతాల్లోకి జమ చేయబడుతుందని పేర్కొన్నారు. అలాగే ఇతర డిమాండ్లపై సానుకూలంగా స్పందించిన మంత్రి వాటిపై తొందర్లో ఒక నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. మిగిలిన డిమాండ్లపై నివేదికను సమర్పించాల్సిందిగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి భారతి హోలికేరినీ ఆదేశించారు.

## వారం - వర్జ్యం

తేది : 02-10-2023, సోమవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, బహుళపక్షం
తదియ ఉ.7.36, భరణి సా.6.24,
వర్జ్యం లేదు. దు.మ.12.20–1.08,
2) మ.2.44–3.31
శుభసమయం – లేదు,
రాహుకాలం – ఉ.7.30–9.00 వరకు

## వారఫలం

**మేషం :** వృత్తి,ఉద్యోగాల పరంగా అనుకూలంగా ఉంటుంది. స్పెక్యులేషన్ వైపు మొగ్గు చూపుతారు.

**వృషభం :** వ్యాపారస్తులకు ఆర్థిక ప్రయోజనాలు బాగుంటాయి. రహస్య చర్చలు మంతనాలను సాగిస్తారు.

**మిథునం :** మీ మాటలకు విలువ పెరుగుతుంది. ముఖ్యమైన బాధ్యతలను నిర్వహిస్తారు.

**కర్కాటకం :** కోర్టు వ్యవహారాలు మీకు అనుకూలంగా పరిణమించే సూచనలున్నాయి.

**సింహం :** ఆరోగ్య సమస్యలు బాధిస్తాయి. నిష్కారణమైన కలహాలకు మౌనమే శరణ్యం.

**కన్య :** ఆవేశానికన్నా ఆలోచనకు ప్రాధాన్యతనిస్తారు. చెల్లింపులను సకాలంలో చెల్లించగలుగుతారు.

**తుల :** రాజకీయ వ్యవహారాలకు అనుకూలంగా ఉంటుంది. వాగ్వివాదాలకు చోటు కల్పించరు.

**వృశ్చికం :** వాయిదా పడుతూ వస్తున్న కార్యక్రమాలు సానుకూల పడే సూచనలున్నాయి.

**ధనుస్సు :** వీసా, పాస్‌పోర్ట్ అంశాలు కలిసి వస్తాయి. ప్రత్యర్థివర్గంపై విజయం సాధిస్తారు.

**మకరం :** వినూత్నంగా ఆలోచనలు సాగిస్తారు. స్థిరాస్తుల తాలూకా వ్యవహారాలు ఓ కొలిక్కి వస్తాయి.

**కుంభం :** పేరు ప్రఖ్యాతలను కలిగి ఉంటారు. మీలోని ప్రతిభా పాటవాలు వెలుగు చూస్తాయి.

**మీనం :** ఆర్థికస్థితిగతులు మెరుగ్గా ఉంటాయి. భాగస్వామ్య వ్యాపారాలలో పెట్టుబడులు పెడతారు.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## తెలంగాణలో జాతీయ పసుపు బోర్డు

≫ విశాఖపట్నం కారిడార్ పరిధిలోని భారతమాల పథకం కింద నిర్మించిన రహదారి ప్రాజెక్టు జాతికి అంకితం చేశారు. చమురు గ్యాస్ పైప్‌లైన్‌ను శంకుస్థాపన చేసి జాతికి అంకితం చేశారు. హైదరాబాద్(కాచిగూడ)–రాయిచూర్ మధ్య కొత్త రైలుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. తెలంగాణ పసుపు రైతుల కోసం జాతీయ పసుపు బోర్డు ఏర్పాటుపై ప్రకటన చేశారు. హన్మకొండ–మహబూబాబాద్–వరంగల్–ఖమ్మం జిల్లాల యువతకు ఉద్యోగ ఉపాధిక కల్పన దిశగా ఆర్థిక కారిడార్. రూ.900కోట్లతో సమ్మక్క–సారక్క కేంద్రియ గిరిజన విశ్వవిద్యాలయంఏర్పాటుకు ప్రకటన.

## అభివృద్ధికి అండగా నేనుంటా: మంత్రి కెటిఆర్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** స్వాతంత్ర భారతంలో రైతులకు మేలు చేసిన ఏకైక నాయకుడు సిఎం కెసిఆర్ మాత్రమేనని రాష్ట్ర పురపాలక, ఐటి శాఖ మంత్రి కెటిఆర్ అన్నారు. ఆదివారం పెద్దపల్లి పట్టణంలో పర్యటించిన మంత్రి కెటిఆర్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

అనంతరం మంత్రి కెటిఆర్ ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 58 కింద లబ్ధిదారులకు ఇం టి పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛ నంగా ప్రారంభించారు. గృహలక్ష్మి పథకం మొదటి విడతలో పెద్దపల్లి నియోజక వర్గం మొదటి దశలోమంజూరు చేసిన ఇండ్లను, దళిత బంధు, గృహలక్ష్మి, గొర్రెల పంపిణీ, ఆసరా పెన్షన్లు, వివిధ లబ్ధిదారులకు మంజూ రు పత్రాలు పంపిణీ చేశారు.

ఈ అభివృద్ధి శంకుస్థాపన, లబ్ధిదారులకు ప్రొసిడింగ్స్, పట్టాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి వెంట జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ, శ్యాం ప్రసాద్ లాల్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ 60 సంవత్సరాలు పరిపాలించి, ప్రజలను కరెంట్ కష్టాలు, తాగునీటి కష్టాలు, సాగునీటి కష్టాలతో ఇబ్బందులకు గురి చేసిన నాయకులు మరోసారి తీయని మాటలతో మోసగించాలని ప్రయత్నిస్తున్నారని, వీరి పట్ల చైతన్యవం తమైన పెద్దపల్లి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పిలుపునిచ్చారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:01/10/23

DAY - SINGAM SERIES Dr No:206
1st Prize Rs.100000/- 886490
2nd Prize Rs.7000/- 61955
3rd Prize Rs.3500/-
15993 29732 40398 49096 50730
59183 70562 85561 92738 92871
4th Prize Rs.200/-
0390 2129 2366 3180 4553 4804 5682
5882 9098 9243
5th Prize Rs.100/-
0493 2716 3054 3744 5081 5258 5924
7037 8395 9820
6th Prize Rs.50/-
0035 1477 3122 4434 6651 8012 9232
0087 1541 3216 4467 6776 8032 9280
0126 1576 3287 4661 6903 8083 9391
0146 1624 3368 4706 7041 8204 9630
0215 1727 3608 4714 7161 8264 9662
0254 1779 3619 5044 7208 8376 9663
0266 1913 3625 5246 7259 8430 9694
0352 2300 3650 5649 7329 8536 9769
0461 2421 3684 5711 7422 8538 9792
0777 2573 3784 6040 7476 8722 9925
0844 2767 3815 6065 7480 9006
0908 2785 3855 6133 7582 9010
0934 2843 4061 6598 7735 9034
1354 3042 4110 6601 7739 9135
1395 3105 4185 6645 7979 9210

DAY - KUIL SERIES Dr No:206
1st Prize Rs.100000/- 491932
2nd Prize Rs.7000/- 12190
3rd Prize Rs.3500/-
11706 13290 17999 20610 29602
31113 65228 66596 84133 88663
4th Prize Rs.200/-
1154 1880 2395 2470 2776 4346 6133
6540 8140 9165
5th Prize Rs.100/-
1751 2202 2355 2764 2837 3330 4450
4525 6013 8638
6th Prize Rs.50/-
0049 1143 2757 3877 5051 7521 9323
0062 1157 2869 3905 5118 7740 9329
0093 1346 2908 4010 5395 8215 9330
0201 1506 3032 4153 5466 8217 9436
0322 1523 3070 4338 5719 8222 9549
0338 1603 3071 4386 6010 8232 9598
0386 1627 3134 4393 6019 8244 9702
0514 1716 3367 4465 6835 8290 9715
0548 1777 3496 4527 6850 8393 9809
0674 1906 3534 4546 6993 8619 9830
0723 2086 3561 4603 7015 8623
0851 2311 3611 4608 7165 8792
0924 2545 3632 4693 7219 8849
0948 2583 3733 4791 7440 9006
0951 2621 3816 4825 7470 9182

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:01/10/23

DAY - ROSA SERIES Dr No:206
1st Prize Rs.100000/- 265749
2nd Prize Rs.7000/- 69687
3rd Prize Rs.3500/-
11906 18191 28345 31067 33135
48422 74227 78263 84031 85769
4th Prize Rs.200/-
2611 2730 3157 3776 5006 6423 6548
7376 8397 9765
5th Prize Rs.100/-
0752 1100 1364 1415 1455 4785 5408
7967 8779 8975
6th Prize Rs.50/-
0075 1950 3635 5474 6534 7628 8983
0453 2103 3645 5487 6631 7652 9202
0496 2487 3654 5653 6681 7912 9266
0548 2702 3743 5729 6784 8072 9337
0657 2739 3793 5850 6809 8185 9399
0772 2763 3978 5910 6875 8215 9456
0791 2837 4081 5921 6906 8246 9461
1108 3018 4278 5958 7098 8266 9562
1123 3047 4367 6063 7122 8292 9809
1196 3131 4456 6085 7290 8452 9825
1278 3242 4532 6182 7337 8523
1407 3299 4616 6364 7434 8691
1457 3379 4828 6375 7504 8801
1832 3500 5266 6395 7548 8890
1837 3595 5441 6400 7626 8969

DAY - DEAR SERIES Dr No:206
1st Prize Rs.100000/- 922571
2nd Prize Rs.7000/- 92739
3rd Prize Rs.3500/-
16189 20033 24829 25647 27944
66591 69907 75056 81190 88323
4th Prize Rs.200/-
1385 1549 3461 3478 4362 6122 6738
7379 7637 9571
5th Prize Rs.100/-
0824 1507 2011 2558 4664 4668 6267
6838 7819 9261
6th Prize Rs.50/-
0018 1893 3732 5843 7297 8185 9095
0301 1976 3752 6413 7335 8200 9267
0450 2028 3964 6427 7464 8268 9345
0520 2045 4065 6473 7502 8382 9592
0590 2090 4091 6631 7527 8414 9639
0687 2214 4291 6639 7718 8432 9745
0955 2225 4310 6668 7786 8517 9794
1049 2323 4881 6678 7828 8657 9856
1186 2419 5003 6827 7844 8666 9859
1303 2426 5162 6888 7846 8683 9897
1351 2450 5214 6976 7930 8743
1516 2719 5318 7129 7940 8776
1535 2952 5588 7220 7987 8832
1751 2999 5595 7244 8121 8911
1803 3298 5676 7281 8150 9017

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:01/10/23

DAY - THANGAM SERIES Dr No:206
1st Prize Rs.100000/- 815544
2nd Prize Rs.7000/- 66453
3rd Prize Rs.3500/-
09889 14507 18777 21806 27343
28442 56351 63957 67222 88981
4th Prize Rs.200/-
1422 1779 1787 1930 3741 4035 4090
4878 9416 9989
5th Prize Rs.100/-
0481 0639 1187 1377 3945 4056 4524
8662 8800 9737
6th Prize Rs.50/-
0138 2113 3297 5171 6492 8010 9446
0395 2139 3419 5317 6555 8046 9646
0406 2191 3548 5351 6561 8058 9653
0452 2217 3616 5516 6588 8114 9749
0480 2374 3753 5665 6617 8126 9767
0532 2424 3841 5675 7019 8206 9782
0560 2577 3933 5802 7098 8272 9826
0897 2597 3969 5901 7261 8562 9902
1172 2668 4370 5961 7273 8597 9937
1174 2690 4489 6116 7277 8850 9955
1193 2773 4593 6159 7564 8890
1427 2913 4811 6180 7669 9048
1447 2955 4828 6185 7740 9174
1797 2986 5029 6329 7836 9301
1859 3162 5151 6435 7984 9387

DAY - VAIRAM SERIES Dr No:65
1st Prize Rs.50000/- 761177
2nd Prize Rs.7000/- 79177
3rd Prize Rs.3500/-
28266 39071 39156 39419 64521
68160 71396 72749 90401 97367
4th Prize Rs.200/-
2030 2304 3033 3503 4433 4629 6374
6540 8604 9295
5th Prize Rs.100/-
0849 1193 1675 3020 4431 6875 7537
8201 8409 8904
6th Prize Rs.50/-
0014 1475 3190 4419 6044 7914 9214
0074 1639 3399 4593 6226 7941 9323
0314 1774 3512 4846 6305 8176 9391
0340 1780 3537 4857 6317 8195 9618
0443 1792 3650 5135 6619 8205 9711
0747 2086 3692 5178 6633 8265 9830
0760 2145 4109 5186 6699 8345 9839
0936 2166 4141 5217 6838 8453 9868
0979 2330 4153 5417 7287 8588 9872
1016 2364 4208 5581 7305 8646 9970
1067 2393 4257 5622 7494 8882
1333 2659 4338 5703 7523 9036
1413 2677 4377 5835 7743 9137
1416 3097 4407 5871 7753 9148
1420 3108 4415 5957 7907 9193

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:01/10/23

DAY - NALLANERAM SERIES Dr No:206
1st Prize Rs.50000/- 621723
2nd Prize Rs.7000/- 86973
3rd Prize Rs.3500/-
09331 16375 20753 22208 33965
37002 55591 55813 58396 89293
4th Prize Rs.200/-
0135 0694 1396 2130 2431 4173 4446
4899 7926 8814
5th Prize Rs.100/-
0221 0275 0748 2483 4836 5249 5746
5945 7175 7213
6th Prize Rs.50/-
0057 1144 3202 4862 6177 7929 8709
0122 1248 3203 5261 6232 8015 8970
0195 1445 3675 5325 6406 8026 9101
0345 1609 3775 5392 6558 8064 9305
0488 1651 3810 5439 6599 8067 9430
0511 1892 3819 5498 6691 8110 9445
0520 1902 3907 5608 6719 8116 9454
0781 1971 3936 5694 6781 8209 9749
0784 1983 4267 5752 7026 8276 9889
0807 2299 4321 5791 7060 8302 9971
0820 2644 4410 5825 7102 8356
0962 2645 4515 5899 7267 8428
1101 2803 4592 5950 7289 8431
1103 2829 4746 5964 7551 8441
1125 2964 4799 6154 7923 8551

DAY - MANI SERIES Dr No:65
1st Prize Rs.50000/- 948858
2nd Prize Rs.7000/- 51407
3rd Prize Rs.3500/-
05228 07530 11365 14590 16672
19265 39162 78744 84547 98737
4th Prize Rs.200/-
1149 1415 2825 3033 4212 4715 5304
6199 9793 9842
5th Prize Rs.100/-
0312 2457 3317 4940 6468 7781 8354
8726 8762 9298
6th Prize Rs.50/-
0054 1349 2431 3931 5006 6929 8971
0066 1404 2487 3964 5016 6956 8980
0138 1482 2573 4234 5274 7019 9004
0168 1484 2585 4256 5296 7517 9067
0201 1513 2745 4336 5865 7553 9172
0292 1605 2815 4359 5883 7575 9211
0334 1624 2973 4403 5911 7659 9262
0483 1627 3040 4525 5960 7672 9291
0510 1805 3231 4578 6077 7874 9404
0723 1837 3327 4609 6134 8205 9572
0840 1948 3355 4651 6168 8314
0888 2045 3419 4720 6444 8540
0925 2113 3621 4845 6485 8564
0994 2196 3652 4930 6521 8815
1263 2295 3788 4955 6812 8870

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:01/10/23

DAY - KUMARAN SERIES Dr No:206
1st Prize Rs.50000/- 155307
2nd Prize Rs.7000/- 47922
3rd Prize Rs.3500/-
17515 22908 27173 32047 58847
59129 77229 80242 83625 84650
4th Prize Rs.200/-
0712 0764 2238 6329 6525 6534 7431
8348 8998 9108
5th Prize Rs.100/-
0489 0602 2406 2971 4341 4906 7816
8130 8313 9313
6th Prize Rs.50/-
0013 1715 2890 4155 6234 7635 9013
0501 1746 2981 4193 6265 7647 9098
0526 1766 3045 4218 6295 7667 9306
0659 1780 3246 4526 6319 7737 9347
0713 1870 3472 4815 6334 7859 9481
0789 2135 3474 4890 6465 7999 9490
0890 2245 3709 5177 6629 8188 9552
0924 2268 3746 5195 6860 8432 9811
0948 2329 3873 5287 7149 8525 9903
1281 2399 3884 5345 7204 8575 9936
1358 2561 3916 5528 7325 8672
1437 2588 3917 5545 7359 8677
1517 2696 4001 5843 7379 8759
1615 2706 4031 5923 7385 8907
1660 2722 4048 6051 7417 8933

DAY - VISHNU SERIES Dr No:206
1st Prize Rs.50000/- 748426
2nd Prize Rs.7000/- 83100
3rd Prize Rs.3500/-
01534 09351 16822 19881 31866
55411 64802 72249 79260 96947
4th Prize Rs.200/-
0479 1230 1634 1794 1970 5458 6087
6192 6713 7320
5th Prize Rs.100/-
1355 1385 3333 4568 5011 7977 8354
9026 9155 9330
6th Prize Rs.50/-
0086 2058 4527 5409 6463 7872 9410
0241 2071 4534 5412 6540 7889 9528
0278 2097 4797 5434 6632 7922 9654
0312 2363 4860 5472 6710 7999 9695
0625 2371 5003 5573 6714 8037 9698
0751 2458 5046 5960 6778 8173 9727
0980 2947 5072 5999 6823 8234 9791
1288 3793 5176 6013 6951 8243 9845
1333 3916 5212 6064 7035 8439 9884
1338 3930 5252 6140 7099 8513 9927
1706 4027 5276 6296 7530 8525
1717 4062 5288 6314 7589 8743
1748 4192 5297 6382 7605 8814
1766 4359 5322 6415 7761 9126
1872 4493 5357 6436 7859 9203

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:01/10/23

SWARNALAXMI SERIES Dr No:206
1st Prize Rs.50000/- 173205
2nd Prize Rs.7000/- 95611
3rd Prize Rs.3500/-
16653 27218 27724 38174 38996
49802 51514 62330 73970 84556
4th Prize Rs.200/-
0451 0952 2139 4250 5071 6067 6319
7409 8541 9141
5th Prize Rs.100/-
0404 0642 2112 3207 5636 6010 7834
8837 8936 9214
6th Prize Rs.50/-
0125 1817 3178 4826 6134 7135 8644
0155 2035 3286 4917 6277 7244 9178
0177 2107 3397 5042 6329 7361 9367
0227 2282 3520 5175 6332 7383 9499
0269 2289 3767 5240 6370 7385 9714
0479 2310 3985 5369 6387 7559 9762
0483 2492 4283 5390 6501 7567 9798
0644 2563 4362 5448 6576 7676 9800
0861 2777 4456 5546 6634 7743 9940
0926 2792 4480 5620 6789 7831 9989
0994 2840 4535 5664 6818 7869
1100 3059 4584 5831 6828 8078
1168 3098 4669 6015 6853 8125
1593 3130 4715 6038 6919 8175
1693 3137 4805 6113 7134 8357

DAY - LION SERIES Dr No:65
1st Prize Rs.50000/- 315535
2nd Prize Rs.7000/- 59490
3rd Prize Rs.3500/-
15632 26599 37382 48421 59722
61550 61887 72796 83913 94519
4th Prize Rs.200/-
0417 0618 4113 4382 4608 4671 5297
6659 6789 7437
5th Prize Rs.100/-
1875 2008 2216 2868 3484 3617 3725
3961 5500 7321
6th Prize Rs.50/-
0022 1935 3843 5233 6499 7887 8902
0043 1985 3964 5258 6502 7932 8966
0120 2136 4015 5354 6514 7941 9375
0275 2184 4078 5415 6520 7953 9381
0749 2260 4203 5430 6604 7972 9537
0887 2415 4246 5587 6692 8239 9552
1094 2436 4364 5638 7122 8247 9591
1154 2444 4505 5650 7145 8302 9710
1580 2714 4516 5655 7198 8340 9965
1619 3044 4528 5778 7348 8368 9998
1704 3106 4629 5785 7461 8380
1717 3167 4844 5875 7508 8390
1774 3290 4857 6096 7563 8398
1888 3692 4918 6260 7573 8684
1927 3808 4967 6437 7681 8854


SAGARMALA
PM Gati Shakti
Ministry of Ports, Shipping & Waterways
Government of India
G20
అనుసంధానం | సహకారం | సృష్టి
తో
ప్రపంచ స్థాయి
సముద్ర వ్యాపారం
భారతీయ
శిఖరాగ్ర సమావేశం
2023
ఈ భారతీయ సముద్ర వ్యాపార శిఖరాగ్ర సమావేశం ద్వారా ప్రపంచ దేశాలను మన దేశానికి వచ్చి మన సముద్రయాన వ్యాపార పురోగతిలో భాగం కావలసినదిగా నేను ఆహ్వానిస్తున్నాను. భారతదేశం, ప్రపంచ నీలి ఆర్థిక రంగ సముద్ర వ్యాపార సామర్థ్యంలో మరింత ఉజ్వల అభివృద్ధి సాధించడానికి దృఢ దీక్షతో అడుగులు వేస్తోంది.
—— గౌ॥ నరేంద్ర మోదీ
భారత ప్రధాని
మన జీవితాలకు అత్యంత అవసరమైన ఐటమ్‌ల రవాణాకు ప్రపంచంలో అత్యంత సామర్థ్యం ఉన్నసాధనంగా షిప్పింగ్, సేవలు కొనసాగిస్తోంది
పెట్రోలియం ఉత్పత్తులు
ఎరువులు
ఎలక్ట్రానిక్ ఐటమ్‌లు
పంచదార, తిండి గింజలు
బొగ్గుమరియు ముడి ఖనిజాలు
పెట్టుబడి సదవకాశాలు
₹10 లక్షల కోట్ల విలువైనవి
17th 18th 19th అక్టోబరు
MMRDA గ్రౌండ్స్
BKC, ముంబై
70+ దేశాలు
40+ అంతర్జాతీయ ప్రఖ్యాత వక్తలు
50+ జాతీయ ప్రఖ్యాత వక్తలు
150 జాతీయ మరియు అంతర్జాతీయ ప్రదర్శనశాలలు
50000+ సందర్శకులు
400+ విదేశీ ప్రతినిధులు మరియు పెట్టుబడిదారులు
సముద్రయానం ద్వారా భారతదేశపు వార్షిక వ్యాపారం
95% పరిమాణంచే
70% విలువచే
ఇప్పుడే నమోదు చేసుకోండి
https://maritimeindiasummit.com
అధిక సమాచారానికి ఇక్కడ స్కాన్ చేయండి
Shipmin_India
ShipminIndia
Shipmin_India
Sagarmala Project
Sagarmala.gov.in / shipmin.gov.in

వార్త

అసహ్యకర విషయాలను అద్భుతరీతిలో వివరించగలగడమే రాజనీతిశాస్త్రం.

-ఐజక్ గోల్డ్‌బర్గ్

# మాటల్లోనే 'గాంధీయిజం'!

'కరంచంద్ నేడుండినా ఈ నిషా బంద్ కాకుండేనా' అన్నాడో కవి. నిజమే గాంధీ మహాత్ముడు నేడు ఉండిఉంటే ఇన్ని అనర్థాలకు మూలమైన మద్యం ఇలా ఏరులై పారి ఉండేదా అని అందరిని వేధిస్తున్న ప్రశ్న. సోమవారం అక్టోబరు రెండున దేశవ్యాప్తంగా గాంధీమహాత్ముని జయంతి జరుపుకుంటారు. ఛోటా నాయకుల నుంచి దేశ నాయకుల వరకు ఢిల్లీ, నుంచి గల్లీ వరకు ఎవరి స్థాయిలో వారు శ్రద్ధాంజలి ఘటిస్తుంటారు. ఆయన చూపే మార్గంలో నడవాలని దేశ ప్రజలకు పిలుపునిస్తారు. ఢిల్లీ మహాత్ముని సమాధి వద్దకు ప్రధాన మంత్రి, మంత్రులు, మాజీ మంత్రులు, ప్రతిపక్షనేతలు ఒకరేమిటి అందరూ వెళ్లి మహాత్ముని స్మరించుకొని శ్రద్ధాంజలి ఘటిస్తారు. హైదరాబాద్‌లో బాపూఘాట్‌కు పోయి రాష్ట్ర నాయకులు ఇదే కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహిస్తారు. ఆయనే తమకు ఆదర్శమని, ఆయన చూపిన మార్గంలో నడుస్తున్నామని ప్రజలు ఆ మార్గంలోనే నడవాలని పిలుపునిస్తారు. ఈ ఒక్కరోజు మద్యం సేవించమని ప్రతిజ్ఞ చేసే నేతలు కూడా లేకపోలేదు. దీన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తూనే ఉన్నాం. ఏదిఏమైనా దేశవ్యాప్తంగా ఒకటి, రెండు రాష్ట్రాలు తప్ప మద్యం విషయంలో మహాత్ముడు ఏం చెప్పాడు, ఏం చేస్తున్నారు? విధానాలు ఎలా రూపొందిస్తున్నారు? ఎలా అమలు చేస్తున్నారో ఒక్కసారి మననం చేసుకుంటే మన నేతల మనసులకే తెలుస్తుంది వాస్తవాలు ఏమిటో. నిజానికి మహాత్ముడు భారత ప్రజలకు అందించిన అమృత సందేశం మద్యనిషేధం.ఆనాడు కాంగ్రెస్ పార్టీకి సంబంధించిందేకాదు ఇతర పార్టీలు కూడా మద్యపానాన్ని దేశం నుంచి పారద్రోలాలనేదే సిద్ధాంతం, నినాదం. ప్రధానంగా అఖిలభారత కాంగ్రెస్ సమావేశంలో ఆమేరకు ఎన్నో తీర్మానాలు కూడా చేశారు. మద్యానికి బానిసలై, అనారోగ్యంపాలై కుటుంబాలు కుటుంబాలే రోడ్డునపడుతుండడంతో ఆనాడే ఆవేదన చెందిన మహాత్ముడు స్వతంత్ర భారతావని నుండి మద్యాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ కలలకు అనుగుణంగా స్వాతంత్య్రం సిద్ధించిన తర్వాత 1947 అక్టోబరు ఒకటో తేదీ నుంచి అప్పటి మద్రాసు ప్రభుత్వం మద్యనిషేధాన్ని విధించింది. అందులో భాగంగా ఉన్న ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో దీన్ని అమలు చేశారు. ముఖ్యంగా మద్యపానం వల్ల జరిగే కష్టనష్టాల గురించి ప్రజలకు వివరించి చెప్పడంలోనూ, మరొకపక్క అక్రమంగా మద్యం తయారుచేసేవారిపై ఉక్కుపాదం మోపడంలో ఆనాటి పాలకులు సమర్థవంతంగా వ్యవహరించారు. అప్పట్లో తాగుబోతులు అంటేనే సమాజంలో ఏమాత్రం గౌరవభావాలు ఉండకపోయేవి. ఎక్కడో రహస్యంగా మద్యం సేవించాలనున్నా, తాగి పదిమందిలోకి రావాలనుకున్నా భయపడేవారు. తాగుబోతులు అంటే ప్రజల్లో ఒకరకమైన హేయభావం ఉండేది. వారిని సామాజికంగా బహిష్కరించే స్థాయికి ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో ఆనాటి పాలకులు విజయం సాధించారనే చెప్పొచ్చు. తాగుబోతులైన యువకులకు పెండ్లి కావడం కూడా కష్టతరమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయంటే ఆనాటి స్వచ్ఛంద సంస్థలు, పాలకులు, రాజకీయ పార్టీలు ఎంత త్రికరణశుద్ధిగా పనిచేశారో అర్థం చేసుకోవచ్చు. కానీ మారిన పరిస్థితులు, కలుషితమైన రాజకీయాలు 1960 ప్రాంతంలో నిషేధాన్ని అమలు చేయడం కష్టతరంగా మారింది. మద్య నిషేధం వల్ల ఎంతో ఆదాయం కోల్పోతున్నామనే వాదనను లేవదీశారు. అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రాంతంలో నిషేధం అమలులో లేకపోవడం వల్ల ఆదాయం అప్పట్లోనే యాభైకోట్ల రూపాయలకుపైగా ఉండడం, ఒకే రాష్ట్రంలో ఒకదగ్గర నిషేధం, మరొకచోట నిషేధం లేకపోవడం వంటి కారణాలు ఎన్నో తర్జనభర్జనల అనంతరం 1969 ప్రాంతంలో నిషేధానికి స్వస్తిపలికారు. దీంతో ఆనాడు రాష్ట్రప్రభుత్వం మద్యం ద్వారా వంద కోట్లకుపైగా ఆదాయాన్ని పెంచుకోగలిగింది. ఇక అంచెలం చెలుగా పెరుగుతూ ఇప్పుడు వేలాది కోట్లకు చేరుకున్నది. అన్నింటికంటే సులభ ఆదాయమార్గంగా పరిణమించింది. ఎన్నికల్లో కూడా ఇది కీలకమైపోయింది. నియోజకవర్గాల్లో ఎన్ని మంచిపనులు చేసినా, ఎంత డబ్బు వెదజల్లినా సారా, మద్యం పంచకపోతే గెలుపు అసాధ్యమనే పరిస్థితులు నెలకొన్నాయి. ఒకదశలో రాష్ట్ర రాజకీయాలను శాసించే స్థాయికి మద్యం సిండికేట్లు పెరిగిపోయాయి. ఆ తర్వాత నెల్లూరు జిల్లాలో 1990లో బాధిత కుటుంబాలకు చెందిన మహిళలు ఉద్యమించడం వీరికితోడు కొందరు అధికారులు ఆనాడు కీలకబాధ్యతల్లో ఉన్న గవర్నర్ ఆయన సతీమణి లాంటి వారు కూడా మద్యానికి వ్యతిరేకంగా గళంవిప్పారు. తీవ్రతను గ్రహించిన ఆనాటి ముఖ్యమంత్రి విజయభాస్కర్‌రెడ్డి 1994ఏప్రిల్ 1 నుండి సారాను నిషేధించి పాక్షికంగా మద్యానికి అనుమతులు ఇచ్చారు. ఆతర్వాత ఎన్నికల నినాదంగా మార్చుకున్న ఎన్టీఆర్ సంపూర్ణ మద్యనిషేధానికి శ్రీకారం చుట్టారు. ఇక దశలవారీగా తగ్గిస్తామని ఆ తర్వాత నేతలు హామీలిచ్చారు. తగ్గించడం అటుంచి దశలవారీగా పెంచుకుంటూపోతూనే ఉన్నారు.మద్యాదాయమే మహాప్రసాదంగా మారిపోయింది. మద్యం వల్ల ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. పెరుగుతున్నరోడ్డు ప్రమాదాల్లో యేటా వేలాది మంది అసువులు బాస్తున్న విషయం తెలియంది కాదు. ఆదాయం పెరుగుతున్న మాట వాస్తవమే కావచ్చు. సంక్షేమ కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్న మాట వాస్తవమే. కానీ ఎన్ని కుటుంబాలు ఈ మద్యం రక్కసి కోరల్లో చిక్కుకొని చితికిపోతున్నాయో ఒక్కసారి ఆలోచించాలి.

రాజనీతిజ్ఞుడు తాను ప్రభుత్వానికి చెందిన వాడనని అనుకుంటే రాజకీయవేత్త ప్రభుత్వమే తనది అని అనుకుంటాడు.




డబ్ల్యు.ఆర్. ఆల్జర్

కవి బాధ్యత జాతిని గురించి పరిశీలించడమే కాని, వ్యక్తిని గురించి ఆలోచించడం కాదు.



శామ్యూల్ జాన్సన్

## ప్రజావాక్కు



### మౌలిక రంగాలపై దృష్టిసారించాలి

దేశ అభివృద్ధికి కీలకమైన మౌలిక రంగాలు క్రమంగా మందగించాయి. ముఖ్యంగా ముడి చమురు, సహజవాయువు, విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోవడంతో 2023 మే నెలలో 8 కీలక మౌలిక రంగాల వృద్ధిరేటు 4.3 శాతానికి దిగజారింది. 2022 సంవత్సరంలో జూన్ నెలలో ఇవి 19.3 శాతం వృద్ధి కనపరిచాయి. 2023మే నెలలో కూడా వృద్ధిరేటు 4.3 శాతానికి మాత్రమే పరిమితమైంది. అలాగే ఈ ఆర్థిక సంవత్సరం మే, ఏప్రిల్ నెలలో, గత యేడాది ఇదే కాలంతో పోలిస్తే, వృద్ధిరేటు 14.3శాతం నుండి 4.3 శాతానికి పరిమితమైంది. మే నెలలో క్రూడాయిల్ ఉత్పత్తి 1.9 శాతం తగ్గింది.అలాగే విదేశీ నిల్వలు కూడా మళ్లీ కరిగిపోయాయి.

-కె. రామ్ కిశోర్, వరంగల్

### బీటీ రోడ్డు నిర్మించాలి

యాదాద్రి జిల్లా రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామం నుంచి నల్గొండ జిల్లా చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి (జాతీయ రహదారి-65) వరకు రెండు దశాబ్దాల క్రితం బీటీ రోడ్డు నిర్మించారు. పదేళ్ల క్రితం నుంచి పూర్తిగా ఈ రోడ్డు ధ్వంసమై,కంకర తేలి ప్రయాణాలకు ఇబ్బందిగా మారింది. ఈ దారిలోదాదాపు 8గ్రామాల ప్రజలు హైదరాబాద్, చౌటుప్పల్‌కు వెళ్లడానికి అనుకూల మార్గంగా ఉంది. అంతేకాకుండా చుట్టుపక్కల కర్మాగారాల్లో, జిఎంఆర్ టోల్‌గేట్ పంతంగి వద్ద పనిచేయడానికికార్మికులు ఎంతోమంది వెళ్తుంటారు. ఈ రోడ్డులో ఒకానొక సమయంలో ప్రయాణం చేస్తున్నప్పుడు ద్విచక్ర వాహనదారులు కిందపడి తీవ్రగాయాలైన సందర్భాలూ ఉన్నాయి.రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం గత యేడాది రూ.1.46 కోట్ల నిధులు మంజూరు చేసింది. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులకు ఎన్నిసార్లు అడిగినా సమస్యను తీర్చడం లేదు.

-టి. గణేష్, యాదాద్రిజిల్లా

### ధరలు పెంచడమే అభివృద్ధా?

రైతులు పండించిన పంటలు వడగళ్ల వానతో నష్టం జరిగితే మేమున్నామని ముందుకువచ్చి గిట్టుబాటు ధరలకు ప్రభుత్వమే కొనప్పుడు పప్పు దినుసులు వేరుశనగనూనె మొదలైన నిత్యావసర వస్తువుల ధరలుఎందుకు పెరుగుతున్నాయి. ఉత్పత్తి తగ్గి దిగుబడి లేకుండాపోయినప్పుడే వాటికి ధరలు పెరుగుతాయి. అటువంటి సమయంలో అవసరమైన నిత్యావసర పంటలను ప్రభుత్వం ఎందుకు ప్రోత్సహించడం లేదు. అభివృద్ధి పేర ప్రభుత్వ ఖజానా ఖాళీ చేయడమే తెలుసు.

-జి.అశోక్, నల్గొండ జిల్లా

### ప్రశ్నించడం నేర్చుకోవాలి

అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నవారిని చూస్తూ నోరు మెదపని వారివల్లే ఈ సమాజానికి ఎక్కువ ప్రమాదం. దీనివల్ల అసలు ఏమి జరుగుతోందని ప్రజలు కళ్లు తెరిచేసరికి జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. తెలివైనవాళ్లు మౌనం వహిస్తే తమ స్వలాభం చూసుకొనే మూర్ఖులు బయలుదేరుతారు. ఇది సమాజానికి అత్యంత ప్రమాదకరం. పదవిని అడ్డుపెట్టుకొని తన సంపాదనను పెంచుకోవడానికి అడ్డదారులు తొక్కుతూ, ఎదుటివారిని చిన్న చూపుచూస్తారు. వాళ్లు మంచివాళ్లమని చెప్పుకోవడం కోసం ఎదుటివారిని చెడ్డవానిగా చూపించడానికైనా వెనకాడరు.అందుకే ప్రశ్నించేచోట ప్రశ్నించకుంటే మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుంది. ప్రశ్నించడం మన బాధ్యత అని తెలుసుకొని అక్రమార్కులను గుడ్డిగా నమ్మడం మానుకోవాలి. ఏదిఏమైనా ఒకటి మాత్రం నిజం. కొందరిని కొన్నిసార్లు మాత్రమే మోసం చేయగలరు. కానీ అందరిన్నీ అన్నిసార్లు మోసం చేయలేరని అవినీతిపరులు తెలుసుకోవాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### యువతకు అవకాశం ఇవ్వాలి

ఇటీవల కాలంలో కొంతమంది రాజకీయ నాయకులు ఎప్పుడూ తామెగెలిచి దేశాన్ని,రాష్ట్రాలని పాలించాలనుకోవడం అవివేకం. ఎందుకంటే పూర్వకాలంలో మనదేశాన్ని చక్రవర్తులు, రాజులు పాలించారు.శ్రీరామచంద్రుడు రామరాజ్యాన్నిస్థాపించాడు. కానీ ఆయన శాశ్వతంగా ఏలలేదే! అలాగే ధర్మరాజు పాలించాడు ఆయన శాశ్వతంగా పాలించలేదు.ఎంతో మంది రాజులు పాలించారు. ఆ తరువాత ముస్లింరాజులు పాలించారు. వారు శాశ్వతంగా లేరు. ఆ తరువాత బ్రిటిష్ వారి పరిపాలన వచ్చింది. స్వాతంత్య్రపోరాటం నడిపి మన వాళ్లు ప్రజాస్వామ్యాన్ని తెచ్చుకున్నారు. స్వాతంత్య్ర కాలం నుంచి ఎంతో మంది ప్రధానులు మనదేశాన్ని పాలించారు. కొత్తనీరు వచ్చి పాతనీరు పోతుంది. అలాగే దేశంలో, రాష్ట్రంలో నాయకత్వ మార్పు సహజమే.

-ఎస్.రవిప్రకాశ్‌రాజు,సూర్యాపేట జిల్లా

### వన్యప్రాణులను కాపాడాలి

వన్యప్రాణులు ప్రకృతి సంపదలో ఒకభాగం. వన్యప్రాణులు అనగా వన్యప్రాణులను మాత్రమే కాకుండా పక్షులు, కీటకాలు మొక్కలు, సూక్ష్మజీవులతోసహా అన్ని పెంపుడు జంతువులను కూడా కలిగి ఉంటుంది. ఈభూమిపై ఆరోగ్యకరమైన పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడానికి అన్ని జీవరాశులను మానవుల వలె ముఖ్యమైనదిగా పరిగణించాలి. కాబట్టి వన్యప్రాణులను కాపాడుకోవాలి.

-డి. రాంచందర్‌రావు, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# గాంధీజీ మార్గం ఆచరణీయం


**మనదేశం అన్ని రంగాల్లో చిన్నదేశాల కన్నా వెనుకబడిపోతుంది. ఎందరో సమరయోధుల బలిదానాలతో ఒనగూడిన స్వాతంత్య్ర ఫలాలను విశాల ప్రజానీకానికి చేరవేయడంలో, వారి ఆకాంక్షలను నెరవేర్చడంలో పాలకుల్లో చిత్తశుద్ధి లోపించింది. గాంధీజీ కలలు గన్న స్వతంత్య్రం కేవలం రాజకీయమైనది కాదు. కొత్త భావాలతో సరికొత్త సమసమాజాన్ని సృష్టించాలనుకున్నాడు.ఆ మహనీయుడి ఆత్మవిశ్వాసంతో కూడిన శాంతిమార్గంలో ఈ జగత్తును పూర్ణత్వం వైపు నడిపించాలన్న సందేశస్ఫూర్తితో నేటిపార్టీలు పాలనావిధానా లు అమలుచేస్తూ,శాంతిసౌభాగ్యాలతో కూడిన సమసమాజంస్థాపిం చినప్పుడే వారికినిజమైన నివాళులు అర్పించినవారవుతారు.**



మేకిరి దామోదర్

ప్రపంచాన్ని అత్యంత ప్రభావితం చేసే పేరు ప్రఖ్యాతులు ఆర్జించాడు మహాత్మా గాంధీ. ఇదంతా అధికారంతోనో, ఆస్తిపాస్తులతోనో కాదు. కేవలం తాను నమ్మిన సత్యం, అహింస, సహాయ నిరాకరణ, శాంతిమార్గం ద్వారా భారతదేశానికి బ్రిటిష్ వలసవాదుల నుంచి విముక్తి కల్పించి స్వేచ్ఛ, స్వాతంత్య్రాలు సాధించి పెట్టిన మహనీయుడు. మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ 1869 అక్టోబరు 2న గుజరాత్‌లోని పోరుబందర్లో జన్మించారు. వీరి తల్లిదండ్రులు కరంచంద్ గాంధీ, పుత్లీబాయ్. గాంధీజీ భార్య కస్తూరిబా. 'నాలో ఏదన్నా పవిత్రత ఉందంటే దానికి కారణం మా అమ్మనే' అన్నాడు గాంధీ. ప్రేమ నిస్వార్థం, త్యాగం వంటి సుగుణాలను గాంధీజీ తన తల్లి నుండి పుణికి పుచ్చుకున్నాడు. వీరు బాల్యంలో రెండు నాటకాలు చూసినందువల్ల వాటి గాఢమైన ప్రభావం వీరిపై పడింది. వృద్ధులైన తల్లిదండ్రులను కావడిలో మోసిన శ్రవణుని భక్తి, సత్యాన్ని రక్షించేందుకు హరిశ్చంద్రుడు పడిన ఎన్నోకష్టాలు గాంధీజీ సున్నితమైన మనసును ప్రభావితం చేశాయి. ప్రాథమిక, మాధ్యమిక విద్యలో గాంధీజీ సాధారణ విద్యార్థి. వీరిలో విశేష గుణాలేమీ లేవు. 13వ యేటనే వీరికి బాల్య వివాహం కస్తూరిబాతో జరిగింది. ఆ తర్వాత చాలా సంపన్న కుటుంబాల పిల్లల్లాగా గాంధీజీ ఇంగ్లాండ్ వెళ్లి బారిస్టర్ చదివినారు. రెండు దశాబ్దాలకుపైగా అక్కడే ఉండిపోయారు. ఓ కంపెనీలో లాయర్ ఉద్యోగం కోసం దక్షిణాఫ్రికాకు వెళ్లాడు. అక్కడి ప్రవాస భారతీయుల హక్కుల కోసం, జాతి వివక్షపై పోరాడినాడు. స్వయంగా వర్ణ వివక్షను ఎదుర్కొని రైలుబోగి నుండి నెట్టి వేయబడిన గాంధీని స్వదేశానికి గోఖలే రప్పించారు.ఆ అవమాన భారం జాతీయ ఉద్యమస్ఫూర్తిని రగిల్చినది. భారత జాతి వీరికి ఘనస్వాగతం పలికింది. దాదాభాయి నౌరోజీ, గోపాలకృష్ణ గోఖలే, తిలక్ తదితరులు గాంధీ కన్నా వయసులో పెద్దవారు. వీరు తమదైన శైలిలో పరాయి పాలనపై స్వతంత్ర ఉద్యమాన్ని నడుపుతున్నారు. అయినా ఉద్యమ సారథ్యం గాంధీకి అప్పగించారు. నెహ్రూ, పటేల్, సరోజినీ, సుభాష్, భగత్, మౌలానా, అంబేద్కర్, లాల్‌బహుదూర్ శాస్త్రి తదితరులు ఈయన కన్నచిన్నవారు. ఉద్యమాలలో అతివాద, మితవాద ధోరణుల భిన్న భావజాలలను, రెండు తరాలను కలుపుకొనిపోయే మార్గ నిర్దేశకత్వంతో తనవైపునకు తిప్పుకొని ఆత్మవిశ్వాసంతో తను నమ్మిన సిద్ధాంతాలతో గాంధీజీ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లినారు. బానిసత్వాన్ని నిరసిస్తూ దేశమంతా పర్యటించి ప్రజల కష్టాలను చూసి చలించిపోయారు.తిండి, బట్ట, గూడు లేని తీరుకు చలించి అర్ధనగ్నంగా వస్త్రాలను ధరించాడు. అహింసనే ఆయుధంగా ఎంచుకొని స్వతంత్ర పోరాటాన్ని సాగించారు. దేశభక్తి జీవితం కంటే గొప్పది మానవత్వం, దేశభక్తి కంటే గొప్పదని భావించి మానవతా వాదంతో ముందుకు సాగినారు.

చంపారన్‌లో రైతులకు అండగా నిలిచి రైతు బాంధవుడుగా విజయం సాధించారు. మనిషి ప్రాథమిక అవసరాలు అయిన తిండి, గూడు, గుడ్డ లేకుండా ప్రజలను బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా నడిపించడం సాధ్యంకాదని గ్రహించాడు. స్పష్టత, వనరులను సమకూర్చుకొని స్వపక్షంతోపాటు ప్రత్యర్థుల బలాబలాలు బేరీజు వేసుకుని వాస్తవ దృక్కోణంతో క్షేత్రస్థాయి నుంచి స్వాతంత్య్రఉద్యమాన్ని సత్యం, అహింస పునాదులపై నిర్మించుకుంటూ ముందుకు సాగినారు. సత్యాగ్రహ ఆయుధంతో రౌలత్ చట్టంపై పోరాడి భారత జాతిని కార్యోన్ముఖులను చేసిన ధీశాలి. ఉప్పుపై పన్నుతో నిప్పులు చెరిగిన మహాత్ముడు దండియాత్రకు పూనుకున్నాడు.



నేడు మహాత్మాగాంధీ జయంతి

గాంధీ అడుగులో అడుగులు కలిపి దేశం మొత్తం 24 రోజుల పాటు సాగించిన పోరాటయాత్రను ప్రపంచ వ్యాప్తంగా 1350 పత్రికలు ప్రచురించాయి. ఈ సత్యాగ్రహాన్ని ప్రజలహక్కు సాధనకు ఒక మైలురాయిగా అభివర్ణిస్తూ ఆ పత్రికలు కీర్తించాయి. ప్రపంచం మొత్తం దృష్టిపడేలా ఈ సత్యాగ్రహం పనిచేసింది. దేశ ప్రజలందరిని స్వాతంత్య్ర పోరాటంలోకి నడిపించాడు.క్విట్‌ఇండియా అంటూ తెల్లదొరలపై 'లాంగ్‌మార్చ్' నిర్వహించి, వాడవాడలా స్వాతంత్య్ర కాంక్షను ఉధృతపరిచిన కర్మయోగిగా కీర్తించబడినాడు. ఆంగ్లేయులారా భారత్ వదలండి అనేది నినాదం అయింది. భారత జాతికి గాంధీజీ 'కరో యా మరో' (చేయి లేదా చావు) సందేశమిచ్చి ఉత్తేజపరిచాడు.ఈ ఆందోళన పూర్తిగా అహింసా మార్గంలో సాగాలని ఆశించాడుగాంధీ. కానీ అలా జరగలేదు. దేశంలో స్వాతంత్య్ర భావన ఉప్పెనలా ఎగిసిపడడంతో వేలాదిగా ప్రజలు బందీలయ్యారు. తుపాకి తూటాలకు బలయ్యారు. లాఠీ దెబ్బలు తిన్నారు.ఇలా బాపూజీ ఆశయాలకు ప్రభావితమైన భరత జాతి యావత్ పరిపూర్ణమైన విశ్వాసంతో ఆయన అడుగుజాడల్లో నడిచి స్వాతంత్య్ర సముపార్జనలో భాగస్వామ్యం కాగలిగింది.భిన్న భావాల సమూహాలు, విభిన్న పరిస్థితులు, అసమానతలు, మత విద్వేషాలు ఉన్న పరిస్థితుల్లో భరతజాతిని ఒక్కతాటిపై నడిపించడం సామాన్యమైన విషయం కాదు.స్వాతంత్య్ర పోరాటంలో గడ్డిపోచలు పేని గట్టి ఏనుగునే బంధించినట్లు బ్రిటిష్ మత్తగజాలను అహింస అనే ఆయుధంతో బాపు ఎక్కడో ఒకమూలనపిలుపునిస్తే, దేశం నలుమూలలా ఆసేతు హిమాచలం భరతజాతి హోరెత్తి పోరాడినారు. అది ఆయన సంఘటిత శక్తికి నిదర్శనం. ఢిల్లీలో గాంధీజీ నిరాహార దీక్షకు కూర్చుంటే గల్లీలోని వారందరూ అన్నం ముట్టుకోలేదు. 'గాంధీ మార్గం' అనేది నాలుగు అక్షరాల పదం కాదు.అక్షరాల అగ్నిపథం. నమ్మిన సిద్ధాంతం పట్ల నిబద్ధతే ఆయనను మహాత్మున్ని చేసింది. సూర్యుడు అస్తమించని బ్రిటిష్ రాజ్యమని బీరాలు పలికిన వారికి పడమట దారిచూపిన దృఢసంకల్పం గాంధీజీది.ఆ సంకల్ప స్ఫూర్తితో,ఆత్మవిశ్వాసంతో తరతరాల భరత జాతి నరకయాతనను తీర్చినారు. భరతమాత తలరాతను మార్చి విధాతగా వెలుగొందాడు. భారతదేశానికి స్వేచ్ఛ, స్వాతంత్య్రాలు సిద్ధించిన అనంతరం కూడా ఎటువంటి పదవులను ఆశించలేదు. భారత జాతిపిత'గా పిలుస్తారు. ఆయన చివరకు గాడ్సే చేతిలో 1948 జనవరి 20న నేలకొరిగారు. సత్యశోధన ఆత్మకథతో తన జీవితం తెరిచిన పుస్తకం అని ప్రపంచం ముందు ఉంచారు. తన జీవితంలో మొత్తంగా 2,338 రోజులు అంటే ఆరు సంవత్సరాల నాలుగు నెలలు జాతి బానిసత్వ విముక్తి కోసం జైలుజీవితం గడిపారు. మార్టిన్‌లూథర్, నెల్సన్ మండేలా, దలైలామా, ఒబామా ఇలా పలువురికి ఆయన మార్గదర్శి.'ఇలాంటి వ్యక్తి ఈ భూమండలంపై మన మధ్య నడయాడాడంటే భావితరాలు నమ్మవు' అని ఐన్‌స్టీన్ అన్నారు. వీరికి 11భాషల్లో అద్భుత ప్రతిభ ఉంది.గాంధీ గారి బొమ్మతో ప్రపంచవ్యాప్తంగా 80 దేశాలో 250 స్టాంపులు ఉన్నాయి. 70కిపైగా దేశాలలో ఆయన విగ్రహాలు ఉన్నాయి. మన దేశంలో 75ఏళ్ల స్వాతంత్య్ర వజ్రోత్సవాలను జరుపుకున్నాం.నాటి సంఘటనలను వారి, త్యాగాలను స్మరించుకోవడం అభినందనీయమే. కానీ ప్రపంచ దేశాలను ప్రభావితం చేసిన గాంధీజీ మార్గాన్ని ఆచరిండచంలో మన పాలకులు, పాలితుల్లోస్ఫూర్తికొరవడుతుంది. నేడు దేశంలోని తాజా పరిస్థితులు. నాడు మన మహాత్ముడు అర్ధరాత్రి మగువ నడిస్తే,అదే స్వాతంత్య్రం అన్నాడు. నేడు నవ భారతంలో పట్టపగలే మగువను నగ్నంగా నడిపిస్తున్న ఉదంతాలు చూస్తుంటే మీరు చెప్పిన మూడు కోతుల నీతికథ వీరి వికృత చేష్టల ముందు చిన్నబోతుంది.. అర్ధరాత్రే కాదు కదా! పట్టపగలే మగువే కాదు మాన్యులు కూడా బాట నడవరు పూట గడవదు భద్రత లేకుండా! అని సగటు భారతీయుడు ఆవేదన చెందుతున్నాడు. దీనిని సమిష్టి బాధ్యతతో నిర్మూలించుకోవాల్సి ఉంది. ప్రజలందరికీ సమాన స్వేచ్ఛ, బలవంతులకు, బలహీనులకు సమాన అవకాశాలు ఉండడం లేదు. జాతి నేతలు కాంక్షించినట్లు స్వేచ్ఛా, స్వాతంత్య్ర ఫలాలు సామాన్యులకు అందివచ్చాయా అంటే? లేనే లేదు.ప్రజాస్వామ్యంలో ప్రజల భాగస్వామ్యం వర్ధిల్లుతుందాఅంటే? కానేకాదు. ఆదాయంలో అసమానతలు ఆకాశాన్నంటుతున్నాయి. మనదేశం అన్ని రంగాల్లో చిన్నదేశాల కన్నా వెనుకబడిపోతుంది. ఎందరో సమరయోధుల బలిదానాలతో ఒనగూడిన స్వాతంత్య్ర ఫలాలను విశాల ప్రజానీకానికి చేరవేయడంలో, వారి ఆకాంక్షలను నెరవేర్చడంలో పాలకుల్లో చిత్తశుద్ధి లోపించింది. గాంధీజీ కలలు గన్న స్వతంత్య్రం కేవలం రాజకీయమైనది కాదు. కొత్త భావాలతో సరికొత్త సమసమాజాన్ని సృష్టించాలనుకున్నాడు.ఆ మహనీయుడి ఆత్మవిశ్వాసంతో కూడిన శాంతిమార్గంలో ఈ జగత్తును పూర్ణత్వం వైపు నడిపించాలన్న సందేశస్ఫూర్తితో నేటిపార్టీలు పాలనావిధానాలు అమలుచేస్తూ,శాంతిసౌభాగ్యాలతో కూడిన సమసమాజంస్థాపించినప్పుడే వారికినిజమైన నివాళులు అర్పించినవారవుతారు. ●

# కౌలు రైతులకు భద్రత కల్పించాలి



తండ ప్రభాకర్ గౌడ్

వ్యవసాయం కౌలు రైతు పాలిట శాపంగా తయారైంది. ఒకవైపు అనావృష్టి మరోవైపు అతివృష్టి. కౌలు రైతుల కష్టాన్ని కన్నీటిపాలు చేస్తోంది. సాగు బడికి ఎలాంటి ప్రభుత్వాల సాయం లేకున్నా అప్పోసప్పో చేసి పంట సాగుచేసి ఎదుగుతున్న దశలో వరదలు, ప్రకృతి విపత్తులు రైతుల ఆశలను ఆవిరి చేస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో పంటలు నీట మునగడం, నేలలు కోతకు గురవటం, మళ్లీ సాగు చేయడానికి పెట్టుబడి లేకపోవడంవల్ల కౌలు రైతు నిరాశ చెందుతున్నాడు. సకాలంలో ప్రభుత్వాల సాయం అందకపోతే కౌలు రైతు పరిస్థితి ప్రమాదంలో పడుతుంది. దేశంలోనూ ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ వ్యవసాయ ఉత్పత్తిలో కౌలు రైతులు కీలక పాత్ర వహిస్తున్నారు. భూ యజమాని నుండి భూమిని ఒప్పందం ప్రకారం సాగుకు తీసుకొని సొంతపెట్టుబడితో రిస్క్‌తో కౌలు రైతులు సాగు చేస్తున్నారు.ఒక అంచనా ప్రకారం భారతదేశంలోని రైతులలో 20శాతం మంది కౌలు రైతులే. ఆంధ్రప్రదేశ్‌లో 24 లక్షల మంది, తెలంగాణలో 22 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారు. కౌలుదారుల రక్షణ చట్టం1950, లైసెన్సుడ్ సాగుదారులచట్టం 2011 కౌలుదారుల రక్షణకై అనేకచర్యలు సూచించినా అవేవీ వీరి బాధలను దూరం చేయలేకపోతున్నాయి. కౌలు రైతులలో మూడు వంతులలో రెండువంతులు ఉండే వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాల, రైతులు తగినంత పెట్టుబడి సాయంలేక వరుణుడి కరుణాకటాక్షాలపై ఆధారపడి సాగు చేస్తూ పత్తి, మిర్చి,వరి, మొక్కజొన్న లాంటి పంటలను అధికంగాసాగు చేస్తున్నారు. ఎన్నోఏళ్లుగా సాగుచేస్తున్న కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందడం లేదు.భూ సమస్యలు పెరిగినా నేటి పరిస్థితుల్లో యజమానులు రాతపూర్వక అగ్రిమెంటులు లేకుండా జాగ్రత్త పడుతూ కొద్ది సంవత్సరాలకే మరొకరికి కౌలుకిస్తూకౌలు రేట్లు పెంచుతున్నారు. సాగుదారులుగా ఎలాంటి పత్రాలు లేకపోవడం వల్ల బ్యాంకులనుండి రుణాలు, పంట నష్టపరిహారం, సబ్సిడీలు లాంటివి కౌలు రైతులకు అందడంలేదు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్రాలు అందిస్తున్న పంటసాయం నేరుగా భూ యజమానులకే అందుతుండడం వల్ల కౌలుదారులు నిస్సహాయులుఅవుతున్నారు. పెట్టుబడి కోసం ప్రైవేట్ వడ్డీ వ్యాపారులు, విత్తన కంపెనీలు, ఎరువులు, పురుగుమందుల దుకాణా యజమానులనాశ్రయించి నష్టపోతున్నారు. నకిలీ విత్తనాలు,ప్రకృతి విపత్తులు వీరిని దారుణంగా దెబ్బతీస్తున్నాయి. అరకొరగా ప్రభుత్వం అందించే పంట నష్టపరిహారం వీరికి అందడంలేదు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను విక్రయించే సమయంలో కొనేవారు లేకపోవడం, తక్కువ మద్దతు ధర, అకాల వర్షాలకు ధాన్యం తడిసి మొలకెత్తడం,కాటాలో మోసం, ఆలస్యంగా డబ్బులు ఇవ్వడం వంటి సమస్యలు వల్ల కౌలు రైతులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. ఒకసారి కౌలు ధారయితే ఇక జీవితాంతం కౌలుదారే అన్నమాట నిజమయ్యేలా పరిస్థితులు నేడు దాపురిస్తున్నాయి. వ్యవసాయం లాభసాటిగా లేక కౌలురైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. కౌలు రేట్లు తరి భూమికి 25వేల రూపాయలు, కుష్కి పది నుండి 20వేల రూపాయలు చేరుకోవడం, కౌలు భూమి కోసం పోటీ పెరగడం, ప్రకృతి వైపరీత్యాలు, నకిలీ ఎరువులు, నకిలీ విత్తనాల సమస్య, వయస్సు భారం, కోతుల బెడత తదితర కారణాలవల్ల వీరికి అవస్థలు తప్పడం లేదు. కౌలుదారుల రక్షణకై ప్రభుత్వాలు ఇప్పటికైనా పటిష్టకార్యాచరణ రూపొందించాలి. సమగ్ర క్షేత్రస్థాయి పంటల సర్వే చేసి కౌలురైతుల వివరాలు సేకరించి ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదుచేయాలి. దీని ఆధారంగా వ్యవసాయ అధికారులు తహసిల్దార్లు, పరిశీలించి, రైతు గుర్తింపు కార్డులు జారీచేయాలి.ఈ కార్డు ఆధారంగా రైతుబంధు, కిసాన్ సమ్మాన్, రైతు భరోసాలాంటి పంట సాయం పథకాలను కౌలుదారులకు ఇవ్వాలి.ప్రతి సంవత్సరం ఈ వివరాలను అప్డేట్ చేస్తూ ప్రకృతి విపత్తులు సంభవించిన పక్షంలో పంట నష్టపరిహారం వీరికే నేరుగా అందేలా చేయాలి. కౌలు కార్డు ఆధారంగా బ్యాంకులు, సహకార పరపతి సంఘాల ద్వారా పంట రుణాలు ఇవ్వాలి. కౌలుదారులు మరణిస్తే ఐదు లక్షల బీమా చెల్లించాలి. పంటల బీమా వర్తింపచేస్తూ మద్దతు ధరకు కౌలు రైతు ధాన్యం విక్రయించుకునే అవకాశం కల్పించాలి.కౌలుదారులను ఐదు సంవత్సరాలకు ముందే తొలగించే భూ యజమానులపై తహసీల్దారులు తగిన చర్యలు తీసుకోవాలి. చట్టం ప్రకారం కౌలుకి ఇవ్వడం నిషేధం అన్న విషయాన్ని భూ యజమానులకు తెలియపరిచి ప్రభుత్వం నిర్ణయించిన కౌలు పరిమితినిధాటి అధిక కౌలు వసూలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. కౌలు అగ్రిమెంట్లు తప్పనిసరిగా రిజిస్టర్ చేసేలా ఒక పోర్టల్ రూపొందించి అవగాహన కల్పించాలి. దున్నేవాడిదే భూమి అన్న చట్టం స్ఫూర్తి అమలు కాకపోయినా కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకోకుండా ప్రభుత్వాలు తగిన రక్షణ చర్యలు తీసుకోవాలి. ●

# బిల్లు ఆచరణలోకి వచ్చినప్పుడే మహిళలకు ఆనందం!

కైలసాని శివప్రసాద్

చట్టసభలలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే బిల్లు గత ఇరవైఏడు సంవత్సరాలుగా దేశంలోని మహిళలను ఊరిస్తూ వస్తుంది. 128వ రాజ్యాంగ సవరణ ద్వారా శాసనసభ, లోక్‌సభలలో 33శాతం మహిళలకు రిజర్వేషన్లు కల్పించే చారిత్రాత్మకమైన మహిళా బిల్లు 'నారీ శక్తి వందన్' పేరుతో పార్లమెంటులో అత్యధిక ఓట్లతో ఆమోదించబడటం గొప్ప పరిణామం. మహిళా బిల్లుపై పార్లమెంటులో సుదీర్ఘంగా ఎనిమిది గంటలపాటూ చర్చ జరిగింది. ఈచర్చలో అన్నిరాజకీయపార్టీలకు చెందిన అరవై మంది సభ్యులు తమ అభిప్రాయాలనుసభకు తెలియచేయడం గమనార్హం. అనంతరం జరిగిన ఓటింగ్‌లో పాల్గొన్న 456 మంది సభ్యులలో 454 మంది బిల్లుకు అనుకూలంగా ఓటువేయడం విశేషం.కేవలం యం.ఐ.యంకు చెందిన ఇద్దరు సభ్యులు మాత్రమే బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేశారు. తదనంతరం రాజ్యసభకు వెళ్లిన మహిళా బిల్లు అక్కడ పెద్దల ఆమోదం పొందడంలో ఎటువంటి ఆటంకాలు ఉండవని పార్లమెంటులో జరిగిన ఓటింగ్ సరళి తేటతెల్లం చేస్తుంది. మహిళాబిల్లు కార్యరూపం దాల్చి దశాబ్దాల తమ కలసాకారం అవుతున్న సమయంలో హర్షాతిరేకలు వ్యక్తం చేస్తుందనుకున్న మహిళాలోకం భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తుండడం ఆశ్చర్యకరం. విద్యావంతులు, ఉద్యోగస్తులు, గృహిణులు, వివిధ రంగాలకు చెందిన మహిళలు ప్రస్తుతం యస్.డి.ఎ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా బిల్లుపై హర్షం వ్యక్తం చేస్తూనే బిల్లు ఆచరణ విషయంలో అనేక అనుమానాలు వ్యక్తం చేస్తూ ఉండడం గమనార్హం. గతంలో వలే ప్రస్తుత బిల్లు మహిళలను మభ్యపెట్టేదేనని కొంత మంది మహిళలు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తుండగా మరికొంత మంది గృహిణులు మాత్రం 'వంటింటి ఓట్లుపొందే ఎత్తుగడ'గా ఈ బిల్లును అభివర్ణిస్తుండడం చర్చనీయాంశం. మూడుదశాబ్దాలుగా మహిళా బిల్లు విషయంలోదేశంలోని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు అవలంబించిన అవకాశవాద రాజకీయ నేపథ్యం, ప్రస్తుత బిల్లు కార్యాచరణకు నిర్దేశించిన కాలపరిమితితో కూడిన నియమాలు, అధికారంలోకి వచ్చిన తొమ్మిదిసంవత్సరాలు బిల్లుపై నోరు మెదపకుండా ఎనిమిది నెలలో సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో హడావిడిగా ప్రత్యేక సమావేశాలు ఏర్పరచిమహిళా బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టిన వైనాన్ని దృష్టిలో ఉంచుకొని మహిళలు ఈ విధమైన అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నట్లు స్పష్టం



గా అర్థమవుతుంది. 1996లోయునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వానికి చెందిన అప్పటి ప్రధాని దేవెగౌడ మొట్టమొదటి పర్యాయం మహిళాబిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టారు. ఆ సమయంలో బిల్లు పార్లమెంటు ఆమోదం పొందకపోవడంతో 1998,1999,2002, 2003 సంవత్సరాలలో కూడా అప్పటి ప్రధాని వాజ్‌పేయి నాయకత్వంలో మహిళాబిల్లు పార్లమెంటులో ప్రవేశపెడితే తిరస్కరణకు గురైంది. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని యుపిఎ ప్రభుత్వం 2010లో మహిళా బిల్లు ప్రవేశపెట్టగా ఆ బిల్లు సభ ఆమోదం పొంది లోక్‌సభకు పంపడం జరిగింది.లోక్‌సభలో 2014 వరకు నాలుగు సంవత్సరాలు మహిళాబిల్లు అటకెక్కడం జరిగింది. మహిళాబిల్లు పార్లమెంటులో మొట్టమొదటి పర్యాయం ప్రవేశపెట్టిన 1996 నుంచి నేటి వరకు గడచిన 27 సంవత్సరాలలో 17 సంవత్సరాలు బిజెపి ఆధ్వర్యంలోని యస్.డి.ఏ అధికారంలో ఉండగా 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని యుపిఏ ప్రభుత్వం అధికారం అనుభవించింది. ఈ పరిణామం క్షుణ్ణంగా పరిశీలిస్తే ప్రస్తుత యస్.డి.ఏ ప్రవేశపెట్టిన మహిళా బిల్లు ఆచరణ విషయంలో మహిళలు వ్యక్తం చేస్తున్న అనుమానాలు సమంజసమైనవే అని కచ్చితంగా చెప్పవచ్చు. అదే విధంగా పార్లమెంటు ఆమోదం పొందిన ప్రస్తుత మహిళాబిల్లు జనగణన నియోజకవర్గాల పునర్విభజన తరువాత మాత్రమే ఆచరణలోకి వస్తుందని బిల్లులో పొందుపరచడంతోపాలు లోక్‌సభలో ఈవిషయాన్ని స్వయంగా ప్రధాని నరేంద్రమోడీ స్పష్టంచేశారు. దీని ప్రకారం 2027తర్వాత దేశంలో రాబోయే ఎన్నికల సమయంలోనే మహిళా బిల్లు ఆచరణలోకి వచ్చే అవకాశం ఉంది. ఈ పరిణామం ప్రామాణికంగా బిల్లు ఆచరణలోకి తెచ్చే విషయంలో బిజెపి చిత్తశుద్ధిని శంకించాల్సి వస్తుంది. రాజ్యసభలో పూర్తిస్థాయిలో మెజారిటీ లేకున్నా దశాబ్దాలు దేశాన్ని పట్టి పీడించిన ఆర్టికల్ 370, త్రిపుల్ తలాక్ వంటిఅనేక సున్నితమైన సమస్యలను ఉభయసభల ద్వారా ప్రధాని మోడీ నాయకత్వంలోని యస్.డిఏ ప్రభుత్వం సులభంగాపరిష్కరించింది. ఆ సమయంలో ప్రధానినరేంద్రమోడీ సమర్థవంతమైన నేతగా కీర్తి ప్రతిష్ఠలు సంపాదించారు.అదే సమర్థవంతమైన ప్రధాని నాయకత్వంలోని యస్.డి.ఏప్రభుత్వం 2024ఎన్నికలు నుంచే ఆచరణలోకి తెచ్చేఅవకాశం ఉన్నా 207తరువాత వచ్చే ఎన్నికలనుంచే మహిళాబిల్లు ఆచరణలోకి వచ్చేటట్లు ఎందుకు రూపొందించారో మేధావులకు సైతం అంతుచిక్కడంలేదు. ఏదిఏమైనా మహిళాబిల్లు ఆచరణలోకి వచ్చినప్పుడేమహిళలు ఆనందపడే అవకాశం,తద్వారా బిల్లు ప్రవేశపెట్టిన పార్టీకి లబ్ధిచేకూరే అవకాశం ఉంటుంది. ●

# ఎనిమిదోనెలలోనూ 1.40 లక్షల కోట్లు దాటిన జీఎస్టీ వసూళ్లు

## సెప్టెంబరులో 1.48 లక్షల కోట్ల పరోక్ష పన్నుల రాబడి

**న్యూఢిల్లీ, అక్టోబరు 1:** పరోక్షపన్నుల వసూళ్లలో 11శాతం వృద్ధిని నమోదుఅయింది. స్థూలంగా జీఎస్టీ రాబడులు సెప్టెంబరునెలలో 1,47,686 కోట్లవరకూ ఉన్నాయి. ఈమొత్తంలో సిజిఎస్టీ 25,271 కోట్లుకాగా ఎస్జీఎస్టీ 31,813 కోట్లుగా ఉంది. ఇక ఐజిఎస్టీ 80,464 కోట్లుగా ఉందని పరోక్ష పన్నుల బోర్డు ప్రకటించింది. ఐజిఎస్టీలో 41,215 కోట్లవరకూ దిగుమతులపైనే సేకరించారు. సెస్‌రూపంలో 10,137కోట్లు వసూలు కాగా ఈమొత్తంలో దిగుమతులపై విధించిన సుంకాలు 856 కోట్లవరకూ ఉంది. కాగా ప్రభుత్వం 31,880 కోట్లరూపాయలు సిజిఎస్టీకి, 27,403 కోట్లుఎస్జీఎస్టీకి ఐజిఎస్టీ వసూళ్లనుంచి కేటాయింపులుచేసింది. మొత్తంకేంద్రం రాష్ట్ర ప్రభుత్వాల్లో రెగ్యులర్ సెటిల్‌మెంట్లకింద సెప్టెంబరులో 57,151 కోట్లు సిజిఎస్టీకి, 59,216 కోట్లు ఎస్జీఎస్టీకి కేటాయించారు. అదే గత ఏడాది సెప్టెంబరునెల వసూళ్లతోపోలిస్తే 26శాతంపెరిగాయి. అనెలలో దిగుమతి వస్తువులపై 39శాతం ఎక్కువ వచ్చాయి. దేశీయ లావాదేవీలవరకూ గత ఏడాదిసెప్టెంబరుకంటే 22శాతం అదనంగా రాబడులు వచ్చాయి. గడచిన ఏడునెలలుగా జీఎస్టీ వసూళ్లు 1.4 లక్షలకోట్ల మార్కును దాటుతూ వచ్చాయి. ఇప్పుడు సెప్టెంబరులోకూడా అదే మొత్తాన్ని క్రేజీచేసాయి. 2022 సెప్టెంబరువరకూ జీఎస్టీ రాబడులు 27శాతంపెరిగాయి. ఆగస్టు నెలలో మొత్తం 7.7 కోట్ల బిల్లులు జారీ చేసారు. జులై నెలతోపోలిస్తే 7.5శాతం ఎక్కువగా ఉంది. గత ఏడాది జులైనెలలో 7.5 కోట్ల బిల్లులు జారీచేస్తే ఈ ఏడాది ఆగస్టునెలకల్లా 7.7 కోట్లకు పెరిగాయి. ఒక్కరోజులోనే 49,453 కోట్లు వసూళ్లు అయ్యాయి. సెప్టెంబరు 20వ తేదీ అత్యధికంగా రికార్డుస్థాయిలో వసూళ్లు అయ్యాయి. 8.77 చలాన్లను దాఖలుచేసారు. ఆ తర్వాత జులై 20వ తేదీన ఒక్కరోజే ఆనెలలో 9.58 లక్షల చలాన్లను జారీచేసారు. జీఎస్టీ పోర్టల్ ఎలాంటి సాంకేతికలోపాలు లేకుండా సజావుగా సాగుతున్నట్లు తెలుస్తోంది. సెప్టెంబరునెలలో 1.1 కోట్ల ఈవే బిల్లులు ఈ ఇన్వాయిస్‌లు జారీచేసారు. మొత్తం 72.94 లక్షల ఇ-ఇన్వాయిస్‌లు 37.74 లక్షల ఇ-వే బిల్లులు జారీచేసారు.








# ప్రజా ఉద్యమంగా మారుతున్న 'స్వచ్ఛతా హీసేవా'

## ఏక్‌ఘంటా శ్రమదాన్‌లో పాల్గొన్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, అక్టోబరు 1:** స్వచ్ఛతా హీ సేవ కార్యాచరణ రానురాను ప్రజా ఉద్యమంగా మారకుతోందని ప్రధానిమోడి పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ప్రారంభించిన ఈ కార్యక్రమంలో సుమారు 32 కోట్లమంది పాల్గొన్నారని, గతనెల 15నుంచి 29వరకూ జరిగిన ఈ



కార్యక్రమంలో ప్రతినిత్యం 2.3 కోట్లమందికి తగ్గకుండాప్రజలు పాల్గొన్నట్లు తెలిపారు. శ్రమదానంలోనే 15కోట్లమంది పౌరులు పాల్గొన్నారని, 3.68 లక్షలకుపైగా స్వచ్‌భారత్ కార్యకలాపాలు నిర్వహించగలిగారని, దీనిపై పరిశుభ్రతపై భారత పౌరులు పూర్తి అవగాహనతో ఉన్నారనిమోడీ పేర్కొన్నారు. ఈ పిలుపును అనుసరించే ఒకటవ తేదీ ఒక గంటపాటు ఒకరివెంట ఒకరు స్వచ్ఛతా హీ సేవలో పాల్గొనాలని ప్రధాని పిలుపునిచ్చారు. చీపురు చేతబట్టి ఫిట్‌నెస్ ఇన్‌ఫ్లుయెన్సర్ అంకిత్ బైయిన్‌పూరియాతో కలిసి ప్రధానిమోడీ శ్రమదాన్‌లో పాల్గొన్నారు. ఇందుకు సంబంధించిన నాలుగు నిమిషాల వీడియోను అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్టు చేసారు. స్వచ్ఛతపై దృష్టిసారిస్తుండగదా అంకిత్ బైయిన్‌పురియాతో కలిసి తానుకూడా పాల్గొన్నానని, పరిశుభ్రతకు మించి ఫిట్‌నెస్, శ్రేయస్సును కూడా మిళితంచేసామని అన్నారు. ప్రధాని పిలుపును అనుసరించి కేంద్ర మంత్రులు సైతం ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు. గృహనిర్మాణం పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖప్రకారం ఈ మెగా డ్రైవ్‌లో దేశవ్యాప్తంగా 9.20 లక్షలకుపైగా ట్వీట్లు వచ్చినట్లు తేలింది. మన్‌కీబాత్ ఇటీవలి ప్రసారవాహికలో మోడీ పౌరులందరూ స్వచ్ఛతకోసం ఒక గంట శ్రమదాన్ లేదా స్వచ్ఛంద శ్రమకోసం కృషి చేయాలనిపిలుపునిచారు. ఇదే మహాత్మాగాంధీకి ఇచ్చే స్వచ్ఛంజలి అని అన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అహ్మదాబాద్‌లో స్వచ్ఛతా కార్యక్రమంలో పాల్గొంటే బిజెపి అధినేత జెపినడ్డా ఢిల్లీలోని ఝుండేవాలన్ ప్రాంతంలో పాల్గొన్నారు. యుపిలోని సీతాపూర్‌లో యోగి ఆదిత్యనాథ్ శ్రమదాన్‌లో పాల్గొన్నారు. కేంద్ర విద్యుత్ మంత్రి ఆర్‌కెసింగ్ మాట్లాడుతూ దేశాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ఈ సంకల్పం తీసుకున్నా మన్నారు. గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ అహ్మదాబాద్‌లో స్వచ్ఛ తా హీసేవలో పాల్గొన్నారు. బిజెపి ఎంపి దినేశ్‌శర్మ, వైమానికదళం చీఫ్ ఎయిర్‌మార్షల్ వీఆర్‌చౌదరి ఢిల్లీలోను పాల్గొన్నారు. ఢిల్లీమున్సిపల్‌కార్పొరేషన్ దేశ రా.జధాని అంతటా 500 ప్రదేశాల్లో స్వచ్ఛత డ్రైవ్‌లను నిర్వహించారు. విరాట్‌కోహ్లీ, రోహిత్‌శర్మ వంటి క్రికెటర్లుకూడా ఏక్‌తారీఖ్ ఏక్‌ఘంటా ఏక్‌సాథ్‌కోసం కలిసి రావాలని పరిశుభ్రత పట్ల సంకల్పం మరింత బలోపేతంచేసేందుకు పౌరు లందరూ ఉద్యమంగా తరలిరావాలని పేర్కొన్నారు. లక్నోలో నిర్వ హించిన పాల్గొన్న డిప్యూటిసిఎం బ్రజేష్ పాఠక్ మాట్లాడుతూ దేశ వ్యాప్త కార్యాచరణ విజయవంతం అయిందన్నారు. దేశంలోని 22 వేల మార్కెట్‌ప్రాంతాలు, పదివేల జలవనరులు, ఏడువేల బస్సుల్లో స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి. వెయ్యికిపైగా గోశాలలు, 300 జంతుప్రదర్శన శాలలు వన్యప్రాణుల సంరక్షణ కేంద్రాలు ఈ ఏక్‌ఘంటా శ్రమదాన్‌లో పాల్గొన్నట్లు పట్టణాభివృద్ధిశాఖ ప్రకటన విడుదలచేసింది.

# ఛత్తీస్‌గఢ్ ఎన్నికల్లో మహిళాభ్యర్థులను పెంచుతాం

## ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన కాంగ్రెస్



**రాయపూర్, అక్టోబరు 1:** ఛత్తీస్‌ఘర్ అసెంబ్లీకి జరుగుతున్న ఎన్నికల్లో ఈసారి ఎక్కువస్థానాల్లో మహిళా అభ్యర్థులను పోటీకి దించుతామని కాంగ్రెస్ పార్టీప్రకటించింది. ప్రసుప్తత అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీకి 13 మంది మహిళా ప్రతినాధులు ఉంటే 58 మందిపురుష ఎమ్మెల్యేలున్నారు. మొత్తం 90 సీట్ల అసెంబ్లీలో 71 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీకే ఉన్నారు. డిప్యూటి సిఎం టిఎస్ సింగ్‌దేవ్ మాట్లాడుతూ పార్టీ రాష్ట్రంలోని 11 లోక్‌సభ నియోజకవర్గాలపరిధిలో ప్రతి నియోజకవర్గానికి ఇద్దరు మహిళా అభ్యర్థులను పోటీకి పెడతామని ప్రకటించారు. పార్టీ ఎన్నికల ప్రచారంలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే మాత్రం ఇదంతా ఎన్నికల స్టంట్ అని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు హడావిడిగా మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకువస్తే మహిళల ఓట్లన్నీ తమకే వచ్చేస్తాయని ప్రధానిమోడీ ఆయన ప్రభుత్వం కలలు కంటోందని ఎద్దేవాచేసారు. సంక్షేమ అభివృద్ధిపథకాలుచేపట్టిన కాంగ్రెస్ పార్టీనే మళ్లీ ఛత్తీస్‌ఘర్‌లో అధికారంలోకి వస్తుందని పేర్కొన్నారు. ఎన్నికలకు వస్తున్న ఛత్తీస్‌ఘర్‌లో ప్రచారాన్ని ముఖ్యమంత్రి భూపేష్ భాగెల్‌ప్రారంభించారు.

# తప్పలు చేస్తే పర్యవసానం ఎదుర్కోనాల్సిందే

## జార్ఖండ్ గవర్నర్ రాధాకృష్ణన్


**రాంచి, అక్టోబరు 1:** ఉద్దేశ్యపూర్వకంగా తప్పులుచేసినట్లయితే ఎవ్వరయినా పర్యవసానాలు ఎదుర్కోనాల్సిందేనని జార్ఖండ్ గవర్నర్ సిపి రాధాకృష్ణన్ పేర్కొన్నారు. ఒకరు చేసిన తప్పులకు వారే సమస్యలు ఎదుర్కోనాల్సి ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ గనుల లీజు వ్యవహారంలో గవర్నర్ పరోక్ష వ్యాఖ్యలుచేసారు. వ్యవస్థీకృత నేరాలు, మావోయిస్టుల విజృంభణపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉందని ఆయన అన్నారు. జైలు నుంచే నేరస్తుల ముఠాలు కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయని, ఇలాంటి వ్యక్తులచేతుల్లో సెక్యూరిటీ సిబ్బంది కూడా చనిపోతున్నారని, ఎర్రసైనికులమంటూ విశృంఖలంగా వ్యవహరిస్తున్నట్లు గవర్నర్ ఆందోళన వ్యక్తంచేసారు. ఎవ్వరైనా సరే వారు చేసిన తప్పులకు పర్యవసానాలను భరించాల్సి ఉంటుందని, సున్నితమైన అంశాలను విద్వేషంగా మార్చకూడదని అన్నారు. ముఖ్యమంత్రి తన హోదాను అడ్డుపెట్టుకుని గనులశాఖ లీజును తనకే కట్టబెట్టుకున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తిన సంగతి తెలిసిందే. బిజెపి నేత మాజీ సిఎం రఘుబర్‌దాస్ సోరెన్ వ్యవహారంపై తీవ్రంగా ధ్వజమెత్తారు. రాజ్యాయంగంలోని 192వ అధికరణం కింద వెంటనే ఆయన్ను పదవినుంచి తొలగించాలని సూచించారు. బిజెపి రాష్ట్రయూనిట్ ఆధ్వర్యంలో ఫిర్యాదులు చేసారు. అప్పటి గవర్నర్ రమేష్‌బైస్‌కు, కేంద్ర ఎన్నికల కమిషన్‌కు కూడా ఫిర్యాదులు చేసారు. ఇందుకు సంబంధించి మనీలాండరింగ్ దర్యాప్తును కూడా ఈడీ శాఖ చేపట్టింది. ఎన్నికల సంఘం తనముందున్న గవర్నర్ రమేష్ బైస్‌కు సీల్డ్‌కవరు పంపినట్లయితే తాను పరిశీలించలేదని, సరైన సమయంలోనే ఈ అంశాన్ని పరిశీలిస్తానని చెప్పారు. సమగ్రపరిశీలన తర్వాతమాత్రమే నిర్ణయం ప్రకటించ గలుగుతామన్నారు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న సీఎం 50శాతం రిజర్వేషన్ల పరిమితిని అధిగమించకూడదని, సూచించారు. ఎస్సీఎస్టీ ఒబిసిలకు 77శాతం ప్రభుత్వ రిజర్వేషన్లు కల్పించడంపై ఆయన సోరెన్‌కు చురకలు వేసారు. రిజర్వేషన్లకు తాను వ్యతిరేకిని కానని, సుప్రీం కోర్టు మార్గదర్శకాల ప్రకారం వెళ్లాలని కోరారు.



సుప్రీంకోర్టు 50 శాతానికి మించ కూడదని సూచిస్తే తనవద్దకు వచ్చిన బిల్లు 77శాతం రిజ ర్వే షన్లను సూచిస్తోందని ఈ బిల్లును తాను ఆమోదిస్తే రాజ్యాంగ పదవిలో తాను ఉన్నట్లు ఎలా అవుతుందన్నారు. రాష్ట్రంలో 22 జిల్లాల్లో మావోయిస్టుల ప్రాబల్యం తగ్గిందని, మరో రెండుజిల్లాల్లోను కట్టడి కార్యాచరణ అమలుచేయాల్సి ఉందన్నారు. రాజధాని రాంచిలోకూడా ఒక షాప్‌కీపర్‌ను కాల్చివేసారని, ఇలాంటి చర్యలవల్ల ప్రజల్లో భయాందోళనలు మరింతపెరుగుతాయన్నారు. రాజ్‌భవన్ బిల్లులను అడ్డుకుంటున్నదన్న వాదనలను ఆయన వ్యతిరేకించారు. ఎక్కుశాతం బిల్లులను అదేరోజు క్లియర్‌చేసామని లోపాలు, సందేహాలు నివృత్తిచేసుకోవాల్సిన వాటిని మాత్రమే పెండింగ్‌లో ఉంచామన్నారు.

# లండన్ నుంచి భారత్‌కు వస్తున్న ఛత్రపతి 'పులిపంజా'

**ముంబయి,అక్టోబరు 1:** ఛత్రపతి శివాజీ వినియోగించినపులిపంజా(వాగ్‌నఖ్)ను 350 సంవత్సరాల తర్వాత భారత్‌కు తిరిగి రప్పిస్తున్నారు. బీజాపూర్ సుల్తానేట్‌లోని జనరల్ అఫ్జల్‌ఖాన్‌ను ఓడించేందుకు శివాజీ మహరాజ్ 1659లో ఈ పులిపంజాను ఉపయోగించారని చరిత్ర చెపుతోంది. అయితే ఈ పులిపంజా లండన్ మ్యూజియంలో నెలకొంది. ఛత్రపతి శివాజీ 350 పట్టాభిషేకోత్సవం రోజును పురస్కరించుకుని మహారాష్ట్ర ప్రభుత్వం ఈ పులిపంజాను లండన్‌నుంచి రప్పిస్తోంది. లండన్‌లోని విక్టోరియా అండ్ ఆల్బర్ట్‌మ్యూజియంలో ఈ పులిపంజాను భద్రపరిచారు. శివాజీ పట్టాభిషేకోత్సవం సందర్భంగానిర్వహించే ఎగ్జిబిషన్‌లో ఈ పంజాను ప్రదర్శించనున్నారు. మహారాష్ట్ర సాంస్కృతికశాఖ మంత్రి సుధీర్ ముంగంటివార్ ఇందుకోసం లండన్‌కు చేరుకుని మ్యూజియం ప్రతినిధులతో సంప్రదింపులు జరిపారు. అంతేకాకుండా ఈ ఆయుధం తిరిగి ఇచ్చే ఒప్పందంపైనా సంతకాలుచేసిన తర్వాత తీసుకుని వస్తారని తేలింది. నవంబరులో ఈ పులిపంజాను తీసుకువస్తామన్నారు. దక్షిణముంబయిలోని ఛత్రపతి శివాజీ మహరాజ్ మ్యూజియంలో ఈ పులిపంజాను నిక్షిప్తంచేస్తారు. 1659లో ప్రతాప్‌ఘడ్‌లోజరిగిన యుద్ధంలో మరాఠాలు విజయం సాధించారు. అప్పుడే ఛత్రపతి శివాజీ మహరాష్ట్రలో మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించారని మంత్రి ముంగంటివార్ తెలిపారు. మరాఠాలు ఆదిల్‌షాహి శక్తులను ఓడించారని, దీనితో శివాజీకి సైనిక వ్యూహాల్లో మంచి పట్టు ఉందని నిరూపణ అయిందన్నారు. ప్రతాప్‌ఘర్ కోట వద్దనే అఫ్జల్‌ఖాన్‌ను శివాజీని అంతమొందించారని, అత్యంతశక్తివంతమైన శత్రువును అంతమొందించడంద్వారా శివాజీ గ్రామీణప్రజలకు అజాతశత్రువుగా మారినట్లు తెలిపారు. అఫ్జల్‌ఖాన్ శివాజీ మహరాజ్‌ను వెనుకనుంచి పొడిచారని, అత్యంత రాక్షసప్రవృత్తికలిగిన అఫ్జల్‌ఖాన్‌ను శివాజీ మహరాజ్ ఈ పులిపంజాను ఉపయోగించి అంతంచేసారని ముంగంటివార్ తెలిపారు. శక్తికి మారుపేరుగా ఇపుడు ఈ పులిపంజా మహారాష్ట్రకు తెస్తున్నామని శివాజీ మహరాజ్ 350వ పట్టాభిషేకోత్సవం సందర్భంగా ఈ పులిపంజాను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఈ పులిపంజా ఆనాటిదేనా కాదా అని శివసేన థాకరే నేత ఆదిత్యథాకరే ప్రశ్నలు సంధించారు. ఈ పులిపంజా వాస్తవికతపై జోరుగా విమర్శలు కూడా వచ్చాయి.



చరిత్రకారుడు ఇందర్‌జీత్‌సావంత్‌కూడా విక్టోరియా మ్యూజియం వెబ్‌సైట్‌లో ఈ పులిపంజాను శివాజీ మహరాజ్ వినియోగించలేదని ప్రస్తావించారని అన్నారు.

# 65కు పెరిగిన పాక్ ఆత్మాహుతి దాడుల మృతులు

**కరాచి, అక్టోబరు 1:** బెలూచిస్తాన్, ఖైబర్‌ఫఖ్తూన్క్వాల్లో జరిగిన రెండు ఆత్మాహుతి దాడుల్లో మృతుల సంఖ్య 65కి పెరిగింది. బెలూచిస్తాన్ పేలుడుకు సంబంధించి అప్పటికప్పుడే ఎఫ్ఐఆర్‌నమోదుచేసినట్లుభుత్వం ఎవల్లడించింది. 60 మందికిపైగా మృతిచెందగా 60 మందికి తీవ్రగాయాలయ్యాయి. మహ్మద్‌ప్రవక్త జయంతి సందర్భంగా మదినీ మసీదు వద్ద జరిగినప్రదర్శన లక్ష్యంగా ఈ ఆత్మాహుతి దాడిజరిగింది. రెండో బాంబును ఖైబర్ ఫఖ్తూన్క్వాలోని హంగు వద్ద పేల్చారు. పోలీస్‌స్టేషన్‌వద్ద ఉన్న మసీదు లక్ష్యంగా ఈ దాడిజరిగింది. ఐదుగురు చనిపోగా 12 మంది గాయపడ్డారు. మసీదు పైకప్పు పూర్తిగా ధ్వంసం అయింది. ముస్తాంగ్ పేలుడులో 60 మంది చనిపోయారని, మరో 25 మందిని డిశ్చార్జిచేసినట్లు సివిల్ ఆసుపత్రి అధికారులు తెలిపారు. తెహ్రీక్‌ఇ తాలిబన్ పాకిస్థాన్ టిటిపి గ్రూప్ పనే అయి ఉంటుందని అధికారులు చెపుతున్నారు. ఈనెలలోనే జరిగిన మరో దాడిలో 11 మంది చనిపోయారు. జ్యూయి ఎఫ్ నేత హాఫీజ్ హందుల్లాకు తీవ్ర గాయాలయ్యాయి. అంతకుముందు ఒక బస్టాండ్‌లో సెక్యూరిటీ అధికారిని హత్యచేసారు. గుర్తుతెలియని దుండగులు కిల్లీసౌర్ కరేజ్‌ప్రాంతంలో పోలియో వ్యాక్సినేషన్ కేంద్రంపై దాడిచేసారు. మస్తుంగ్ సరిహద్దుల్లోనే ఈ కేంద్రం ఉంది. ఈ దాడిలో పోలీస్ అధికారి ఒకరు చనిపోయినట్లు ప్రభుత్వంప్రకటించింది. బెలూచిస్తాన్, ఖైబర్‌ఫఖ్తూన్క్వా దాడుల్లో భారత్ నిఘా సంస్థ 'రా' హస్తం ఉందని పాకిస్తాన్ అంతర్గాత వ్యవహారాలమంత్రి సర్ఫరాజ్ బుగిటి ఆరోపించారు. ముస్తాంగ్ ఆతాన్మఉతి దాడివెనుక ఉన్న శక్తులను దేశంలోని పౌర, సైనిక ఇతర సంస్థలు మొత్తం కలిసి ఎదు ర్కొంటాయని, ఈ దాడుల వెనుక రా హస్తం ఉందని ఆరోపించారు. అయితే ఆరోపణలకు ఆధారాలు మాత్రం వెల్లడించలేదు.



# తోటమాలిగా రాష్ట్రానికి సుపరిపాలన తెచ్చా

## రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్




**జైపూర్, అక్టోబరు 1:** రాజస్థాన్‌లో తమ ప్రభుత్వం తోటమాలి తరహా స్వచ్ఛ హరిత సుపరిపాలన అందిస్తోందని రాష్ట్రముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్ అన్నారు. రాష్ట్రంలో అమలుచేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలే మళ్లీ కాంగ్రెస్‌ను గెలిపిస్తాయని మళ్లీ అధికారం చేపట్టేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. రాజస్థాన్ ఎన్నికలకు ఒక చరిత్ర ఉందని, అధికారంలో ఉన్న ప్రభుత్వాలకే ప్రజలు పట్టం కడతారని ఈసారి కూడా తామే అధికారంలోకి వస్తామన్నారు. అశోక్‌గెహ్లోత్ మాట్లాడుతూ మళీన లపౌరులు తమకే పట్టం కడతారన్నారు. ఐదేళ్ల పాలనలో తామేమేమి చేసామో ప్రజలందరికీ తెలుసునన్నారు. 200 సీట్ల అసెంబ్లీలో ఈసారి మెజార్టీ స్థానాలు గెలిచేందుకు తమ ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాలు దోహదంచేస్తాయన్నారుర. 2018లో కాంగ్రెస్ పార్టీ వందస్థానాలు గెలిచిందని, ఒక్కస్థానం మెజార్టీ తగ్గింది. ఎన్నికల కమిషన్ ఈ రాష్ట్ర ఎన్నికలను అక్టోబరులో నిర్వహించేందుకు నోటిఫికేషన్ జారీ చేసింది. హరిత విప్లవంతో రాష్ట్రంలో మరింత పరిశుభ్రత మెరుగుపరుస్తామన్నారు. మంత్రులు అందరూ ఖాదీ దుస్తులు ధరించి ఒక్కొక్కరరూ మొక్కలు నాటినట్లు తెలిపారు. ఈప్రాజెక్టు కోసం రాష్ట్రప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వినియోగిస్తోంది. గ్రీన్ రాజస్థాన్ విజయవంతం కోసం ఈపథకంలో పైలెట్‌ప్రాజెక్టుగా చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాజస్థాన్‌లో 7.08శాతం మాత్రమే హరిత వాతావరణం ఉందని, అదే జాతీయ సగటు 23.28శాతంగా ఉందని తేలింది. ప్రాంతాలవారీగా అటవీ కవరేజి మారుతోంది. కరౌలిలో 38.30శాతం ఉన్నని, చురులో 0.42 శాతం మాత్రమే ఉందని గుర్తు చేసారు. రాజస్థాన్‌లో తోటమాలి తరహాలోనే సుపరిపాలన అందిస్తున్నామని అన్నారు. తన కులప్రస్తావనను కూడా తెచ్చిన గెహ్లోత్ సాంప్రదాయంగా తాము తోటమాలి వృత్తిలే ఎక్కువ స్వీకరిస్తారని, ముఖ్యమంత్రిగా ఇపుడు రాష్ట్రానికి తాను తోటమాలిగానే ఉన్నట్లు తెలిపారు. ఒకరాష్ట్ర ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి తోటమాలిగా తనే అవుతానన్నారు. రాజస్థాన్‌లో విభిన్న కులాలున్నాయని, ఈ సమాహారంలో బ్రాహ్మిన్, వైశ్య, దళిత్, వెనుకబడిన తరగతులు, ముస్లింలు కూడా ఉన్నారని, పూదోటల మాదిరిగానే రక రకాల పువ్వులున్నట్లు సమాజంలో విభిన్న రకాల మతాలు కులాలున్నా యని గుర్తుచేసారు. మాలీ తెగ ఒబిసి కులానికి చెందినదని చెప్పిన గెహ్లోత్ కాంగ్రెస్ పార్టీకి ఈ తెగ ఇతోధిక సేవలందించిందన్నారు. రాజస్థాన్‌లో అధికారంలో కొనసాగిన నలుగురు ముఖ్య మంత్రులు కూడా ఒబిసి కులానికి చెందినవారేనని పేర్కొన్నారు.

# ఐదుశాతం పెరిగిన వైమానిక ఇంధన ధరలు

## రూ.209 పెరిగిన వాణిజ్య సిలిండర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 1:** దేశవ్యాప్తంగా వైమానిక ఇంధన ధరలను ఐదుశాతం పెంచుతూ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ప్రకటించాయి. జులై నుంచి వరుసగా నాలుగుసార్లు ఈ ఇంధనధరలు పెంచారు. అలాగే వాణిజ్యసిలిండర్‌ధరలను కూడా 209 రూపాయలుచొప్పున పెంచారు. అయితే వంటగ్యాస్ ఎల్పీజీ సిలిండర్లధరలను మాత్రం ఎలాంటిమార్పులుచేయలేదు. 14.2 కిలోల సిలిండర్‌ధరలు 903గానే ఉంచాయి. హోటళ్లు, రెస్టారెంట్లు వంటి సంస్థల్లో ఉపయోగించే సిలిండర్లకు రూ.209 పెంచాయి. దేశ రాజధానిలో ఈసిలిండర్ ఇపుడు 1731.50 రూపాయలుగా ఉంది. ముంబయిలో 1684, చొప్పున ఉన్నాయి. ఆదివారంనుంచి జెట్‌ఇంధనం అంటే ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్‌ను ఐదుశాతంపెంచారు. అదేవిధంగా దేశ ఆర్థిక రాజధానిగా ఉన్న ముంబయి, కోల్‌కత్తా, చెన్నై నగరాల్లో కూడా ఈ పెరుగుదల కనిపిస్తున్నది. కోల్‌కత్తాలో 1636, చెన్నైలో 1695 రూపాయలు చొప్పున పెంచినట్లు తేలింది. ముంబయిలో 1684 రూపాయలుగా విక్రయిస్తున్నారు. ఇక గృహావసరాల సిలిండర్లు ఢిల్లీలో 903, కోల్‌కత్తాలో 929, ముంబయిలో 902.50, చెన్నైలో 918.50 రూపాయలుగా అమలవుతున్నాయి. వీటికి స్థానిక పన్నులు కూడా అదనంగా తోడవుతాయి. ప్రపంచ వ్యాప్తంగా అత్యధికంగా అమ్ముడవుతున్న బ్రాండ్లలో ఇండేన్ గ్యాస్‌తే అగ్రస్థానంగా ఉంది. అలాగే ఎల్పీజీ పరంగా ప్రపంచ వ్యాప్తంగా ఇండియన్ ఆయిల్‌కంపెనీ రెండో అతిపెద్ద కంపెనీగా ఉంది. మొత్తం ఆరుసైజుల్లో ఈ సిలిండర్లను ఐఒసి విక్రయిస్తోంది. 5 కిలోలు, 14.2 కిలోల సిలిండర్లే ఎక్కువగా గృహావసారాలకు వస్తున్నాయి. 19 కిలోలు, 47.5 కిలోలు, 425 కిలోల జంబో సిలిండర్లుకూడా పారిశ్రామిక, వాణిజ్య అవసరాలకు విక్రయిస్తారు. ఇటీవలే ఐదు కిలోలు, పదికిలోల సిలిండర్లను ఫైబర్ తయారీ సిలిండర్లలో విక్రయిస్తోంది. ఇక ఏటిఎఫ్ పరంగాచూస్తే ఐఒసి ఈధరలను అక్టోబరునెలలో ఐదుశాతంపెంచింది. ఆదివారంనుంచి ఢిల్లీలో కిలో లీటరు 1.18 లక్షలు, కోల్‌కత్తాలో 1.26 లక్షలు, ముంబయి, చెన్నైలలో ఈ ధరలు 1.10 లక్షలు, 1.22 లక్షలుగా ఉన్నాయి. దేశీయ ఎయిర్‌లైన్సు అంతర్జాతీయ రూట్లలో ఉన్న సంస్థలు కిలోలీటరుధరలు 1081.95 డాలర్లు ఢిల్లీలోను, 1120.56 డాలర్లు కోల్‌కత్తాలోను, 1080.51 ధరలు ముంబయిలోను, 1077.68 డాలర్లు ముంబయిలోను విక్రయిస్తున్నారు.



# భారత్‌లో అఫ్ఘాన్ దౌత్యకార్యాలయం మూసివేత

## కేర్‌టేకర్ హోదాలో భారత్ పర్యవేక్షణ

**న్యూఢిల్లీ,అక్టోబరు 1:** భారత్‌లో ఏర్పాటుచేసిన ఆఫ్ఘనిస్తాన్ దౌత్యకార్యాలయం కార్యకలాపాలను సస్పెండ్ చేసింది. సిబ్బంది, వనరుల కొరతతో పాటు దేశ ప్రయోజనాలను తీర్చలేకపోతున్నదని తాలిబన్‌ప్రభుత్వం భారత దౌత్యకార్యాలయాన్ని సస్పెండ్‌చేస్తున్నట్లుప్రకటించింది. దీనితో రెండేళ్లుగా మూతపడిన ఈ కార్యాలయాన్ని కేర్‌టేకర్ హోదాలో భారత్ పర్యవేక్షిస్తోంది. ఆఫ్ఘనిస్తాన్‌లో ఎన్నికైన ప్రజాప్రభుత్వాన్ని కూలదోసి తాలిబన్ అధికార పగ్గాలుచేపట్టినప్పటినుంచి ఈ రాయబార కార్యాలయం మూతపడింది. భారత్ తాలిబన్‌ప్రభుత్వాన్ని గుర్తించడంలేదని ప్రకటించినప్పటి నుంచి ఈ ఎంబసీ మూతపడింది. ఆనాటి ఆఫ్ఘన్ అధ్యక్షుడు అష్రాఫ్‌ఘనీ ఆధ్వర్యంలో నియమించిన దౌత్యవేత్త, సిబ్బంది కార్యకలాపాలను కొనసాగించారు. అయితే ఘనీ 2021లోనే కాబూల్‌నుంచి విదేశాలకు వెళ్లిపోయారు. ఈ ఏడాది తొలినాళ్లలో ఎంబసీ అధికార కుస్తీలో సవాళ్లు ఎదుర్కొన్నది. తాలిబన్‌లు నియమించిన ఛార్జ్ డ అఫైరీస్‌నియామకంలో వివాదం నెలకొంది. అప్పటివరకూ ఉన్న మముంద్‌జే స్థానంలో తాత్కాలిక వ్యక్తిని నియమించారు. ఈవివాదం రాజుకోవడంతో ఎంబసీ తర్వాత ఎలాంటి నాయకత్వ మార్పులు లేవని ప్రకటన విడుదలచేసింది. 2020నుంచి వాణిజ్య కౌన్సిలర్‌గా ఖాదిర్‌షా కొనసాగిన తర్వాతనుంచి బయలుదేరింది. ఆతర్వాత భారత విదేశాంగశాఖకు లిఃతపూర్వకంగా తాలిబన్ ప్రభుత్వం ఖాదిర్‌షాను దౌత్యవేత్తగా నియమించిందని లేఖరాసింది. భారత్‌నుంచి తగినంత మద్దతు లభించడంలేదని దీనివల్ల మరింతగా సేవలందించలేకపోతున్నా మని తెలిపింది.

# తుర్కియే పార్లమెంటువద్ద ఆత్మాహుతి దాడి

## ఇద్దరు అధికారులకు గాయాలు

**అంకారా, అక్టోబరు 1:** తుర్కియే రాజధాని అంకారాలో పార్లమెంటు భవనం సమీపంలో పేలుళ్లు సంభవించాయి. ఇద్దరు దుండగులు ఒక వాణిజ్యవాహనంలో ఉదయం 9.30 గంటలప్రాంతంలో అక్కడకు వచ్చారని, అంతర్గత వ్యవహారాల మంత్రిత్వశాఖ జనరల్ డైరైరేట్‌సెక్యూరిటీప్రవేశద్వారం వద్దకు చేరుకున్నారని, అక్కడే బాంబు దాడికిపాల్పడినట్లు ప్రభుత్వం ప్రకటన విడుదలచేసింది. ఇద్దరిలో ఒకరు తనను తాను పేల్చేసుకున్నాడని, ఆ తర్వాత రెండో ఉగ్రవాదిని మాత్రం కాల్చివేసినట్లు మంత్రిత్వశాఖ సోషల్‌మీడియాలో పేర్కొంది. ఈ దాడుల్లో ఇద్దరు అధికారులకు స్వల్పగా యాలయ్యాయి. ఈ భవనంలోనే అనేక మంత్రిత్వశాఖలు కూడా ఉన్నాయి. టర్కీ పార్లమెంట్‌కూడా ఈ కాంప్లెక్స్‌లోనే నడుస్తుంది. ఆదివారం ఈ భవనాన్ని ప్రారంభించాల్సి ఉంది. టర్కీ అధ్యక్షుడు రెసిప్ తయ్యిప్ ఎర్డొగాన్‌ప్రసంగం తర్వాత ఈ కాంప్లెక్స్‌ను తెరుస్తారు. ఉగ్రవాదాన్ని, ఉగ్రవాదులను ఎన్నటికీ ఉపేక్షించబోమని తుర్కియే అధ్యక్షుడు ఎర్డొగాన్ హెచ్చరించారు. పేలుడు జరిగిన ప్రాంతాన్ని అంతర్గత వ్యవహారాల మంత్రి యెర్లిఇకాయా సందర్శించారు. గాయపడిన అధికారులను అంకారా వర్సిటీ వైద్య బోధనాసుపత్రిలో చికిత్సకు చేర్పించినట్లు తెలిపారు. తుర్కియే పార్లమెంటు వద్ద జరిగినపేలుళ్లు నిస్సందేహంగా ఉగ్రవాదుల పనేనని పాక్ తాత్కాలికప్రధానిఅన్వరుల్ హక్ కాకకర్ పేర్కొన్నారు. ఈ దాడిపట్ల సౌదీ ప్రభుత్వం కూడా స్పందించింది. తుర్కియేకు తమ సంపూర్ణమద్దతు అందిస్తామని, ఉగ్రనిర్మూలనలో తోడుగా ఉంటామని ప్రకటించింది. పేలుడు జరిగిన కొన్ని గంటల తర్వాత తుర్కియే పార్లమెంటు సమావేశాలు యధావిధిగాప్రారంభం అయ్యాయి.



# దేశంలో కరోనా తాజా కేసులు - 56 మరొకరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్1:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 56 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,98,838కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,66,366మంది కోలుకోగా 440మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందు తున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,032కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,601కి చేరాయి.



సిపిఐ సమావేశంలో మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి

## చట్టసభల్లో వామపక్షాలు లేకపోతే పేదలకు అన్యాయం

సిపిఐ జాతీయ కార్యవర్గసభ్యుడు చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** పేద బడుగుబలహీనవర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని సిపిఐ జాతీయకార్యవర్గసభ్యులు చాడ వెంకటరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.హుస్నాబాద్ డివిజన్‌లోని అక్కన్నపేట మండలం గౌరవెల్లిలో సిపిఐ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ నిరంతరం పేదలకోసం పోరాటాలు చేస్తూ ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తున్న కమ్యూనిస్టులను సభలకు పంపాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉద్ఘాటించారు.పదవులు అనేవి ప్రజలకోసమేనని వారి కోసం ఎంత మాత్రం కదాని అన్నారు.ఈ కరువు ప్రాంతంలో జలవనరుల కోసం శ్రమించి పోరు చేసిన కమ్యూనిస్టులను కాదని నేటి పాలకులు జవసత్వ తామే చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. మతోన్మాద ముసుగులో దేశాన్ని పాలిస్తున్న బిజెపి తీరువల్ల దేశానికి ఎంతో ప్రమాదకరమని దుయ్యబట్టారు.బిజెపిని నిలువరించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు.

### చందర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి..

# రామగుండంను దత్తత తీసుకుంటా

● గోదావరిఖని బహిరంగ సభలో మంత్రి కెటిఆర్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కోరుకంటి చందర్‌ను అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపిస్తే రామగుండం నియోజక వర్గంను దత్తత తీసుకొని మరింత అభివృద్ధి చేస్తానని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, పురపాలక శాఖ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కెటిఆర్) ప్రకటించారు. తెలంగాణ ప్రాంతంలో సింగరేణి కోల్‌బెల్ట్ ఏరియాను వెలిసిన రామగుండం నియోజక వర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన దశాబ్ది ప్రగతి సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో సంక్షేమ కార్యక్రమాలు జాతీయ స్థాయిలో ముందు వరుసలో ఉన్నాయని, ఈ విషయాన్ని అనేకమంది రాజనీతి తత్వవేత్తలు, ఆర్థిక వేత్తలు ఈ విషయాన్ని అంగీకరించినట్లు ఆయన గుర్తు చేశారు. రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి దశలో నడుస్తున్న క్రమంలో మరో రాజకీయపార్టీకి కాని, మరో నాయకుని గురించి కాని ఆలోచించాల్సిన అవసరం ప్రజలకు లేదని ఆయన తెలిపారు. గడచిన పది సంవత్సరాల కాలంలో అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందిందని ఆయన ఉదహరించారు.

**కెసిఆర్ అంటే నమ్మకం-మోడీ అంటే అమ్మకం**

తెలంగాణ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అంటే నమ్మకమని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అంటే అమ్మకమని, ప్రజలు ప్రముఖులు వ్యాఖ్యానిస్తున్నారని మంత్రి కెటిఆర్ అన్నారు. తెలంగాణ ఏర్పాటు జరిగిన తరువాత బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక సింగరేణి దశ తిరిగిందని ఆయన తెలిపారు. సింగరేణి సంస్థలో రాష్ట్రం వచ్చినరోజు 14వేల కోట్ల రూపాయలున్న టర్నోవర్ నేడు 38వేల కోట్లకు చేరిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాడు సింగరేణి కార్మికులకు లాభాల వాటా 18శాతం ఉంటే ఈ రోజు 32శాతానికి అత్యధికంగా పెంచిన కార్మిక పక్షపాతి ముఖ్యమంత్రి కెసిఆర్ గొప్పతనాన్ని వివరించారు.రామగుండం ఎరువుల కర్మాగారం జాతికి అంకితం చేసేందుకు ప్రధాని నరేంద్ర మోడీ ఆనాడు సింగరేణి సంస్థను ప్రైవేటీకరణ చేయని ఇచ్చిన మాటను తప్పారని తెలిపారు. రామగుండం సభలో మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఇచ్చిన మాటను తప్పి, కేవలం రెండు, మూడు నెలల్లోనే సింగరేణి సంస్థకు 4 బొగ్గు బ్లాకులను బహిరంగ వేలానికి ప్రైవేటీకరణకు బహిరంగ వేలం పెట్టారని నరేంద్ర మోడీ విధానాన్ని తెలిపారు. ప్రజల్లో కెసిఆర్ అంటే నమ్మకం, నరేంద్ర మోడీ అంటే అమ్మకమని వాస్తవికత కనబడుతుందని ప్రజలు విశ్వసించే విధంగా ఆయన ఉపన్యసించారు. ఆరు గ్యారెంటీలు అమలు కాని రెండైతే పక్కా వస్తాయి... రాష్ట్రంలో కొల్లగొట్టి అధికారం పొందడం కోసం కాంగ్రెస్ పార్టీ అనేక అబద్ధాలతో కూడిన వాగ్ధానాలు, వారెంటీలు, గ్యారెంటీలు ప్రకటిస్తుందని, కాంగ్రెస్ గ్యారెంటీలను ఆయన ఎద్దేవ చేశారు. ఆరు గ్యారెంటీలను చెబుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం ఉన్న 24గంటల ఉచిత కరెంట్ బంద్ చేసి, కేవలం మూడు గంటలు ఇవ్వేది గ్యారెంటీగా అమలు పరుస్తుందని, ఒకానొక దశలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడే ఒక సభలో స్పష్టం చేశారని ఆయన తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఐదు సంవత్సరాల కాలంలో ఐదారుగురు సిఎంలు కొత్త కొత్త వారు వస్తారని ఆయన కాంగ్రెస్ విధానాలను అపహాస్యం చేశారు. ప్రజలు ఇప్పటికైనా విజ్ఞతతో ఆలోచించి మరో రాజకీయ పార్టీ జోలికి పోకుండా, మరో నాయకున్ని ఆలోచించకుండా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను, ఎంపీలను గెలిపించి, రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని వేదికగా కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు బి.వెంకటేష్ నేతకాని, చెన్నూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బాల్క సుమన్, మరో ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ భాను ప్రసాద్ రావు, ఎమ్మెల్సీలు నారదాసు లక్ష్మణ్, ఎల్.రమణ, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ తదితరులు పాల్గొన్నారు.



ఆదివారం గోదావరిఖని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన దశాబ్ది ప్రగతి సభలో ప్రసంగిస్తున్న మంత్రి కెటిఆర్

## కోర్టు తీర్పు మేరకు అప్‌గ్రేడ్ పండిట్ పోస్టులకు పదోన్నతులు ఇవ్వాలి

మిగిలిన వారిని స్కూల్ అసిస్టెంట్లుగా అప్‌గ్రేడ్ చేయాలి

ప్రభుత్వానికి టిఎస్‌యుటిఎఫ్ డిమాండ్

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** కోర్టుతీర్పుకు అనుగుణంగా అప్‌గ్రేడెడ్ పండిట్, పీఈటీ పోస్టులకు వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలని టీఎస్ యూటీఎఫ్ డిమాండ్ చేసింది. పదోన్నతులు పొందగా మిగిలిన పండితులను, పీఈటీలను స్కూల్ అసిస్టెంట్స్‌గా అప్‌గ్రేడ్ చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి డిమాండ్ చేశారు. జీవో నంబర్ 15 ద్వారా స్కూల్ అసిస్టెంట్స్‌గా అప్‌గ్రేడ్ చేసిన 10479 భాషాపండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులకు హైకోర్టు తీర్పు ప్రకారం ప్రస్తుత షెడ్యూల్‌లోనే ప్రమోషన్లు కల్పించాలని.. అప్‌గ్రేడ్ అయిన పోస్టుల్లో పదోన్నతి రాకుండా మిగిలిపోయిన భాషాపండితులకు, పీఈటీలకు సమాన సంఖ్యలో ఎస్‌జీటీ పోస్టులను స్కూల్ అసిస్టెంట్ లాంగ్వేజెస్, స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌గా అప్‌గ్రేడ్ చేసి సవరించిన సర్వీసు నిబంధనల జీవోలు నంబర్ 2, 3 ల ప్రకారం భాషాపండితులకు, జీవో నంబర్ 9, 10 ల ప్రకా రం పీఈటీలకు పదోన్నతులు కల్పించాలని యూటీఎఫ్ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



ధర్నాలో నినాదాలు చేస్తున్న డీఎస్సీ 2008 అభ్యర్థులు

## సీఎం కెసిఆర్ ఇచ్చిన హామీని అమలు చేయాలి

డిఎస్సీ 2008 బిఎడ్ మెరిట్ కాండిడేట్స్ అసోసియేషన్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), అక్టోబరు 1, ప్రభాతవార్త:** డీఎస్సీ 2008 అభ్యర్థులకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని తక్షణమే అమలుచేయాలని డీఎస్సీ 2008 బిఈడీ మెరిట్ కాండిడేట్స్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో డీఎస్సీ 2008 అభ్యర్థుల సత్యాగ్రహ దీక్ష పేరుతో ధర్నా చేపట్టారు. ఈ ధర్నానుద్దేసించి అసోసియేషన్ అధ్యక్షులు పి.ఉమామహేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డీఎస్సీ 2008 సెకండ్‌గ్రేడ్ టీచర్స్ నోటిఫికేషన్ ప్రకారం సెలక్ట్ అయ్యి ఉద్యోగం రాక ఎదురు చూస్తున్న అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో మాకు అండగా ఉంటామని చెప్పిన అధికార పార్టీ నాయకులు రాష్ట్రం ఏర్పడిన తరువాత మా సమస్యను పట్టించు కోకపోవటం అన్యాయమని వాపోయారు. మన పక్క రాష్ట్రం అయిన ఏపీలో డీఎస్సీ 2008 అభ్యర్థులకు ఎంటీఎస్ విధానంలో 2021లో సెకండ గ్రేడ్ టీచర్ ఉద్యోగాలు కల్పించినప్పటికీ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే డీఎస్సీ 2008 అభ్యర్థులకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన కేసీఆర్ మాత్రం నేటికీ హామీని అమలుచేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వయసు మీరిపోతూ, ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఉద్యోగాలు వస్తాయని ఆశతో ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న మాకు న్యాయం ఎప్పుడు చేస్తారని ప్రశ్నించారు. డీఎస్సీ 2008 ఎస్‌జీటీలో నష్టపోయిన బిఈడీ మెరిట్ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వాలని హైకోర్టు, సుప్రీంకోర్టులు సైతం తీర్పులు ఇవ్వటం జరిగిందని గుర్తు చేశారు. దీక్షా కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు సంగ మేశ్వర్, నాయకులు విజయలక్ష్మి, కే.బాలస్వామి, మురళి, రమేష్, జయప్రకాష్, శ్రీనివాస్, నరేష్, చంద్రశేఖర్, బాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో ఒపిఎస్ అమలు చేయాల్సిందే!

**పెన్షన్ నిధి ఇవ్వకపోవడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం**

**ఎన్ఎంఒపిఎస్ఇయు సెక్రటరీ జనరల్ స్థితప్రజ్ఞ**

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** తెలంగాణ దేశంలో పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను అమలు చేయాలని నేషనల్ మూవ్‌మెంట్ ఫర్ ఓల్డ్‌పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేసింది. దేశ వ్యాప్తంగా ఓపీఎస్‌నే అమలు చేయాలని డిమాండ్ యూనియన్ అధ్వర్యంలో ఆదివారం దేశ రాజధాని న్యఢిల్లీలోని రాంలీల మైదానంలో భారీ బహిరంగ సభను నిర్వహించింది. ఈ బహిరంగ సభలో యూనియన్ నేషనల్ సెక్రటరీ జనరల్ స్థితప్రజ్ఞ మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాలు కూడా ఓపీఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే సీపీఎస్‌ను రద్దు చేసిన రాష్ట్రాలకు పెన్షన్ నిధిని ఇవ్వకుండా నిలుపుదల చేయడం సమాఖ్యస్ఫూర్తికి విరుద్ధమని మండిపడ్డారు. కొత్త పెన్షన్ విధానం అనేది ఇటు ఉద్యోగ, ఉపాధ్యాయులకు, రాష్ట్ర, దేశ ప్రయోజనాలకు కాకుండా కేవలం కార్పొరేట్ల సొమ్ము నింపడానికి ఈ విధానం ఉందని, ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా ఉద్యోగుల సొమ్ము రూ. 9 లక్షల కోట్లు షేర్ మార్కెట్‌లో ఉందన్నారు. ఇటీవల సీపీఎస్ వల్ల పదవీ విరమణ పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయులు అజకారులు కేవలం నెలకు రూ. 1200, రూ. 1800 పెన్షన్ పొందుతున్నారన్నారు. వారికి దీనితో జీవనోపాధి లేక తమ సామాజిక భద్రతను కోల్పోతున్నారని స్థితప్రజ్ఞ ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల దేశాన్ని రక్షించడానికి అత్యున్నత త్యాగం చేసిన పారామిలటరీ బలగాలకు కూడా పాత పెన్షన్ విధానాన్ని నిరాకరించడం దుర్భరనీయమని అన్నారు. కేంద్రప్రభుత్వం 30 నుంచి 40 సంవత్సరాలపాటు ప్రభు త్వానికి సేవలు అందించిన ఉద్యోగులకు పెన్షన్‌ను ఇవ్వడం మరచి దానిని ఉద్యోగులపై నెట్టివేసి వారి భద్రతను అనిశ్చితితో కూడిన షేర్ మార్కెట్‌లోని నెట్టివేయడం బాధాకరమన్నారు. ఏ రాష్ట్రం అయితే పీఎఫ్‌ఆర్‌డీఏ నుంచి ఎగ్జిట్ అవ్వాలనుకుంటుందో వాటికి ఆ అవకాశాన్ని ఇచ్చి రాష్ట్రాల స్వేచ్ఛను కాపాడుతూ సమాఖ్య స్ఫూర్తిని కొనసాగించాలని .. సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగించవద్దని స్థితప్రజ్ఞ కేంద్రాన్ని డిమాండ్ చేశారు.

## కాకతీయ యూనివర్సిటీకి న్యాక్ అక్రెడిటేషన్

ఎ-ప్లస్ గ్రేడ్ సాధించినందుకు

విసికి అధ్యాపక సంఘం అభినందనలు

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం తరువాత పేరున్న యూనివర్సిటీ అంటే వెంటనే గుర్తొచ్చేది కాకతీయ యూనివర్సిటీ. అటువంటి కాకతీయ యూనివర్సిటీకి గతంలో ఉన్న న్యాక్ అక్రిడేషన్ ముగిసింది. న్యాక్ అక్రిడేషన్ కోసం యూనివర్సిటీ ఉపకులపతిగా ప్రొఫెసర్ టి రమేష్ బాధ్యతలు చేపట్టిన అనంతరం తీసుకున్న చర్యల మూలంగా న్యాక్ అక్రిడేషన్‌ను తిరిగి సంపాదించింది. యూనివర్సిటీకి న్యాక్ ఏ ప్లస్ గ్రేడ్ అక్రిడేషన్ వచ్చిన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ కళాశాలల అధ్యాపక సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ గోపి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె సురేందర్‌రెడ్డి అభినందించారు. రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల కన్నా ఉన్నతమైన గ్రేడ్ సాధించడం పట్ల వీసీ ప్రొఫెసర్ రమేష్ సేవలను వారు కొనియాడారు. ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో యూనివర్సిటీకి నిధులు తీసుకురావడం యూనివర్సిటీలో పనిచేస్తున్న సిబ్బందికి మొదటి రోజునే వేతనాలు ఇవ్వడంతోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో పనిచేస్తున్న అర్హులైన అధ్యాపకులకు అందరికీ పీహెచ్‌డీ గైడ్‌షిప్ ఇవ్వాలని వీసీని కోరారు. అర్హులైన విద్యార్థులకు పెద్దఎత్తున పీహెచ్‌డీ అడ్మిషన్లు ఇవ్వడం పట్ల అసోసియేషన్ నేతలు అభినందనలు తెలిపారు.

## జిఒ 142ను రద్దు చేయాలి

మంత్రి ఎర్రబెల్లికి వైద్యులు, సిబ్బంది విజ్ఞప్తి

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వైద్య, ఆరోగ్య శాఖలోని జీవో 142ను రద్దు చేయాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావుకి వైద్యు లు, పారామెడికల్ సిబ్బంది జీవో 142 రద్దు కమిటీ అధ్వర్యంలో విజ్ఞప్తి చేశారు. జీవో 142 వైద్య, ఆరోగ్య శాఖలోని ఉద్యోగులకు, రాష్ట్ర ప్రజలకు మొతనంగా వైద్య, ఆరోగ్య రంగానికి గొడ్డలిపెట్టుగా ఉందని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. మానవ వనరుల హేతుబద్ధీకరణ అనేది జనాభా ప్రాతిపదికన ప్రజలకు మెరుగైన వైద్య, ఆరోగ్య సేవలు అందించడం కోసం చేయాలని కోరారు. జీవోలో 123 ఇన్‌స్టిట్యూట్లను శాశ్వతంగా మూసివేసి 4318 పోస్టులను రద్దు చేస్తున్నట్టు పేర్కొన్నారు. జనాభా ప్రాతిపదికన పోస్టులు పెరగాలి తప్ప.. తగ్గించడం చాలా అన్యాయమని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కాబట్టి వెంటనే జీవో 142ను రద్దుచేసేలా చూడాలని కోరారు. వైద్య, ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న వారికి న్యాయం జరిగేలా చూస్తానని మంత్రి హామీ ఇచ్చినట్టు సంఘం నాయకులు తెలిపారు.

# రాజ్యాంగ పదవుల్లోని వారు పరిధి దాటుతున్నారు!

**ఇది సమాజ స్ఫూర్తికి విరుద్ధం**

**సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు**

**హైదరాబాద్ (చిక్కడపల్లి), అక్టోబరు 1, ప్రభాతవార్త:** నేడు దేశంలో రాజ్యాంగ పదవుల్లో ఉన్న వారంతా పరిధి దాటి వ్యవహరిస్తున్నారని, ఇది మంచి సంప్రదాయం కాదని, రాజ్యాంగానికి లోబడి ఎవరిపరిధిలో వారు పనిచేస్తే ప్రజాస్వామ్యం సురక్షితంగా ఉండే అవకాశం ఉంటుందని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు అభిప్రాయపడ్డారు. ఆల్ ఇండియా లాయన్స్ యూనియన్(ఎఐఎల్‌యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 'రాజ్యాంగ పరిరక్షణ-రాజ్యాంగంపై ప్రజల్లో అవగాహన' అంశంపై జాతీయ సెమినార్ కొల్లి సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన జస్టిస్ లావు నాగేశ్వరరావు రాజ్యాంగం ప్రాథమిక నిర్మాణాలను పునః పరిశీలించే అంశంపై ఆయన మాట్లాడారు. అంతకుముందు ఐలు రూపొందించిన 'రాజ్యాంగం-ప్రజలు' పేరుతో రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం జస్టిస్ లావు నాగేశ్వరరావు ప్రసంగించారు. రాజ్యాంగ పదవుల్లో ఉండే ప్రధానమంత్రి, గవర్నర్, ముఖ్యమంత్రులు, స్పీకర్‌లను ఉద్దేశించిపై విధంగా స్పందించారు. పార్లమెంట్, జ్యుడీషరీ, ఎగ్జిక్యూటివ్ రంగాల్లో ఒకరిపై ఒకరి పెత్తనం నేటికి కొనసాగుతూనే ఉందని అన్నారు.
పార్లమెంట్, జ్యుడిషరీకి మద్య 1973 నుంచి వివాదం కొనసా గుతూనే ఉందని, ఈ సందర్భంగా ప్రధానమంత్రి ఇందిరాగాంధీకి అలహాబాద్ హైకోర్టు వ్యతిరేకంగా ఇచ్చిన తీర్పును ఆయన ఉదహరిస్తూ, కేశవనంద భారతి కేసులోని అంశాలను ఉటంకించారు. ప్రాథమిక హక్కులను ఉల్లంఘించే విధంగా ఎలాంటి రాజ్యాంగ సవరణను తీసుకువచ్చే హక్కు పార్ల మెంట్‌కు లేదనే అంశాన్ని ప్రస్తావించారు. ఇజ్రాయెల్ తరహాలో పార్లమెంట్‌కు, న్యాయ వ్యవస్థకు పనిలేదు అనే అంశాలపై కేంద్ర ప్రభుత్వం తీర్మానం చేసుకుంటే కనుక న్యాయవాదులకు న్యాయవ్యవస్థను, రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. రాజ్యాంగాన్ని విధ్వంసం చేసే హక్కు పార్లమెంట్‌కు లేదని, న్యాయవాదులందరు రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులపై అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రాథమిక హక్కులు, నిర్దేశిక సూత్రాలు రెండు సమతుల్యంగా ఉన్నప్పుడే రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే అవకాశం బలంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఒడిశా హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎస్.మురళీధర్ మాట్లాడుతూ డెబ్బై సంవత్సరాల్లో లౌకిక వ్యవస్థ గురించి రాజ్యాంగం, న్యాయవ్యవస్థలకు సంబంధించిన అంశాలపై ప్రసంగించారు. ఏడు దశాబ్దాల సెక్యులరిజం-న్యాయపరమైన అంశాలపై ఒడిశా హైకోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎస్.మురళీధర్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రిసెప్షన్ కమిటీ కె.పార్థ సారథి, గౌరవ అధ్యక్షుడు జి.విద్యాసాగర్, న్యాయవాది ఎం.వి. దుర్గాప్రసాద్, ఐలు మహిళా కమిటీ కన్వీనర్, న్యాయవాది సిహెచ్.శైలజ, ఎన్.వెంకటేశ్, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఎఐఎల్‌యు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 'రాజ్యాంగం-ప్రజలు' పేరుతో రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు, చిత్రంలో కొల్లి సత్యనారాయణ, కె.పార్థసారథి



సమావేశంలో మాట్లాడుతున్న చక్రహరి రామరాజు

## రేపు 1969 ఉద్యమకారుల 'మహా ధర్నా'

ప్రతిపక్ష పార్టీలను ఆహ్వానించిన సంఘం నేతలు

**హైదరాబాద్ (సైఫాబాద్), అక్టోబరు 1, ప్రభాతవార్త:** 1969 తెలంగాణ రాష్ట్ర ఉద్య మకారుల సంఘం రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేసింది. నాటి తెలంగాణ ఉద్యమంలో పోలీసుల కాల్పుల్లో మృతి చెందిన 369 మంది కుటుంబ సభ్యులనుగాని, ఉద్యమకారులు, లాఠీ దెబ్బలకు గురైనవారు, జైలు పాలై వారు, మలిదశ తెలంగాణ ఉద్యమంలో కూడా పాల్గొన్న వీరిని సిఎం కెసిఆర్, రాష్ట్రమంత్రి కెటిఆర్ పట్టించుకున్న పాపానా లేదని తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో ఉద్యమ కారులతో కనీసం మాట్లాడకుండా, వారి డిమాండ్లను పట్టించుకోకుండా ఉన్నందుకు నిరసనగా ఈ నెల 3వ తేదీన ఇందిరాపార్కు వద్ద 'మహా ధర్నా' నిర్వహిస్తున్నామని సంఘం తెలిపింది. ఈ మేరకు ఆదివారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చక్రహరి రామరాజు, సీనియర్ ఉపాధ్యక్షులు వనం చంద్రమౌళి, కె.మోహన్‌రావు, రచ్చా సుభద్రారెడ్డి తదితరులు మాట్లాడుతూ ఈ మహా ధర్నాలో పాల్గొనాలని ప్రతిపక్ష పార్టీలన్నింటిని ఆహ్వానించడం జరిగిందన్నారు. 1969 తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులను తెలంగాణ సమర యోధులుగా గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, గౌరవ ప్రదమైన పెన్షన్ సౌకర్యం కల్పించాలని, చాలా మంది ఉద్యమకారులు చనిపోయినారని, 70 సంవత్సరాలు పైబడిన వారు వివిధ అనార్యోగాలతో బాధపడుతున్నందున వారికి ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో ఉచిత వైద్య సౌకర్యం కల్పించాలని, ఉచితంగా బస్ సౌకర్యం, గృహ వసతి కల్పించాలని వారు డిమాండ్ చేశారు. పై డిమాండ్లపై ఏ రాజకీయ పార్టీ అయితే స్పందించి తమ, తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో రూపొందించిన పార్టీకే మద్దతు ఇస్తామని వారు స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు 250 గజాల స్థలం కేటాయిస్తామన్నందుకు వారు హర్షం వ్యక్తం చేశారు. తమ డిమాండ్లపై బిఆర్ఎస్ పార్టీ స్పందించ లేనందున వచ్చే ఎన్నికల్లో ఇంటింటికి తిరిగి ప్రచారం చేసి ఓడిస్తామని వారు హెచ్చరించారు.

# సూర్యాపేటలో 'విప్రహిత' ప్రారంభం



**బ్రాహ్మణ సంక్షేమంలో దేశానికే తెలంగాణ ఆదర్శం**

**మంత్రులు ఇంద్రకరణ్, జగదీశ్వర్‌రెడ్డి**

**ప్రభాతవార్త, సూర్యాపేట :** బ్రాహ్మణులు, రైతుల కష్టాలను గుర్తించిన నేత ముఖ్యమంత్రి కేసిఆర్ అని, ఆధ్యాత్మికను నిలబెట్టిన ఘనత బ్రాహ్మణ సమాజానిదేనని ఆకలిని, దారిద్ర్యాలను పారద్రోలిన విధానమే కేసిఆర్ పరిపాలన దక్షతకు నిదర్శనమని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. సూర్యాపేటలోని దురాజ్‌పల్లి వద్ద రూ.2.50కోట్లుతో నిర్మించిన విప్రహిత బ్రాహ్మణ సదన్‌ను ఆదివారం ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడారు. బ్రాహ్మణ సమాజ సంక్షేమాన్ని కాంక్షిస్తూ వారి కోసం ఒక కేంద్రం ఏర్పాటు చేసుకోవడం దేశంలోనే గోపనపల్లి తరువాత సూర్యాపేటకు దక్కిందన్నారు. బ్రాహ్మణ సంక్షేమంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. కులానికి పెద్దవారైనా బ్రాహ్మణుల్లో ఎంతో మంది పేదలున్నారని అన్నారు. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ఏర్పాటు చేసి రూ.100కోట్ల నిధులను ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఈ నిధులతో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. పేద, బ్రాహ్మణ కళ్యాణాలకు ఉచితంగా ఇచ్చే వేదికగా ఈ భవనం ఉపయోగపడుతుందన్నారు. అధ్యాత్మికతను నిలబెట్టిన ఘనత బ్రాహ్మణ సమాజానిదేనని అన్నారు. సమాజమే మంచి పద్ధతుల్లో నడవాలంటే ఆధ్యాత్మికత అవసరమన్నారు. తలసరి ఆదాయం విద్యుత్ వినియోగాలలో దేశంలో తెలంగాణ నెంబర్ 1 అన్నారు. ఈ భవన నిర్మాణానికి ఎకరం భూమిని డా.రామయ్య కుటుంబసభ్యులు విరాళంగా అందజేసి ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఆయన కుటుంబసభ్యులకు నియోజకవర్గ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో ఆలయాలకు పూర్వవైభవం వచ్చిందని వారన్నారు. అర్చక ఉద్యోగులకు అత్యుత్తమమైన వేతనం ఇస్తున్నట్లు తెలిపారు. రూ.1400 కోట్లు వెచ్చించి యాదాద్రా దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌దేనని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి బ్రాహ్మణులు అండగా నిలబడాలని అన్నారు. ఈ కార్య క్రమంలో రాజ్యసభ సభ్యుడు పదవుల లింగయ్యాయాదవ్, బ్రాహ్మణ పరిషత్ చైర్మన్ కే.వీ.రమణాచారి, సభ్యులు సముద్రాల వేణుగోపాలాచారి, బ్రాహ్మణపరిషత్ వైస్ చైర్మన్ జ్వాలా నర్సింహారావు, కలెక్టర్ ఎస్.వెంకటరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**వెంకటేశ్వరస్వామి ఆలయానికి మహర్దశ**

సూర్యాపేట జిల్లా కేంద్రంలో అత్యంత ప్రాశస్త్యం కలిగిన శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయానికి మహర్ధశ కలగనుంది. రూ.12కోట్లు అంచనా వ్యయంతో ఆలయ అభివృద్ధి విస్తరణ పనులకు విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి అంకురార్పణ చేసిన సంగతి తెలిసిందే. అభివృద్ధి విస్తరణ పనులకు 2021 ఆగష్టు 23న త్రిదండి చిన్నజీయర్‌స్వామితో భూమి పూజ చేయించారు. ఆదివారం మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డిలు వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించి ఆధునీకికరణ పనులన పరిశీలించారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ విస్తరణకు అభివృద్ధి పనులకు రూ.5కోట్ల నిధులు విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ రమణాచారి ప్రకటించారు. ఆలయ అభివృద్ధికి తన వంతుగా రూ.40లక్షలు అందజేస్తున్నట్లు మంత్రి జగదీశ్వర్‌రెడ్డి ప్రకటించారు. బ్రాహ్మణులు హర్షం వ్యక్తం చేశారు.

# వెనక్కి తగ్గనంటున్న బిసి నేతలు

హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త: తెలంగాణ శాసనసభకు త్వరలో జరుగబోయే ఎన్నికలో పోటీ చేసేందుకు సమరోత్సాహం ప్రదర్శిస్తున్న కాంగ్రెస్ పార్టీకి చెందిన వెనుకబడిన తరగతుల నాయకులు జాతీయ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ చీదరించుకున్నా వెనక్కి తగ్గడంలేదు. అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ యువరాజు రాహుల్‌గాంధీని కలిసేందుకు గత వారం రోజులుగా దేశరాజధానిలోనే మకాం వేసి విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. హనుమంతరావు, మధుయాష్కీ వంటి బిసి నేతలు మల్లిఖార్జున ఖర్గేను కలిసినారు. హనుమంతరావు ఖర్గేను కలిశారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే ఔత్సాహిక అభ్యర్థుల నుంచి 1006 దరఖాస్తులను స్వీకరించింది. పిఇసి, స్క్రీనింగ్ కమిటీ గత నెలరోజులుగా హైదరాబాద్,ఢిల్లీ కేంద్రంగా ఔత్సాహిక అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలన అభ్యర్థుల ఎంపికకు అనేక సమావేశాలు నిర్వహించారు. కీచులాటతో అర్థాంతరంగా అవి ముగిసిపోయాయి. చివరకు మెరుపు సర్వేక్షన అంటూ వాటి ఫలితాల కోసం ఎదురు చూస్తున్నారు. స్క్రీనింగ్ కమిటీకి అభ్యర్థుల ఎంపిక కత్తిమీద సాముగా మారింది. దీనికి తోడు ఉదయ్‌పూర్ డిక్లరేషన్ పై ప్రేమతో కాకుండా ప్రత్యర్థులను ఇరుకున పెట్టడానికి కాంగ్రెస్ వర్గాలు తెరపైకి తీసుకొచి రాజకీయంగా వీడని చిక్కుముడిని వేసి జఠిలంచేశారు. బిసిలు ఇపుడు ప్రతి పార్లమెంటు నియోజకవర్గం నుంచి రెండు అసెంబ్లీ స్థానాలు కేటాయించాలని తిరుగుబాటు స్వరం వినిపిస్తున్నారు. ఏఐసిసి కార్యదర్శి కెసి వేణుగోపాల్‌తో ఢిల్లీ వెళ్ళిన 50 మంది నాయకులు సమావేశమైనారు. పార్టీ అంతర్గత విషయాలు మీడియా ముందు ఎందుకు తీసుకెళ్ళుతున్నారని బిసి నాయకులపై ఆయన మండిపడ్డారు. మాకు ఎవరికి ఏ నియోజకవర్గం కేటాయించాలో తెలుసని ఇక్కడ అభ్యర్థి గెలుపోటములే ప్రాధన్యత వుంటుందని ఏ డిక్లరేషన్‌లు కాదని, సిట్టింగ్ ఎమ్మెల్యేగా బిసి వుంటే ఆ స్థానం మాత్రమే ఆయనకు ఇస్తామని ఆయన ఖరాఖండిగా చెప్పినట్లు సమాచారం. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడమే పార్టీ లక్ష్యమని కెసి వేణుగోపాల్ అన్నట్లు తెలిసింది. అయితే ఉదయ్‌పూర్ డిక్లరేషన్ అన్వయించుకొని ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో రెండు అసెంబ్లీ నియోజకవర్గాలను కేటాయిస్తారని బిసిలు గంపెడు ఆశతో పోటీకి తయారైనారు. కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గంలోని హుస్నాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్ మాజీ ఎంపి పొన్నంప్రభాకర్, వేములవాడ ఆదిశ్రీనివాస్, కరీంనగర్ నుంచి కొనగాల మహేష్ దఖాస్తు చేసుకున్నారు. పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గంలోని పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మంట్ నఉంచి గంటారాములు,ఈర్లకొమురయ్య, రామగుండం నంచి రాజ్‌ఠాకూర్, ఆదిలాబాద్ పార్లమెంట్ పరధిలోని ఆదిలాబాద్ అసెంబ్లీ సెగ్మంట్ కోసం గండ్ర సుజాత, సిర్పూర్‌కాగజ్ నుంచి రావి శ్రీనివాస్, ముధోల్‌నుంచి ఆనందర్‌రావు పటేల్, నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో ఆర్మూర్‌నుంచి గోర్తా రాజేందర్,శ్రీనివాస్‌రావు, నిజామాబాద్ అర్బన్ నుంచి పిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే ఇరావత్రి అనీల్ కేశవేణులు బరిలోదిగేందుకు దరఖాస్తు చేసుకున్నారు.

మెదక్ పార్లమెంట్ పరిధిలో దుబ్బాక నుంచి కత్తికార్తీకగౌడ్, పటాన్‌చెరువు నుంచి కాటశ్రీనివాసగౌడ్, నర్సపూర్‌నుంచి గాలి అనీల్‌కుమార్ సిద్దపేట నుంచి శ్రీనివాసగౌడ్, పూజల కృష్ణ చొరవ చూపుతున్నారు.జహిరాబాద్ పార్లమెంట్‌లోని బాన్సువాడ అసెంబ్లీ స్థానం నుంచి బాలరాజు, నారాయణఖేడ్‌నుంచి సురేష్‌షట్కర్, మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో మేడ్చల్‌నుంచి తోటకూర జంగయ్య యాదవ్,మల్కాజ్‌గిరి స్థానం నుంచి టికెట్టు ఆశించిన నదందికంటి శ్రీధర్ చివరకు అదిష్ఠానం ఒత్తిడికి మైనంపాటి హనుమంతరావు పోటీకి డ్రాప్ అయినాడు.ఎల్‌బినగర్ మాజీ ఎంపి మధుయాష్కీ, సికిందరాబాద్ పార్లమెంటు పరిధిలో ముషిరాబాద్ నుంచి వర్కింగ్‌ప్రసిడెంట్ అంజన్‌కుమార్ యాదవ్, పిసిసి ఉపాధ్యక్షుడు సంగిశెట్టి జగదీశ్వరరావు, అంబర్‌పేట్ నుంచి ఓబిసి చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్, యువజన కాంగ్రెస్ గ్రేటర్ అధ్యక్షుడు మోతా రోహిత్, లక్ష్మన్‌యాదవ్ టికెట్లు కోరుతున్నారు. చేవెళ్ళ పార్లమెంట్ పరధిలో రాజేంద్రనగర్ నుంచి గౌరీ సతీష్, జ్ఞానేశ్వర్‌ముదిరాజ్, నరేంద్ర ముదిరాజ్, శేరిలింగంపల్లి నుంచి జర్పెటిజైపాల్,రఘునాథ్‌యదవ్, తాండూర్‌నుంచి రమేష్ మహారాజ్, మహబూబ్‌నగర్ పార్లమెంటట్ పరిధిలో నారాయణపేట నుంచి ఎర్రశేఖర్, షాద్‌నగర్‌నుంచి ఈర్లపల్లిశంకర్, అలుగడ్డ ప్రవీణ్‌యాదవ్, దేవరకద్ర నుంచి ప్రదీప్‌కుమార్‌గౌడ్, మక్తల్ నుంచి శ్రీహరి,నాగరాజుగౌడ్ దరఖాస్తుచేసుకున్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో గద్వాల నుంచి సరితా తిరుపతయ్య, మున్నూరు రాజిరెడ్డి, కొల్లాపూర్‌నుంచి కేతూరీ వెంకటేష్,రాములు యాదవ్, నల్లగొండ పార్లమెంట్ పరిధిలో నల్లగొండ నుంచి చెరుకుసుధాకర్, తండు సైదులు గౌడ్, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి మునుగోడు నియోజకవర్గం కోసం పున్న కైలాష్, ఆలేరు నుంచి బీర్ల ఐలయ్య, జనగామా నుంచి పొన్నాల లక్ష్మయ్య, పోటీకోసం దరఖాస్తు చేసుకున్నారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలో వరంగల్ ఈస్ట్ నుంచి కొండా సురేఖ, పరకాల నుంచి అవేలి దామోదర్, మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో నర్సంపేట నుంచి మేకల వీరన్నయాదవ్, ఖమ్మం పార్లమెంట్ నుంచి ఖమ్మం అసెంబ్లీ కోసం గంగదేవుల లోకేశ్, కొత్తగూడెం నుంచి ఎడబెల్లి కృష్ణ, నాగా సతారామయాదవ్, హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలో మలక్‌పేట నియోజకవర్గం కోసం చక్లోకర్ శ్రీనివాస్, గోషామహాల్ నుంచి మెట్టు సాయికుమార్ టికెట్టు కోరుతున్నారు. 34 నియోజకవర్గాలు ఉదయ్‌పూర్ డిక్లరేష్ ప్రకారం కేటాయించే అవకాశం వుండగా దరఖాస్తులు మాత్రం 41 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి బిసిలు పోటికి ఉత్సాహం చూపుతున్నారు. వీరికి తోడు ముస్లిం కాంగ్రెస్ నాయకులు కూడా తమకు పాత బస్తీ మాత్రమే కాదు తెలంగాణ వ్యాప్తంగా టికెట్లు కనీసం ఆరు నుంచి పది వరకు కేటాయించాలని డిమాండ్ చేయడం మొదలు పెట్టారు. కులాల,మతాల పోరాటం కాంగ్రెస్‌ను తెలంగాణ శాసనసభ ఎన్నికలలో ఎటువైపు తీసుకొని పోతుందో అనిశ్చితి హైకమాండ్‌లో కలుగుతుంది. స్వీయ ప్రయోజనం కోసం ప్రత్యర్థిగ్రూపును ఇరుకున పెట్టడానికి బలంగా ఉదయ్‌పూర్ డిక్లరేషన్ వినిపించడంతో ఇపుడు తెలంగాణలో బిసి నాయకులు అభినవ ీఎబింద్రెన్‌వాలేలుగాు మొదటికే మోసం తెచ్చే తీవ్రవాద తిరుగుబాటు అభ్యర్థులై ఖేదం మిగుల్చుతారా అనే సందేహం కాంగ్రెస్ సానుభూతి పరులైన ఓటర్లలో నెలకొంది.

### మేము సైతం అంటూ ముస్లింలు

### కాంగ్రెస్‌కు శిరోవేదన కలిగిస్తున్న ఆశావహులు

## స్విమ్మింగ్‌లో భారత్‌కు రెండు పతకాలు

### మోనోఫిన్‌లో బంగారు పతకాలు సాధించిన తొలి భారతీయురాలు క్వీన్ విక్టోరియా

### అభినందనలు తెలిపిన పలువురు ప్రముఖులు

హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త: యూరప్ ఖండంలోని సెర్బియా దేశ రాజధాని బెల్‌గ్రేడ్‌లో జరిగిన ప్రపంచ ఓపెన్ వాటర్‌పిన్ స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో హైదరాబాద్ నగరం బర్కత్‌పురకు చెందిన గంధం క్విన్ విక్టోరియా (40+వయస్సు) సత్తా చాటారు. ఏకంగా రెండు పతకాలు కైవసం చేసుకున్నారు. 3కిలోమీటర్ల మోనోఫిన్ ఈవెంట్‌లో బంగారు పతకం, 1కిలోమీటర్ల మోనోఫిన్ ఈవెంట్లో సిల్వర్ మెడల్ సాధించి భారతదేశం గర్వపడేలా చేశారు. ఈ పోటీలలో 17 దేశాల వారు పాల్గొనగా భారత్ నుంచి ఏకైక ఛాంపియన్ విక్టోరియా పాల్గొని విజయం సాధించారు. ఈ సందర్భంగా బెల్‌గ్రేడ్ నుంచి క్వీన్ విక్టోరియా మాట్లాడుతూ స్విమ్మింగ్‌లో భారతదేశం తరఫు పాల్గొని బంగారు పతకం సాధించడం గర్వకారణంగా ఉందన్నారు. తాను సాధించిన బంగారు, వెండి పతకాలు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు అంకితం చేస్తున్నానని అన్నారు. కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌లు క్వీన్ విక్టోరియాకు అభినందనలు తెలిపారు.



క్వీన్ విక్టోరియా

## ఆసియన్ గేమ్స్‌లో తెలంగాణ క్రీడాకారుల హవా

### నిఖత్ జరీన్, అగసర నందినికి కాంస్య పతకాలు: సిఎం కెసిఆర్ హర్షం

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 1: చైనాలో కొనసాగుతున్న ఆసియా క్రీడల్లో తెలంగాణ క్రీడాకారులు తమ సత్తా చాటుతున్నారు. బాక్సింగ్, హెప్టాథ్లాన్ క్రీడా విభాగాల్లో తెలంగాణ ఆణిముత్యాలు నిఖత్ జరీన్, అగసర నందిని ఆదివారం జరిగిన ఆసియా క్రీడల్లో కాంస్య పతకాలు సాధించడం పట్ల ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు హర్షం వ్యక్తం చేశారు. ఇద్దరు బిడ్డలు రాష్ట్రం గర్వపడే విజయాలు సాధించారని సిఎం కొనియాడారు. తెలంగాణ గురుకులాలు ఇప్పటికే విద్యారంగంలో దేశానికి ఆదర్శంగా నిలిచిన నేపథ్యంలో ఆసియా క్రీడల్లో సత్తా చాటడం గొప్ప విషయమని సిఎం అన్నారు. రాష్ట్ర క్రీడాకారులు తెలంగాణతో పాటు దేశఖ్యాతిని మరోమారు చాటారని సిఎం కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో తెలంగాణ బిడ్డలు తమ ప్రతిభను ప్రదర్శించి పతకాలు సాధించి తెలంగాణకే కాకుండా దేశానికే వన్నె తేవడం సంతోషంగా ఉందని సిఎం అన్నారు. క్రీడాకారులకు ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని, ఈ ప్రోత్సాహం ఇలాగే కొనసాగుతుందని సిఎం కెసిఆర్ పునరుద్ఘాటించారు.

## నేడే రెండోవిడత 'దళిత బంధు' అమలు

### ప్రారంభించనున్న మంత్రి కెటిఆర్

హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త: దళిత బంధు రెండో విడత అమలుకు తెలంగాణ సర్కార్ సిద్ధమైంది. ఈ నెల 2వ తేదీన మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఈ రెండో విడత దళిత బంధును ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా లబ్దిదారులకు చెక్‌లు పంపిణీ చేయనున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని 162 మంది లబ్దిదారులకు మురుగు నీటి వ్యర్థాల రవాణా వాహనాలను అందించనున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు ముమ్మర ఏర్పాట్లలో తలకమునకలై ఉన్నారు. దళిత బంధుకు వచ్చిన దరఖాస్తులను అధికారుల పరిశీలిస్తున్నారు. ప్రతీ నియోజకవర్గానికి 1,100 మంది చొప్పున లబ్దిదారులను ఎమ్మెలతో కలిసి ఎంపిక చేయాలని కలెక్టర్లకు రాష్ట్ర సర్కార్ ఆదేశించింది. హుజూరాబాద్ మినహా 1,30,000 కుటుంబాలకు దళిత పథకాన్ని అమలు చేయాలనే లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ఇప్పటికే ప్రతీ నియోజకవర్గంలో దళితబంధు కోసం భారీగానే దరఖాస్తులు వచ్చాయి. వాటిపై క్షేత్రస్థాయిలీ పరిశీలన చేపట్టి ఎమ్మెల్యేల ఆమోదంతో అర్హుల జాబితాను ఎస్సీ కార్పొరేషన్‌కు అందించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. మరోపక్క జిల్లాల వారీగా లబ్దిదారుల ఎంపిక ప్రారంభమైనా కొన్ని జిల్లాల్లో దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతోంది. మరికొన్ని జిల్లాల్లోన పూర్తి అయింది. గ్రామాల వారీగా అర్హులైన దళిత కుటుంబాలతో జాబితాకు ఎమ్మెల్యేల ఆమోదం అనంతరం ఆయా కుటుంబాల ఆర్థిక, సామాజిక పరిస్థితిపై క్షేత్రస్థాయి పరిశీలన జరుగుతోంది. ప్రస్తుతానికి రాష్ట్రంలోని 72 నియోజకవర్గాల్లో 50 వేల దరఖాస్తులు పరిశీలన జరుగుతున్నట్లు ఎస్సీ కార్పొరేషన్ అధికారులు చెబుతున్నారు. మిగిలిన నియోజకవర్గాల్లో త్వరలో ప్రారంభం కానుందని అంటున్నారు.

## రైతులకు దన్నుగా పసుపు బోర్డు

### ఎట్టకేలకు నెరవేరిన కల

### ఫలితం లేని సుగంధ ద్రవ్యాల రీజినల్ కార్యాలయం

### దేశంలోనే పసుపు ఉత్పత్తిచేసే పెద్ద రాష్ట్రం తెలంగాణ

హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త: నిజామాబాద్‌లో ఏర్పాటు చేయనున్న పసుపు బోర్డు రైతులకు వెన్నుదన్ను కానుంది. ప్రధానంగా పసుపు బోర్డు నిజామాబాద్ రైతుల ఎన్నో ఏళ్ల కల. ఈ కలను నిజం చేయాలని అక్కడి రైతులు ఎన్నో పోరాటాలు, ఇంకెన్నో నిద్రలేని రాత్రులు గడిపారు. నాయకులు పసుపు బోర్డు అంటూ రైతులను మభ్యపెట్టడం గద్దెనెక్కిన తర్వాత గారడీ చేయడం సర్వసాధారణమైంది. కానీ ఈ సారి కథ మారింది. తెలంగాణకు పసుపు బోర్డు వచ్చింది. తెలంగాణలో నేషనల్ టర్మరిక్ బోర్డును ఏర్పాటు చేయనున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. ఇక దేశంలోనే పసుపును ఉత్పత్తి చేసే అతి పెద్ద రాష్ట్రం తెలంగాణ కావడం విశేషం. అందులో నిజామాబాద్ జిల్లాలో రైతులు ఎక్కువగా పసుపు పంటను పండిస్తారు. ఆసియాలో అత్యధికంగా పసుపు పండేది నిజామాబాద్ జిల్లాలోనే అనేది ఉద్యాన శాఖ అధికారవర్గాలు చెబుతున్నాయి. నిజామాబాద్ జిల్లాలోనే 30 నుండి 35 వేల ఎకరాల్లో పసుపు పంట సాగవుతుంది. ఇక్కడ పండే పసుపునకు ప్రపంచ వ్యాప్తంగా మంచి డిమాండ్ ఉంది. ఈ క్రమంలో పసుపు బోర్డు కోసం తెలంగాణ రైతులు కళ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తున్నారు. కాగా 2019 లోక్‌సభ ఎన్నికల సమయంలో బిజెపి అభ్యర్థి ధర్మపురి అరవింద్ తమను గెలిపిస్తే పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా బాండ్ పేపర్ మీద సంతకం కూడా చేసి మరీ రైతులకు హామీ ఇచ్చారు. నాలుగేళ్లు గడచినా ఆదిశగా అడుగులు పడ లేదు. నిజామాబాద్ ప్రాంతంలో స్పైస్ బోర్డు ప్రాంతీయ కార్యాలయం, ఎక్స్‌టెన్షన్ సెంటర్‌ను ఏర్పాటు కేంద్రం ఏర్పాటు చేసినా, పసుపు బోర్డు డిమాండ్‌పై మాత్రం స్పందించ లేదు. ఏళ్ల గడుస్తున్న హామీని నెరవేర్చకపోవడంతో నిజామాబాద్ తదితర ప్రాంతాల రైతులు ఎన్నోసార్లు రోడెక్కి ఆందోళనలు, నిరసనలు, దీక్షలు చేశారు. ప్రతిపక్షాలు ప్రధానంగా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులతో కలసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగిన పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో పసుపు బోర్డు ఏర్పాటు చేసే ప్రతిపాదనలు లేవని కేంద్ర మంత్రి అనుప్రియా పటేల్ స్పష్టం చేశారు. దీంతో తమకు పసుపు బోర్డు వస్తుందనే ఆశలు రైతుల్లో సన్నగిల్లాయి. ఇక కేంద్ర ప్రభుత్వం 1987లో అన్ని రకాల సుగంధ ద్రవ్యాలకు కలిపి కేరళలోని కొచ్చిలో సుగంధ ద్రవ్యాల బోర్డును ఏర్పాటు ఏర్పాటు చేసింది. దీనికి సంబంధించి 2010లో కేంద్రం కేరళ, తమిళనాడు, సిక్కిం, ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు, తెలంగాణలోని వరంగల్ పట్టణాల్లో సుగంధ ద్రవ్యాల బోర్డు ప్రాంతీయ కార్యాలయాలను ఏర్పాటు చేసింది.



ఈ స్పైసెస్ బోర్డు 52 సుగంధ ద్రవ్యాల కోసం పనిచేస్తుంది. సుగంధ ద్రవ్యాల్లో పసుపు ఒకటిగా ఉంది. అయితే ఆ బోర్డులో పసుపునకు అంతగా ప్రాధాన్యం కల్పించ లేదు. దేశంలో ఉండే పసుపులో సుమారు 70 శాతం నిజామాబాద్‌లోనే పండుతుంది. ఇక్కడ బోర్డును ఏర్పాటు చేసినట్లయితే అది కేవలం పసుపు పంట గూర్చే పనిచేస్తుంది. పసుపు సాగు, నాణ్యమైన ఉత్పత్తులకు అవసరమైన చర్యలు తీసుకోవడం, తెగుళ్ల నివారణ, అంతర్జాతీయ మార్కెట్లకు అనుసంధానంగా పనిచేయడం, తద్వారా రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడం తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని పసుపు బోర్డు పనిచేస్తుంది. అందుకే తమకు ప్రత్యేకించి పసుపు బోర్డు కావాలని తెలంగాణ ప్రధానంగా నిజామాబాద్ ప్రాంత రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎవరూ ఊహించని విధంగా ప్రధానమంత్రి మోదీ తెలంగాణకు పసుపు బోర్డును ప్రకటించారు.

## కొన్ని కూడికలు.. మరికొన్ని తీసివేతలు

### టికెట్ హామీ ఇవ్వనందుకు నిరసనగా మెదక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడి రాజీనామా

### బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కసిరెడ్డి, కల్వకుర్తి వైస్‌జడ్పీ చైర్మన్ కాంగ్రెస్‌వైపు అడుగులు

హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త: తెలంగాణ శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కప్పల తక్కెడగా మారుతున్నది. ఇప్పటికే బిఆర్ఎస్ బిజెపి నుంచి కాంగ్రెస్ పార్టీలో నాయకులు చేరిపోతు న్నారు. బిఆర్ఎస్ నుంచి ఇప్పటికే మల్కాజీగిరి ఎమ్మెల్యే హనుమంతరావు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరడంతోపాటు మల్కాజిగిరి టికెట్టును ఆయనకు, కొడుకుకు మెదక్ టికెట్టును సంపాదించారు.ఈ చర్యకు ప్రతిచర్యగా మెదక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి రాజీనామా చేశారు. కాంగ్రెస్ పార్టీ పటిష్ఠత కోసం పది సంవత్సరాలుగా పనిచేసిన తనలాంటి కార్యకర్తలకు ఈ పార్టీలో స్థానం లేదన్న విషయం అర్థమైందని రాజీనామాలేఖలో పేర్కొన్నారు. కేవలం డబ్బుల సంచులే ప్రాతిపదికగా పార్టీ టికెట్లు కేటాయింపులో ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపణలకు ప్రబల నిదర్శనం నా స్వానుభవం అంటు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం బిఆర్ఎస్ ఎదుర్కొంటూ పడ్డకష్టాలు,త్యాగాలను గుర్తించకుండా డబ్బులను ప్రామాణికంగా తీసుకొని టికెట్లు కేటాయించడం మనోవేదన కలిగిస్తున్నదని ఇలాంటి పరిణామాలు నిజమైన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు జీర్ణించుకోలేరని బరువెక్కిన గుండెలతో కాంగ్రెస్ వీడుతున్నానని ఆయన తెలిపారు. మనోవేదనతో మెదక్ జిల్లా అధ్యక్షపదవికి కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వంకు రాజీనామా చేస్తున్నానని ఆయన తెలిపారు. మరోవైపు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి జిల్లా పరిషత్ చైర్మన్ టి.బాలాజీ సింగ్‌లు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామాచేశారు. వారిద్దరు రాజీనామా లేఖను కెసిఆర్‌కు పంపారు. అనంతరం ఆదివారం ఉదయం పదిగంటలకే జూబ్లిహిల్స్‌లోని రేవంత్‌రెడ్డి నివాసంకు చేరుకున్నారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడితో వీరిద్దరు సమావేశమైనారు. పిసిసి ఉపాధ్యక్షుడు మల్లు రవి, ఏఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్‌లు కూడా వారి వెంట రేవంత్ ఇంటికి వెళ్ళారు. ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలకభూమిక పోషించానని విదేశాలలో ఉద్యోగం వదిలి 2009నుంచి 2014వరకు కల్వకుర్తి ఇంచార్జిగా పార్టీకి సేవలు చేశానని నియోజకవర్గంలో పోలీసు వ్యవస్థ పూర్తిగా ఎమ్మెల్యే చేతుల్లో కీలుబొమ్మగా మారిందని ఇది చూసి భరించలేక పార్టీని వీడుతున్నానని ఆయన రాజీనామాలేఖలో పేర్కొన్నారు. త్వరలోనే వీరు ఇరువురు కాంగ్రెస్‌లో చేరుతారని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కొడంగల్ నియోజకవర్గలోని బిఆర్ఎస్ నుంచి అనేక మంది కాంగ్రెస్‌లో చేరినారు.జూబ్లిహిల్స్ నివాసంలో కండువాలు కప్పి రేవంత్ వారిని పార్టీలోకి ఆహ్వానించారు.



## గిరిజన యూనివర్సిటీ, పసుపు బోర్డు ఏర్పాటు ఎన్నికల జుమ్లాలా?

### ప్రధాని మోడీని ప్రశ్నించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి

హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త: రాష్ట్రంలో గిరిజన యూనివర్సిటీ, పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రధాని నరేంద్రమోడీ చేసిన ప్రకటనలు మరో ఎన్నికల జుమ్లాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విమర్శించారు. మహిళా రిజర్వేషన్ చట్టంలాగే ఈ ప్రకటనలు కూడా ఎప్పటికీ నెరవేరుతాయి ఎవరికీ తెలియదని విమర్శించారు. ఎన్నికలు రావడంతో ఓట్ల కోసమే గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని.. అలాగే గతంలో సాధ్యం కాదని చెప్పిన పసుపుబోర్డు కూడా పెడతామని ప్రధాని బూటకపు ప్రకటనలు చేశారని కూనంనేని విమర్శించారు.

## ఓఆర్ఆర్ చుట్టూ సైకిల్ ట్రాక్.. ప్రారంభించిన మంత్రి కెటిఆర్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 1: 2040 కల్లా హైదరాబాద్‌ని కార్బన్ ఎమిషన్ ఫ్రీ సిటీగా మార్చడమే ధ్యేయమని మున్సిపల్,ఐటీ,పరిశ్రమల శాఖల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ఓఆర్ఆర్ సర్వీసు రోడ్లపై ఏర్పాటు చేసిన సైకిట్ ట్రాక్‌ను ఆదివారం సాయంత్రం మంత్రి కెటిఆర్ ప్రారంభించారు. అనంతరం కొత్త ట్రాక్‌పై మంత్రులు కెటిఆర్,మహేందర్‌రెడ్డి సైకిల్ తొక్కారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ... ఆటలను ప్రమోట్ చేసేందుకు స్కేటింగ్ రింగ్స్ ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు. గండిపేట చుట్టూ సైకిల్ ట్రాక్ నిర్మిస్తామన్నారు. సైకిల్ ట్రాక్‌ను అందరూ ఉపయోగించుకోవాలని మంత్రి కోరారు.

దాదాపు రూ.100మ కోట్లతో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అవుటర్ చుట్టూ 23కిలోమీటర్ల పరిధిలో సైకిల్ ట్రాక్ ఏర్పాటుకు పనులు జరుగుతున్న సంగతి తెలిసిందే.తొలి విడతలో నానక్‌రామ్‌గూడ నుంచి తెలంగాణ పోలీస్ అకాడమీ వరకు 8.5కిలోమీటర్లు, నార్సింగి నుంచి కొల్లూరు వరకు 14.5 కిలోమీటర్ల మేరకు ఈ సైకిల్ ట్రాక్‌ను నిర్మించారు. మొత్తం 23 కిలోమీటర్ల మేర సోలార్ ప్యానళ్లతో పైకప్పు ఏర్పాటు చేస్తున్నారు. దీని నుంచి 16 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేయనున్నారు. సోలార్ రూఫ్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను ట్రాక్ చుట్టూ లైటింగ్, అవుటర్‌పై ఇతర అవసరాల కోసం వాడుకోగా... మిగతా విద్యుత్‌ను గ్రిడ్‌కు అందించనున్నారు.

భవిష్యత్తులో అంతర్జాతీయ సైక్లింగ్ రేసులు కూడా ఇక్కడ జరగొచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. దక్షిణ కొరియాలో ప్రపంచంలోనే మొట్టమొదటి సోలార్ రూఫ్ సైక్లింగ్ ట్రాక్ ఏర్పాటు చేశామని, తమ బృందం అక్కడికి వెళ్లి పూర్తిగా అధ్యయనం చేసి వచ్చిందని వెల్లడించారు. ఇది దేశంలోనే మొట్టమొదటి గ్రీన్ ఫీల్డ్ సోలార్ రూఫ్ సైక్లింగ్ ట్రాక్‌ను నిర్మించామని కెటిఆర్ తెలిపారు.

## అర కోటి ముదిరాజ్‌లున్నా ఒక్క సీటివ్వని బిఆర్ఎస్

### అలయ్, బలయ్ కార్యక్రమంలో విశారదన్ మహారాజ్

హైదరాబాద్ (గన్‌ఫౌండ్రి), అక్టోబర్ 1, ప్రభాతవార్త: అణగారిన వర్గాలకు చెందిన ప్రజలకు పాలకులు, రాజకీయ అవకాశం కల్పించకుండా కేవలం ఓటు బ్యాంక్‌గానే వాడుకుంటున్నారని ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహారాజ్ పేర్కొన్నారు. హైదరాబాద్ నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ముదిరాజ్ చైతన్య వేదిక ఆద్వర్యంలో జరిగిన అలయ్, బలయ్ కార్యక్రమంలో



ముదిరాజ్ చైతన్య వేదికలో పాల్గొన్న ముదిరాజులు, డిఎస్‌పి అధ్యక్షుడు విశారదన్ మహారాజ్

ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముదిరాజ్ చైతన్య వేదిక చైర్మన్ శివ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 50 లక్షలపైగా జనాభా ఉన్న ముదిరాజులకు బిఆర్ఎస్ పార్టీ ఒక టిక్కెట్ కూడా కేటాయించకపోవడం దారుణమ న్నారు. బిఆర్ఎస్ పార్టీ చేసిన అవమానానికి ముదిరాజులు ఆత్మగౌరవంతో రాజ్యాన్ని పాలించే దశగా ముందుకు వెళ్లాలన్నారు.ముదిరాజు డిమాండ్లకు ధర్మసమాజ్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందన్నారు.ప్రజా స్వామ్య బద్దమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు.అన్ని రాజకీయ పార్టీలు ఈ డిమాండ్లపై అనుకూలంగా తీర్మానం చేయాలని కోరారు.రానున్న ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో రానున్న ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో బిఆర్ఎస్ పార్టీపై ముదిరాజులు యుద్ధం చేయాలని పిలుపు నిచ్చారు.ముదిరాజ్ చైతన్యవేదిక చైర్మన్ శివముదిరాజు మాట్లాడుతూ తమకు జనాభా దామాషా ప్రకారం టిక్కెట్లు కేటాయించిన పార్టీకే ముదిరాజులు మద్దతు ఉంటుందన్నారు.మత్స్య సొసైటిలో టెండర్ వ్యవస్థను రద్దు చేసిపనులను ముదిరాజులకే ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో రమేష్‌ముదిరాజ్, రాములు ముదిరాజు, గణేష్ ముదిరాజు,చంద్రశేఖర్ ముదిరాజు,మద్దెలసంతోష్‌కుమార్ ముదిరాజ్ ఓయూ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

### అక్రమార్జనకు ఆశపడి..

## ఎసిబి వలకు చిక్కుతున్న అవినీతి తహసీల్దార్లు

### సమస్యల పరిష్కారం కోసం బాధితుల నుంచి లంచం డిమాండ్

### లెక్కతప్పి కటకటాల పాలు.. కేసులతో మసకబారుతున్న ప్రతిష్ట

హైదరాబాద్, ప్రభాతవార్త : అవినీతి సొమ్ముకు అలవాటు పడిన కొందరు తహసీల్దార్లు వరుసగా ఏసీబీ వలలో చిక్కుతున్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం తమ వద్దకు వస్తున్న ప్రజలను లంచాల కోసం పీడిస్తూ వారే సమస్యల వలయంలో చిక్కుకుంటున్నారు. మరికొందరు ఆదాయానికి మించి ఆస్తుల కేసులో బుక్ అవుతున్నారు. దీంతో ఉద్యోగం కోల్పోవడమే కాకుండా కేసుల కారణంగా సమాజంలో తమ పరువు ప్రతిష్టలను దిగజార్చుకుంటున్నారు. క్షేత్ర స్థాయిలో భూ సంబంధిత సమస్యల పరిష్కారంలో రెవెన్యూ సిబ్బంది అవినీతిని నిర్మూలించడం లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ధరణితోనూ ఏమాత్రం ఉపయోగం లేకుండా పోయింది. గత ఏడాది నుంచి ఇప్పటి వరకు ఆరుగురు తహసీల్దార్లు ఏసీబీ అధికారులకు చిక్కి కటకలాల వెనక్కి వెళ్లడం గమనార్హం. తాజాగా నల్లగొండ జిల్లా మర్రిగూడెం తహసీల్దార్ మహేందర్ రెడ్డి అక్రమాస్తులు చూసి అవినీతి నిరోధక శాఖ అధికారులే ఆశ్చర్యానికి గురయ్యారు. ఆయన ఇంట్లోనే రూ.2 కోట్ల నగదు గుర్తించగా, కుటుంబ సభ్యుల పేరిట ఉన్న స్థిర,చరాస్తుల విలువ మరో రెండు కోట్లకు పైగా ఉంటుందని ఏసీబీ అధికారులు తేల్చారు. ఇక గత ఏడాది హనుమకొండ జిల్లా సంగెం తహసీల్దార్ రాజేంద్రనాథ్ సైతం ఏసీబీకి రెండ్ హ్యాండెడ్‌గా పట్టుబట్టారు. ఓ రైతు వద్ద రూ.40 వేలు లంచం డిమాండ్ చేసి తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రైడ్ చేసి ఆయన ఆట కట్టించారు. అలాగే, గతంలో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కీసర మండల తహసీల్దార్ ఎర్వ నాగరాజు ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికారు. నాజరాజు ఏకంగా ఇద్దరు రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుంచి భూమి రిజిస్ట్రేషన్ పనికి సంబంధించి రూ.కోటి డిమాండ్ చేయగా బాధిత వ్యక్తులు ఫిర్యాదు చేశారు. దీంతో ఏసీబీ అధికారులు చాకచక్యంగా వల పన్ని ఎమ్మార్వో నాగరాజు ఆట కట్టించారు. ఈ కేసు అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. రెండేళ్ల క్రితం ఓ వ్యక్తి తన భూమికి సంబంధించిన సమస్య కోసం హైదరాబాద్ నగర శివార్లలోని అబ్దుల్లాపూర్‌మెట్ ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ తిరిగి సమస్య పరిష్కారం కాకపోవడంతో విసిగి చివరకు ఎమ్మార్వోపై పెట్రోల్ పోయడమే కాకుండా తన వంటిపై కూడా పెట్రోల్ పోసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన కూడా అప్పట్లో తీవ్ర సంచలనం సృష్టించింది. కాగా, కొందరు ఎమ్మార్వోలు తమ చేతికి మట్టి అంటకుండా పనులు చక్కబెట్టుకుంటూ ఏసీబీ అధికారుల దాడుల నుంచి తప్పించుకుంటున్నారు. ఈ తరహా అధికారులు తమ కింది అధికారుల ద్వారా భూ వ్యవహారాలను నడిపిస్తూ వారి ద్వారానే లంచం డబ్బులు తీసుకుంటున్నారు. వీఆర్ఏలు, వీఆర్వోలను తమ సెటిల్‌మెంట్లకు నియమించుకుని నేరుగా కాకుండా మధ్యవర్తుల ద్వారా పనులు చక్కబెట్టుకుంటున్నారు. దీంతో కొన్ని సందర్భాలలో వారు ఏసీబీ వలలో చిక్కకుండా తప్పించుకుంటున్నారు. మరోవైపు, రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో భూ సంబంధిత సమస్యలతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## వైశ్యుల డిమాండ్లను సిఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి: ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

హైదరాబాద్ (మన్సురాబాద్), అక్టోబరు 1, ప్రభాతవార్త : వైశ్యుల డిమాండ్లను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సరూర్‌నగర్ స్టేడియంలో వైశ్య వికాస వేదిక చైర్మన్ కాచం సత్యనారాయణ గుప్త ఆధ్వర్యంలో వైశ్యుల ఆత్మగౌరవం...హక్కుల సాధనకై ఏర్పాటు చేసిన వైశ్య గర్జన కార్యక్రమానికి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ తెలంగాణ ఉధ్యమ సమయంలో ఆర్యవైశ్యులు అండగా ఉన్నారని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ వైశ్యులకు తగిన ప్రాధాన్యతనిస్తున్నారని పేర్కొన్నారు.వైశ్యులకు తాను అండగా ఉంటానని చెప్పారు. అనంతరం కాచం సత్యనారాయణ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా వైశ్యలందరం ఐక్యంగా పోరాడుదామన్నారు. ఉప్పల్ భగాయత్‌లో ప్రభుత్వం కేటాయించిన 5ఎకరాల భూమిపై కమిటీవేసి అధికారిని నియమించాలని డిమాండ్ చేశారు. గులగణన చేసి తమకు రాజకీయ ప్రధాన్యత నివ్వాలని కోరారు. పేద వైశ్యులకు ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలని కోరారు.

vaartha.com



# ప్రేక్షకులకు ధన్యవాదాలు

## 'పెదకాపు-1' సక్సెస్‌మీట్‌లో యూనిట్

విరాట్ కర్ణ హీరోగా శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'పెదకాపు-1'. ద్వారకా క్రియేషన్ పతాకంపై మిర్యాల రవీందర్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మించిన చిత్రమిది.. సెప్టెంబర్ 29న ప్రేక్షకుల ముందుకు బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది. ఈనేపథ్యంలో యూనిట్ సక్సెస్‌మీట్ నిర్వహించింది.. హీరో విరాట్ కర్ణ మాటాడుతూ, ఇంత గొప్పగా ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు అని అన్నారు. కథను నమ్మికొత్త హీరోతో ఇంత గ్రాండ్‌గా నిర్మించిన మా బావగారికి ధన్యవాదాలు అన్నారు. దర్శకుడు మంచి సీన్స్ రాయటం వల్ల నాలో ఇలాంటి పెర్ఫామెన్‌స బయటకు వచ్చిందన్నారు.. దర్శకుడు మాట్లాడుతూ, ప్రేక్షకులకు అద్భుతమైన చిత్రాన్ని అందించాలనే ఈచిత్రం చేసినట్టు తెలిపారు..అంతా కష్టపడి పనిచేశామన్నారు. ప్రేక్షకులు బాగుందని చెప్పటంతో ఆనందంగా ఉంద న్నారు. నిర్మాత మిర్యాల రవీం దర్‌రెడ్డి మాట్లాడుతూ, ఈచిత్రం కోసం పని చేసిన యూనిట్ అందరి పనితనం గురించి ప్రత్యేకంగా ప్రశంసలు రావటం ఆనందంగా ఉందన్నారు. విరాట్ కర్ణ ఈచిత్రంలో హీరోగా పరిచయం అయ్యాడని తెలిపారు. చోటాకె.నాయుడు, ప్రగతి శ్రీవాస్తవ తదితరులు మాట్లాడారు.





# ఉయ్యాలో ఉయ్యాలా..

## 'భగవంత్ కేసరి' సెకండ్ సింగిల్

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి, ప్రముఖ నిర్మాణ సంస్థ షైన్‌స్క్రీన్స్, డెడ్లీ కాంబినేషన్‌లో భగవంత్‌కేసరి ప్రమోషన్ కార్యక్రమాలు ఇప్పటికే జోరుగా జరుగుతున్నాయి. టీజర్ నుంచి ఫస్ట్‌సింగిల్ వరకు ప్రమోషనల్ మెటీరియల్‌తో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.. మాస్ ఫీస్ట్ తర్వాత,. ఎమోషనల్ రైడ్ కోసం సిద్ధంగా ఉండండి అంటూ మేకర్స్ పేర్కొన్నారు. ఈ సినిమా నుంచి రెండోసింగల్ 'ఉయ్యాలో ఉయ్యాలా.. అక్టోబర్ 4న విడుదల కానుంది... ఈ పాట భగవంత్ కేసరి బంధాన్ని నిర్వచిస్తుంది.. పోస్టర్‌లో బాలకృష్ణ నది ఒడ్డున కూర్చుని పాపతో సరదాగా గడుపుతున్నట్టు కన్పించింది.. థమన్ సంగీతం అందిస్తున్నారు. సాహు గారపాటి, హరీష్ పెద్ది నిర్మిస్తు న్నారు. ఇందులో బాలయ్య సరసన కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గానటించింది.. శ్రీలీల కీలకపాత్రలో కన్పించనుంది.. జాతీయ అవార్డు గ్రహీత అర్జున్ రాంపాల్ ఈచిత్రంతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తున్నారు. భగవంత్ కేసరి చిత్రం దసరా కానుకగా అక్టోబర్ 19న ప్రపంచ వ్యాప్తంగా రాబోతోంది.

# ఘనంగా అల్లు రామలింగయ్య 101వ జయంతి



తెలుగు సినిమా గర్వించే లెజండరీ సీనియర్ నటుడు దివంగత అల్లు రామలింగయ్య 101వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆదివారం జూబ్లీ హిల్స్ లోని అల్లు బిజినెస్ పార్క్‌లో అల్లు రామ లింగయ్య కాంస్యవిగ్రహాన్ని అల్లు అర్జున్ కుమారుడు, అల్లు ఆయాన్ చేతుల మీదుగా ఆవిష్కరణ జరిపారు.. అల్లు ఆయాన్ మాట్లాడుతూ, తాతయ్య అల్లు రామ లింగయ్యగారి విగ్రహాన్ని ఆవిష్కరిం చటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆ రోజున ఆయన మనతోలేకపోయినా ఆయన మంచి పనులు ఎపుడూ మనతో ఉంటాయన్నారు.. కార్యక్రమంలో అల్లు కుటుంబ సభ్యులు, సన్నిహితులు పాల్గొన్నారు.

# ప్రత్యేక శిక్షణ తీసుకున్నా..

## 'జెంటిల్ మేన్2' భామప్రాచీ తెహ్లాన్

చాలా మంది హీరోయిన్లు మోడలింగ్ నుంచి సినీరంగంలోకి అడుగుపెడుతుంటారు. కానీ తను మాత్రం అందుకు పూర్తి భిన్నం అని చెబుతోంది ప్రాచీ తెహ్లాన్.. జాతీయస్థాయిలో నెట్‌బాల్, బాస్కెట్‌బాల్ టీమ్స్ కు నేతృత్వం వహించిన ఈ ముద్దుగుమ్మ సినీపరిశ్రమలోకి అడుగుపెట్టింది.. అర్జున్, బైలారస్, మామంగం, త్రిశంక చిత్రాల్లో నటించిన ఈమె ప్రస్తుతం పాన్‌ఇండియా రేంజ్‌లో తెరకెక్కుతున్న భారీ బడ్జెట్ చిత్రం 'జెంటిల్ మేన్2'లో హీరోయిన్‌గా నటిస్తోంది.. కెటి కుంజు మోహన్ రూపొందిస్తున్నారు.. ఈచిత్రం గురించి ప్రాచీ మాట్లాడింది.. జెంటిల్ మేన్2లో నటించాలని కెటి కుంజుమోహన్‌గారు ఫోన్ చేసినపుడు ఎగ్జయిట్‌గా ఫీలయ్యానని తెలిపింది.. ఓ బ్లాక్‌బస్టర్ మూవీ ఫ్రాంచైజీలో భాగమవుతున్నందుకు హ్యాపీగా అన్పించిందని తెలిపింది.. గోకుల్‌కృష్ణగారు దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రంలో తాను యాక్షన్ సన్నివేశల్లోనూ మెప్పించబోతున్నానని, యాక్షన్ సీక్వెన్స్‌లో నటించటం అనేది ఛాలెంజింగ్‌తో కూడుకున్నదని తెలిపారు.. అందుకోసం ప్రత్యేకంగా శిక్షణ తీసుకున్నానని, ఇప్పటి వరకు నేనుచేయనటువంటి పాత్ర త్వరలోనే షూటింగ్‌లో పాల్గొనబోతున్నానని చెప్పుకొచ్చింది.





# సితార ఘట్టమనేని బొమ్మల కొలువు

దుబాయ్ కేంద్రంగా కలిగిన అంతర్జాతీయ ల్యాడ్‌మార్క్ గ్రూప్ రిటైల్ చైన్, మ్యాక్స్ ఫ్యాషన్ ఆంధ్ర, తెలంగాణలో ఈ ఏడాది చివరి వరకు మా మాక్స్ ఫ్యాషన్‌స్టోర్స్ 82 చేరనుంది.. దస రా ఉత్సవాలు ఆదవారం ప్రారంభంతో ఆకర్షించటం జరుగుతోంది. హార్ట్ ఆఫ్ హైదరాబాద్ ఉన్న కెపిహెచ్‌బి నెక్సెస్‌మాల్‌లో భారీ బొమ్మల కొలువును ప్రారంభిం చింది. దీంతో పాటు మ్యాక్స్ ఈ పండుగ సీజన్‌లో బహుమతులు, కొన్ని వృద్ధాశ్రమాలు , అనాథ శరణాల యాలను భాగస్వామ్యం చేసింది. సూపర్ స్టార్ మహేష్‌బాబు, నమ్రత శిరోద్కర్‌కుమార్తె సితార ఘట్టమనేని ఈ ప్రచారాన్ని ప్రారంభించారు.. 150కి పైగా ఉన్న బొమ్మల కొలువును ఆవిష్కరిం చారు.. కార్యక్రమంలో ల్యాండ్ మార్క్ గ్రూప్, మ్యాక్స్ ఫ్యాషన్-ఇండయా వైస్ ప్రెసిడెంట్, మార్కెటింగ్ హెడ్ పల్లవి పాండే, మ్యాక్స్ ఫ్యాషన్ రీజనల్ బిజినెస్ హెడ్ పెద్దిరాజు ఆనంద్‌రామ్ పాల్గొన్నారు.


# 'టైగర్ నాగేశ్వరరావు' నుంచి రేణుదేశాయ్ ఫస్ట్‌లుక్



మాస్ మహారాజా రవితేజ, దర్శకుడు వంశీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ అభిషేక్ అగర్వాల్ క్రేజీ కాంబినేషన్‌లో ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న పాన్ ఇండియా మూవీ టైగర్ నాగేశ్వరరావు.. అక్టోబర్ 20న గ్రాండ్‌గా విడుదల కానుంది.. గ్రిప్పింగ్ టీజర్, చార్ట్‌బస్టర్ పాటల తో టైగర్.. నేషనల్‌వైడ్‌గా హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంద.. తాజాగా ఈచిత్రంలో కీలక పాత్రలో నటిస్తున్న రేణుదేశాయ్ ఫస్ట్‌లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు.. ఈచిత్రం లో హేమలత లవణం అనే స్ఫూర్తి దాయక పాత్రలో ఆమె కన్పించ బోతున్నారు. ఓ పసిబిడ్డను పట్టుకున్నట్టు కన్పి స్తున్న ఫస్ట్‌లుక్ పోస్టర్ ఆసక్తికరంగా ఉంది.. అక్టోబర్ 3న ట్రైలర్‌ను రిలీజ్ చేయనున్నారు.. జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తు న్నారు. ఇప్పటి వరకు విడుదలైన చార్ట్‌బస్టర్‌గా నిలి చాయి.. నూపుర్ సనన్,గాయత్రి భరద్వాజ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.మయాంక్ సింఘానియా సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

# కబాబ్‌లు చూస్తే అస్సలు క్షమించదట

బాలీవుడ్ బ్యూటీ సయి మంజ్రేకర్..మహేష్ మంజ్రేకర్-మేధా మంజ్రేకర్ వారసురాలిగా తెరంగేట్రం చేసింది.. తాజాగా ఆమె స్కంద చినరతంలో నటించింది... బాలీవుడ్ మూవీస్‌తో బిజీగతా ఉంది.. ఇదిలా ఉంటే అమ్మడు కూడ మంచి ఫుడ్డీ అట... ఫాస్ట్ ఫుడ్ చూస్తే చాలు తినకుండా ఉండలేదట.. నోరు కట్టుకోవటం చాలా కష్టమని చెబుతోం ది.. మోదక్,,. గులాబ్ జామున్, రసగుల్లా వంటిని చూస్తే నోరు కాస్తా ఊరుకోదట... డైటింగ్‌తో ఇపుడు నోరు కట్టేసుకుందట.. పండగలు, పుట్టిన రోజులు వస్తే అసలు ఊరుకునేదే లేదని చెబుతోంది. ఫుల్లుగా తనకు ఇష్టమైన వన్నీ కడుపునిండా లాగేస్తుందట.. హైదరాబాద్‌కు వచ్చిన పుడల్లా పప్పు టమోటా, గోంగూర పచ్చడి మిస్ కాదటం.. నాన్‌వెజ్‌లో కబాబ్‌లు చూస్తే అస్సలు క్షమించదట.. అంతేకాదు స్పెషల్‌గా ఓల్డ్‌సిటీకి వెళ్లి అన్నింటినీ లాగించేస్తుందట..



న్యూ ఫోటోషూట్ ప్రియాంక మెహనన్



# విఠలాచార్య చరిత్రను అక్షరబద్ధం చేసిన 'పులగం'కు కంగ్రాట్స్...



జానపద బ్రహ్మ బి.విఠలాచార్య దర్శకత్వం వహించి, నిర్మించిన సినిమాలు చూడని ప్రేక్షకులు ఉండరని అంటే అతిశయోక్తి కాదు.. తరాలు మారినా ఆదరణ గల చిత్రల తీశారాయన.. విఠలాచార్య సినిమా స్టైల్ మేకింగ్, ఆయన సినీ ప్రయాణాన్ని ఈతరం ప్రేక్షకులకు సమగ్రంగా పరిచయం చేయాలని సీనియర్ జర్నలిస్టు, రచయిత పులగం శ్రీమన్నారాయణ సంకల్పించి, 'జై విఠలాచార్య' పుస్తకాన్ని తీసుకొచ్చారు.. మూవీ వాల్యూమ్ మీడియా ఆధ్వరనయంలో షేక్ జిలాన్‌బాషా ఈపుస్తకాన్ని ప్రచురించారు. ప్రముఖ దర్శకుడు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ చేతులమీదుగా ఈ పుస్తకా విష్కరణ జరిగింది..తొలి ప్రతిని సీనియర్ సివిల్ సర్వెంట్, రైల్వే ఉన్నతా ధికారి రవి పాడి అందుకున్నారు. త్రివిక్రమ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, పులగం శ్రీమన్నారాయణ నాకు బాగా పరిచయం అన్నారు. ఆయన రాసిన ఇంతకు ముందు పుస్తకాలు కూడ నేను చదివానని అనానరు. ఇపుడు విఠలా చార్యగారిపై పుస్తకం రాశారన్నారు. విఠలాచార్య అంటే ఫాద్ ఆఫ్ తెలుగు మాస్ సినిమా అన్నా రు. ఫాదర్ ఆఫ్ జానదపాలుగా చెప్పుకొ వచ్చున్నారు.. తెలుగుసినిమా తొలి రోజుల్లోన్లే చాలా అద్వెం చరస్‌గా సినిమా తీసిన గొప్ప సాంకేతిక నిపుణునిగా ఆయన్నిచూస్తానన్నారు.. ఆయన జీవితం, ప్రస్థానాన్ని జనం ముందుకు తీసుకురావాలనే ప్రయ త్నాన్ని మన స్ఫూర్తిగా అభి నంది స్తున్నానని చెప్పారు. పులగం గారికి, రవి గారికి జిలానీ గార్లకు కంగ్రాట్యులేషన్స్ అన్నారు. పులగం శ్రీమన్నా రాయణ మాట్లా డుతూ, విఠలాచార్య గారు సినిమాలు తీసినంత వేగంగా ఈ పుస్తకాన్ని రాశానని తెలిపారు.

# తప్పకుండా సిక్సర్ కొడతా: దర్శకుడు రత్నం కృష్ణ



ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం సమర్పణలో స్టార్ లైట్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై దివ్యాంగ్ లవానియా, మురళికృష్ణ వేమూరి నిర్మిస్తున్న చిత్రం రూల్స్ రంజన్., కిరణ్‌అబ్బవరం , నేహాశెట్టి జంటగా నటించారు. రత్నం కృష్ణ దర్శకత్వం వహించారు.. రింకు కుక్రెజ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. అమ్రిష్ గణేష్ సంగీతం అందిస్తున్నారు. అక్టోబర్ 6న ఈచిత్రం విడుదల కానుంది.. ఈ చిత్రం ప్రీరిలీజ్ వేడుకను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ప్రముఖ నిర్మాతలు ఏఎం రత్నం, అంబికా కృష్ణ, దర్శకుడు అనుదీప్ పాల్గొన్నారు. అంబికా కృష్ణ మాట్లాడుతూ, నిర్మాతలతో ఏడాదిగా పరిచయం ఉందన్నారు. మంచి మనసున్న నిర్మాతలు అని అన్నారు ఈచిత్రం పాటలు బాగా నచ్చాయన్నారు. ఏఎం రత్నంగారు అద్భుతమైన చిత్రాలు తీశారన్నారు..ఎన్నో అద్భుతమైన పాటలు రాశారన్నారు. ఆయన తనయుడు తీసిన ఈచిత్రం పక్కాహిట్ అవుతుందన్నారు. చిత్ర దర్శకుడు రత్నంకృష్ణ మాట్లాడుతూ,పక్కా యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ మూవీ అన్నారు. ఇదిపక్కా ఎంటర్‌టైనర్‌గా తీసినట్టు తెలిపారు. నిర్మాతలు ఎంతగానో సపోర్ట్‌చేశారన్నారు.నేను సిక్స్ కొట్టటానికి నాకు దొరికిన చివరి బాల్ ఇది అన్నారు. తప్పకుండా సిక్సర్‌కొడతానని అన్నారు. సంగీత దర్శకుడు అమ్రిష్,దర్శకుడు అనుదీప్, హైపర్ ఆది, నిర్మాత మురళీకృష్ణ వేమూరి, ఎఎం రత్నం, నేహాశెట్టి, హీరో కిరణ్ అబ్బవరం,రాంబాబు గోశాల, ఆర్ట్‌డైరెక్టర్ సుధీర్ ఉన్నారు.

# ఎమ్మెల్సీ కసిరెడ్డి, జడ్పీ వైస్‌చైర్మన్ బిఆర్ఎస్‌కు రాజీనామా

## ● టిపిసిసి చీఫ్ రేవంత్‌తో భేటీ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబరు 1, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్‌లు ఆదివారం రాజీనామా చేసినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తమ రాజీనామా లేఖలను పంపించారు. వచ్చే ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ఎమ్మెల్యేగా పోటీ చేయాలని భావిస్తున్న తరుణంలో తాజాగా సీఎం కేసీఆర్ ప్రకటించిన అభ్యర్థుల జాబితాలో కల్వకుర్తి నియోజకవర్గానికి సిట్టింగ్ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు మరోసారి అవకాశం కల్పించారు. కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, కసిరెడ్డి నారాయణరెడ్డి మధ్య విభేదాలు తలెత్తాయి. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గం నుంచి కసిరెడ్డి నారాయణరెడ్డి పోటీ చేయాలని భావించినప్పటికి అది సాధ్యం కాలేదు. ఆ సమయంలో బీఆర్ఎస్ అధిష్టానం నారాయణరెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఇస్తానని హామీ ఇచ్చి 2021 స్థానిక సంస్థల ఎన్నికల్లో కసిరెడ్డి నారాయణరెడ్డికి ఎమ్మెల్సీకి అవకాశం కల్పించిన సీఎం కేసీఆర్ త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని కసిరెడ్డి నారాయణరెడ్డి భావించిన ఆయనకు నిరాశ ఎదురైంది. దీంతో నారాయణరెడ్డి అధిష్టానంపై అసంతృప్తిగా ఉన్నట్లు సమాచారం. ఇది ఇలా ఉంటే ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారనే పుకార్లు రావడంతో జిల్లా మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డిలతో పాటు మరికొంత మంది కసిరెడ్డి నారాయణరెడ్డితో బుజ్జగింపులు చేసినప్పటికి ఫలితం దక్కలేదు. దీంతో మంత్రి కేటీఆర్ నేరుగా ఎమ్మెల్సీని పిలిపించుకొని పార్టీ మార్పుపై మాట్లాడారు. నియోజకవర్గంలో తనకు తన వర్గీయులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ఒంటెద్దు పోకడతో తమ వర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలను విస్మరించి రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సైతం దక్కకుండా చేస్తూ నానా హింసలకు గురి చేస్తుండటంతో నియోజకవర్గంలో ఉన్న తమ అనుచరులు పార్టీ మారాలని ఒత్తిడి తీసుకొస్తున్నారని ఆయన కేటీఆర్‌కు వివరించారు. కల్వకుర్తి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటిస్తే తప్ప బీఆర్ఎస్‌లో కొనసాగే ఆలోచన లేదని తేల్చి చెప్పారు. శుక్రవారం కల్వకుర్తి నియోజకవర్గంలోని తన వర్గీయులతో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో సమావేశం నిర్వహించి పార్టీ మార్పుపై నిర్ణయం తీసుకొని ఆదివారం పార్టీకి రాజీనామా చేస్తూ లేఖను సిఎంకు పంపించారు.



రేవంత్‌రెడ్డితో భేటీ అయిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు

**రేవంత్‌రెడ్డితో ఎమ్మెల్సీ, జడ్పీ వైస్‌చైర్మన్ భేటీ**

ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్‌లు తమ రాజీనామా లేఖలను సీఎం కేసీఆర్‌కు పంపించి జూబ్లీహిల్స్‌లోని టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి నివాసంలో భేటి అయ్యారు. త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన సోనియాగాంధీ రుణం తీర్చుకొని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించి రాష్ట్రంలో కాంగ్రెస్ జెండాను ఎగురవేసేందుకు కసరత్తులు పన్నుతున్నారు. కల్వకుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పేరు దాదాపుగా ఖరారైనట్లు తెలుస్తోంది. రేవంత్‌రెడ్డి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డికి అసెంబ్లీ టికెట్, బాలాజీసింగ్‌కు కీలక బాధ్యతలు అప్పగిస్తానని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది.



# రాష్ట్రవ్యాప్తంగా 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమం

### రాజ్‌భవన్‌లో చీపురుపట్టిన

### గవర్నర్ తమిళిసై, జిల్లాల్లో కలెక్టర్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 1:** మహాత్మాగాంధీ జయంతి పురస్కరించుకుని ప్రధాని నరేంద్రమోడీ పిలుపు మేరకు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని రాష్ట్రంలో ఘనంగా నిర్వహించారు. ప్రముఖ నాయకులు, జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. రాజ్‌భవన్ లోపలి దారులను పరిశుభ్రం చేశారు. చుట్టు పక్కల పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రం చేసుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమం ద్వారా ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చున్నారు. డెంఢీ, మలేరియా వంటి వ్యాధుల నుంచి పరిరక్షించుకోవచ్చని తెలిపారు. నీటి కాలుష్యాన్ని నియంత్రించవచ్చని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ఐమ్యాక్సి థియేటర్ వద్ద ఏర్పాటు చేసిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రోస్, నటి అక్కినేని అమల, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువత భారీగా పాల్గొన్నారు. నటి అక్కినేని అమల, సుద్దాల అశోక్ తేజ ఐమ్యాక్స్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేశారు. మన పరి సరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవశ్యకతపై అవగాహన కల్పించారు. నిర్మల్ జిల్లాలో కలెక్టర్ 'ఏక్ తారీఖ్ ఏక్ గంట' కార్యక్రమాన్ని నిర్వహిం చారు. మున్సిపల్ సిబ్బందితో కలిసి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. మహాత్మాగాంధీ జయంతిని పుర స్కరించుకుని 'స్వచ్ఛత హీ సేవ' కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.



# ప్రధాని నరేంద్రమోడీకి ఘనంగా స్వాగతం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 1:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ మహబూబ్‌నగర్‌లో పర్యటనలో భాగంగా ఆదివారం శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ విమానాశ్రయం మధ్యాహ్నం 1.30 గంటలకు చేరుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ రాగానే రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రాష్ట్ర డిజిపి అంజనీకుమార్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీష్, సైబరాబాద్ పోలీస్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర, పలువురు నాయకులు, తదితరులు ఘన స్వాగతం పలికారు. అనంతరం హెలికాప్టర్‌లో ప్రధాని మహబూబ్‌నగర్‌లో వివిధ అభివృద్ది పనులకు శంకుస్థాపన చేయుటకు బయలుదేరి వెళ్లారు. మహబూబ్‌నగర్‌లో వివిధ అభివృద్ది పనులకు శంకుస్థాపన చేయుటకు బయలుదేరి వెళ్లారు. మహబూబ్‌నగర్ పర్యటన ముగించుకుని తిరిగి సాయంత్రం 5.30 గంటలకు శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ విమానాశ్రయం చేరుకున్న ప్రధానమంత్రి నరేంద్రమోడీ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రాష్ట్ర డిజిపి అంజనీకుమార్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీష్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, పలువురు నాయకులు, తదితరులు వీడ్కోలు పలికారు. ఆయన ఢిల్లీకి వెళ్లారు.

# స్వచ్ఛ భారత్ నిర్మాణం మనందరి బాధ్యత

## ● కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (ధర్నాచౌక్), అక్టోబరు 1, ప్రభాతవార్త:** స్వచ్ఛభారత్ నిర్మాణం మనందరి బాధ్యతగా తీసుకోవాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పిలుపు నిచ్చారు. ఆదివారం స్వచ్ఛభారత్‌లో భాగంగా ఆయన నల్లకుంట శంకర్‌మఠ్ నుండి ఫీవర్ హాస్పటల్ వరకు జరిగిన శ్రమ దానంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ మన ప్రధాని నరేంద్రమోదీ జన్మదినం సెప్టెంబర్ 17 నుండి మహాత్మా గాంధీ జయంతి అక్టోబర్ 2 వరకు సేవాపక్షం పేరుతో దేశ వ్యాప్తంగా బీజేపీ పార్టీ పక్షాన, కేంద్ర ప్రభుత్వం తరఫున, స్వచ్ఛంధ సంస్థల తరపున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని గుర్తుచేశారు. స్వాతంత్ర్య పోరా టంలో భాగంగా స్వచ్ఛతకు ప్రాధాన్యతనిచ్చిన గాంధీజీ స్వతంత్ర్య భారతదేశం కన్నా ముందు స్వచ్ఛభారత్ సాధించాలని పిలుపు నిచ్చారని గుర్తుచేశారు. గాంధీజీ స్ఫూర్తితో అధికారంలోకి వచ్చిన నాటి నుండి స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిరాటంకంగా కొనసాగిస్తున్నారని తెలిపారు. పారిశుద్ధ్యత ఉంటేనే ఆరోగ్యం బాగుంటుందని, మనమంతా ఆరోగ్యంగా ఉంటేనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. స్వచ్ఛభారత్‌ను ఒక ప్రజా కార్యక్రమంగా నిర్వహిస్తూ ప్రజలందరినీ భాగస్వాములు చేస్తూ, ప్రజలలో చైతన్యాన్ని నింపేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు డాక్టర్ గౌతంరావు, ఎన్.అమృత, వనం రమేష్, మధుయాదవ్, సురేష్‌యాదవ్, రమణ నాయుడు, శ్యాంరాజు తది తరులు పాల్గొన్నారు.



స్వచ్ఛభారత్‌లో భాగంగా శ్రమదానం చేస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

# కంటి చికిత్స చేయించుకున్నా.. బెయిల్ పొడిగించండి

### సిబిఐ కోర్టులో భాస్కర్‌రెడ్డి పిటిషన్

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడుగా వుండి అనారోగ్య కారణాలతో ఎస్కార్ట్ బెయిల్‌పై వున్న వై.ఎస్ భా స్కర్ తన బెయిల్‌ను పొడిగించాలని కోరుతూ నాంపల్లిలోని సిబిఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తన కంటికి కాటరాక్ట్ ఆపరేషన్ జరిగిందని, వైద్యుల పర్యవేక్షణలో వున్నానని, రెండు నెలల పాటు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారని, ఈ నేపథ్యంలో తనకు మరో రెండు నెలలు ఎస్కార్ట్ బెయిల్ పొడిగించాలని భాస్కర్ రెడ్డి తన పిటిషన్‌లో కోరారు. కాగా భాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై స్పందించిన కోర్టు దీనిపై ఈ నెల మూడవ తేదీన విచారణ చేస్తామని ప్రకటించింది. భాస్కర్ రెడ్డి కి సిబిఐ కోర్టు గత నెల 22వ తేదీ నుంచి ఈ నెల మూడవ తేదీ వరకు ఎస్కార్ట్ బెయిల్ ఇవ్వడం తెలిసిందే. ఎస్కార్ట్ బెయిల్ సమయంలో హైదరాబాద్ దాటి వెళ్లరా దని షరతు విధించించడం విదితమే. అప్పటి వరకు చంచల్‌గూడ జైల్లో వున్న ఆయన అదే రోజున విడులయ్యారు. కాగా ఎస్కార్ట్ బెయిల్ మంగళవారంతో ముగియను ఒడడంతో అదేరోజు ఉదయం పదిన్నర గంటల సమయంలో భాస్కర్ రెడ్డి సిబిఐ కోర్టులో లొంగిపోవాల్సి వుంది. అయితే ఈలోపు ఆయన ఎస్కార్ట్ బెయిల్‌ను పొడిగిం చాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు.

# ఎస్‌బిఐ ఆధ్వర్యంలో 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమం

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా 'ఏక్ తారీఖ్ ఏక్ గంట'లో భాగంగా ఎస్‌బిఐ ఆధ్వర్యంలో 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోని ప్రతీ జిల్లాలో కనీసం 5 కేంద్రాల్లో పరిశుభ్రతను స్పెషల్ డ్రైవ్ కింద నిర్వహించారు. ఎస్‌బిఐ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేశ్‌కుమార్ నేతృత్వంలోని హైదరాబాద్ ఎస్‌బిఐ ప్రధాన కార్యాలయం, మెయిన్ బ్రాంచ్, ఎన్నారై బ్రాంచ్ ఉద్యోగులు పాల్గొన్నారు. స్వచ్ఛత హి సేవా -2023 ప్రచారంలో భాగంగా హైదరాబాద్ కోటీలోని ప్రభుత్వ ఈఎన్టీ ఆసుపత్రి ఆవరణలో స్వచ్ఛ కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్యాంక్ ఉద్యోగులతో పాటు, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది కూడా పాల్గొన్నారు. అలాగే స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా సాధారణ ప్రజలు, ఖాతాదారుల ఉపయోగం కోసం ఎస్బీఐ హైదరాబాద్ మెయిన్ బ్రాంచ్ సమీపంలోని ప్రాంగణంలో పెట్ బాటిల్ రీసైక్లింగ్ మెషీన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేశ్‌కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛత కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా చేపట్టాలన్నారు. ఇందులో ఎస్‌బిఐ ప్రధాన పాత్ర పోషించడంపై సంతోషం వ్యక్తం చేశారు. గాంధీజీ క్లీన్ భారత్ దార్శనికతను దేశ వ్యాప్త ప్రజల ద్వారా సాకారం చేసేందుకు పరిశుభ్రత డ్రైవ్‌లో పాల్గొనడం, చెత్త రహిత భారతదేవం కలను సాధించడంలో ఎస్‌బిఐ తన పాత్రను పోషిస్తోందని చెప్పారు. స్వచ్ఛ భారత్ లక్ష్యం పట్ల నిబద్ధతను ప్రదర్శించి ఇతరులకు స్ఫూర్తినివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎల్‌బిసి కన్వీనర్, ఎస్‌బిఐ జనరల్ మేనేజర్ దేబాశిష్‌మిత్రాతో పాటు, డిప్యూటీ జిఎం మంజుశర్మ తదితర అధికారులు పాల్గొన్నారు.





షాపింగ్‌మాల్ ప్రారంభోత్సవం తర్వాత మాట్లాడుతున్న సినీతార రాశీఖన్నా

# మిర్యాలగూడలో సిఎంఆర్ షాపింగ్‌మాల్

### ప్రారంభించిన ఎమ్మెల్యే భాస్కర్‌రావు

### సందడి చేసిన సినీతార రాశీఖన్నా

**మిర్యాలగూడ క్రైం, అక్టోబరు 1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద వస్త్ర వ్యాపార సంస్థ సిఎంఆర్ షాపింగ్‌మాల్ 24వ బ్రాంచ్‌ని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అదివారం పట్టణంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వస్త్ర ప్రపంచంలో రారాజు సిఎంఆర్ మిర్యాలగూడలో ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. కార్పొరేట్ సంస్థల ఏర్పాటు వలన ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. సిఎంఆర్ సంస్థ మిర్యాలగూడ పరిధిలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రూ. 25లక్షల విరాళంగా ఇవ్వడం వల్ల సంస్థ వ్యవస్థాపకులు మావూరి వెంకటరమణకు కృతజ్ఞతలు తెలిపారు. సిఎంఆర్ అధినేత ఫౌండర్ చైర్మన్ మావూరి వెంకటరమణ మాట్లాడుతూ ప్రపంచస్థాయి వస్త్ర సౌరభం మిర్యాలగూడలో లభిస్తుందని, కుటుంబమంతా మెచ్చేలా తక్కువ ధరలకే నాణ్యమైన దుస్తులు అందుబాటులో ఉంటాయని సిఎంఆర్ మేనేజర్ డైరెక్టర్ మావూరి మోహన్‌బాలాజీ పేర్కొన్నారు. దివన్‌స్టాప్ షాప్ ప్రారంభ వేడుకల్లో సినీతార రాశీఖన్నా సందడి చేసి ప్రత్యేక అకర్షణగా నిలిచారు. అన్ని ఫ్లోర్లు కలియ తిరిగి పలు మెడల్ చీర్లను ప్రదర్శించారు. ప్రముఖ సినీ నటుడు మిమిక్రి అర్టిస్ట్ శివారెడ్డి తన మిమిక్రీతో ప్రత్యేక అకర్షణగా నిలిచారు. సినీ తారలను చూసేందుకు, కొత్తగా ఏర్పాటు చేసిన షాపింగ్‌మాల్‌లో అఫర్ల కోసం ప్రజలు భారీగా చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, కౌన్సిలర్ చిలుకూరి రమాదేవిశ్యామ్, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు పహారాలో సాగిన మిలాద్ ఉన్ నబీ వేడుకలు



మిలాద్ ఉన్ నబీ సందర్భంగా పాతబస్తీలో బందోబస్తు ఏర్పాట్లలో పాల్గొన్న కొత్వాల్ ఆనంద్. చిత్రంలో శాంతిభద్రతల అదనపు కమిషనర్ విక్రంసింగ్‌మాన్, ట్రాఫిక్ చీఫ్ సుధీర్‌బాబు, హెడ్‌క్వార్టర్స్ జాయింట్ సిపి శ్రీనివాసులు, దక్షిణ మండల డిసిపి సాయి చైతన్య తదితరులు

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ముస్లింలు జరుపుకునే మిలాద్ వున్నబీ వేడుకలు ఆదివారం నాడు రాష్ట్ర వ్యాప్తంగా భారీ పోలీసు పహారా మధ్య ప్రశాంతంగా ముగిసింది. జంట నగరాలు, శివార్లలో మిలాద్ వున్నబీ సందర్భంగా ముస్లిం యువకులు, చిన్నారులు అనేకచోట్ల ర్యాలీలు చే బట్టారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పాతబస్తీలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల సందర్భంగా పాతబస్తీలో అనేకచోట్ల జెండాలు, తోరణాలు కట్టారు.

### పలుచోట్ల ఫ్లై ఓవర్ల మూసివేత

పాతబస్తీలోని గుల్జార్ హౌస్ నుంచి మదీనా, చత్తబజార్, పత్తర్‌గట్టి, అలీజా కోట్ల మీదుగా మొగల్‌పురా వరకు జ రిగిన ర్యాలీలో వేల సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు. కాగా మిలాద్ వున్నబీ పురస్కరించుకుని ఆయా ప్రాంతాలలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ర్యాలీలు సాగిన మా ర్గాలలో అవసరాన్నిబట్టి వాహనాలను దారి మళ్లించారు. మరోవైపు ఈ వేడుకల్లో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా వుండేందుకు బందోబస్తు ఏర్పా టు చేయగా దీనిపై కొత్వాల్ ఆనంద్ సహా ఇతర ఉన్నతాధికారులు స్వయంగా సమీక్షించారు. పాతబస్తీలో భద్రతా ఏర్పాట్లను కొత్వాల్ ఆనంద్ స్వయంగా సమీక్షించడం తో పాటు ర్యాలీలో పాల్గొన్న వారి అభినందనలు అందుకున్నారు. అనంతరం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ నుంచి ర్యాలీలు జరిగిన ప్రాంతాలలో బందోబ స్తును సిసి టివిల ద్వారా సమీక్షించారు.

కాగా మిలాద్ వున్నబీ గత నెల 28వ తేదీనే జరిగింది. అయితే ఆ రోజున గణేష్ నిమజ్జన వేడుకలు వుండడంతో మిలాద్ వు న్నబీ సందర్భంగా నిర్వహించే ర్యాలీని ఈ నెల ఒకటవ తేదీకి ముస్లిం పెద్దలు వాయిదా వేయడం తెలిసిందే. ఆదివారం నాడు మిలాద్ వున్న బీ ర్యాలీ సాఫీగా సాగగా పలుచోట్ల కుర్రకారు వేగంగా వాహనాలు నడపడంతో ముందు జాగ్రత్త చర్యగా ఫ్లై ఓవర్లను పోలీసులు మూసివేశారు. ఇందిరా పార్క్ ఫ్లై ఓవ ర్‌తో పాటు మరికొన్ని ఫ్లై ఓవర్లను ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు మూసివేశారు. ర్యాలీల హోరు సద్దుమణిగాక వాటిని తిరిగి వాహనాల రాకపోకలకు అనుమతించారు.




# ఎల్ఐసిలో 'స్వచ్ఛతా హీ సేవా'

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** గాంధీ జయంతి 2వ తేదీని పురస్కరించుకుని హైదరాబాద్, సికింద్రాబాద్‌లని ఎల్ఐసి కార్యాలయాల్లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు జరిగాయి. ఈ మేరకు దీనికి సంబంధించి ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. నగరంలోని నాలుగు ప్రాంతాల్లో పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. స్వచ్ఛ భారత్ అభియాన్ కింద పౌరులందరికీ పారిశుద్ధ్య సేవలను అందించేందుకు దేశ వ్యాప్తంగా స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలు జరుగుతున్నాయని ఈ సందర్భంగా జోనల్ మేనేజర్ ఎల్ కె శాంసుందర్ అన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్, పరిశుభ్రత, వ్యర్థాల క్రమబద్ధీకరణ, రీసైక్లింగ్, ప్రత్యమ్నాయల ప్రాముఖ్యతను గూర్చి వివరించారు. చెత్త రహిత భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు సామూహిక స్థాయిలో ప్రయత్నాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాయిబాబు, రాజిబ్ బిశ్వాస్, ఆదినారాయణ, సతీష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# దసరా పర్వదినానికి 5,265 ప్రత్యేక బస్సులు

### ఆర్టీసి ఎండి సజ్జనార్

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకుని సొంత ఊర్లకు వెళ్లే వారి సౌకర్యార్థం 5,265 ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు ఆర్టీసీ ఎండి సజ్జనర్ వెల్లడించారు. వీటిల్లో సాధారణ చార్జీలనే వసూలు చేస్తామని పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటనలో ఈ నెల 13వ నుండి 25 వరకూ ఈ ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయన్నారు. వీటిలో 536 సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కల్పించినట్లు చెప్పారు. అయితే 22, 23, 24 తేదీల్లో రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉండటంతో అవసరాన్ని బట్టి మరిన్ని ప్రత్యేక సర్వీసులను నడుపుతామని తెలిపారు. గత ఏడాది 4,280 బస్సులు నడపగా, ఈ సారి 20 శాతం అదనంగా ఏర్పాటు చేశామన్నారు. జంటనగరాల నుండి రాష్ట్రంతో పాటు, కర్నాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక బస్సులు నడుస్తాయన్నారు. ఈ నెల 21 నుండి 23 వరకూ అనంతపురం, చిత్తూరు, కడప, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు వైపునకు వెళ్లే బస్సులు ఎంజిబిఎస్ నుండి, ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ వైపునకు వెళ్లేవి జేబీఎస్, పికెటన నుండి, వరంగల్, హన్మకొండ, జనగామ, పరకాల, మహబూబాబాద్, యదగిరిగుట్ట వైపు వెళ్లేవి ఉప్పల్ క్రాస్ రోడ్డు, బస్టాండు నుండి, విజయవాడ, విజయనగరం, గుంటూరు, విశాఖప్నటంకు ఎల్బీనగర్ నుండి బయలు దేరతాయని వివరించారు.




తెలంగాణ అభ్యుదయ రచయితల సంఘం(అరసం) రాష్ట్ర తృతీయ మహాసభలో మాట్లాడుతున్న పెనుగొండ లక్ష్మీనారాయణ

# కవులు, రచయితల ఐక్య సంఘటన అవసరం

### 'అరసం' జాతీయ అధ్యక్షుడు పెనుగొండ లక్ష్మీనారాయణ

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** దేశంలో నెలకొన్న దారుణమైన పరిస్థితుల్లో కవులు, రచయితల ఐక్య సంఘటన అవసరమని అఃల భారత అరసం అద్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ అన్నారు. పాలకులు ద్వారానే భారతదేశంలో ఫాసిజం, అడుగు పెడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ అభ్యుదయ రచయితల సంఘం(అరసం) రాష్ట్ర మూడవమహాసభలు హైదరాబాద్ బొగ్గుల కుంట డాక్టర్ సి.నారాయణరెడ్డి నగర్ సారస్వత పరిషత్తు ఆదివారం ప్రారంభమయ్యాయి. తొలుత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పూర్వ అరసం ప్రధాన కార్యదర్శి ఏటుకూరి ప్రసాద్ నారాయణరెడ్డి నగర్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అరసం పతాకాన్ని ఆవిష్కరించారు. అరసం వర్దిలాల్లి నినాదించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన శాలను జాతీయ ఇష్టా ఉపాధ్యక్షులు కందిమళ్ల ప్రతాప్‌రెడ్డి ప్రారంభించారు. అరసం రాష్ట్ర అధ్యక్షులు ఆర్.వి.రామారావు సభాధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా పెను గొండ లక్ష్మినారాయణ మాట్లాడుతూ ఆర్థిక ప్రయోజనాల కోసం మణిపూర్‌లో రెండు తెగాల మధ్య అల్లర్లను సృషించారని, మెజార్టీ తెగను ప్రభుత్వమే ప్రోత్సహిస్తోందని విమర్శించారు. అ రాష్ట్రంలో ఆటవీక కార్యకలాపాలు చేపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ప్రజా సాంస్కృతిక పునర్నిర్మాణం అవసరమని కె.శ్రీనివాస్ అన్నారు. పాలకులు మారినా వారు వేసిన విష బీజాలను తొలగించేందుకు దశాబ్దాల కాలం పడుతుందని, వాటిని తొలగించడం సాంస్కృతిక ఉద్యమం ద్వారానే సాధ్యమన్నారు..గౌరీ లంకేష్ ఘటన ఇందులో భాగమన్నారు. అదివాసులు, దళితులపైన కూడా మతత్వం ప్రభావం పడుతుందని ఆవేధన వ్యక్తం చేశారు. ఔదేశ్ రాణి మాట్లాడుతూ మనుషులను చంపాలని ఏమతం చెప్పడం లేదన్నారు..ఎటుకూరి ప్రసాద్ మాట్లాడుతూ జాతీయ వాదం, మతోన్మాదం అనేరెండు కాళ్లపై కేంద్ర ప్రభుత్వం పయనిస్తుందన్నారు..ఆర్.వి.రామారావు మాట్లాడుతూ జాతీయ పేరుతో మతోన్మాదం వెయ్యి పడగలతో వచ్చిందన్నారు. ఈ సమావేశంలో అరసం ప్రధాన కార్యదర్శి రాపోలు సుదర్శన్ ఆహ్వానం పలుకగా, అరసం రాష్ట్ర కార్యదర్శి డి.కమలారెడ్డివందన సమర్పణ చేశారు. కమలారెడ్డి రచించిన నా జ్ఞాపకాలు, నాలేశ్వరం, శంకరం రచించి కవితా స్రవంతి పుస్తకాలను కె.శ్రీనివాస్ పాటు అరసం నేతలు ఆవిష్కరించారు.



# ఎంతో బాధగా ఉంది.. అయినా 15మందికే ఛాన్స్

## మణికట్టు స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్

**న్యూఢిల్లీ:** ప్రపంచకప్‌లో స్థానం ఆశించిన యుజ్వేంద్రచాహల్‌కు నిరాశే ఎదురయింది. మణికట్టు మాంత్రికుడిగా చాహల్‌ను తీసుకుం టారని అంతా భావించినా కుల్‌దీప్ యాదవ్‌ను ప్రధాన స్పిన్నర్‌గా ఎంపికచేసింద. ఇపుడీ వరల్డ్‌కప్‌తోపాటు అంతకుముందు టి20 ప్రపంచకప్, 2021, టి20 ప్రపంచకప్ 2022లో కూడా చాహల్ ఆడలేకపోయాడు. ఇలామూడు ప్రపంచకప్‌ల్లో ఆడలేకపోవడం ఎంతో బాధగా ఉన్నా ఇదంతా సెలక్టర్ల నిర్ణయమేనని చాహల్ అన్నాడు.ప్రపంచకప్ కోసం బరిలోకి దిగాలంటే జట్టులో 15 మందికే ఛాన్స్ ఉంటుంది. ఎందుకంటే 17 లేదా 18 మందిని తీసుకోవడం ఉండదు. అయితే జట్టులో అవకాశం రానందుకు బాధగానే ఉంది. కానీ ఇలాంటి వాటితో బాధపడుతూ ఉండను. ఇది నేను లేని మూడో వరల్డ్‌కప్ అనిచెప్పాడు. జట్టులోస్థానంకోసం ఇతర స్పిన్నర్లతో పోటీపడను. నా బౌలింగ్‌ను అత్యుత్తమంగా సంధించేందుకే ప్రయత్నిస్తా. బాగా ఆడితే తప్పకుండా జట్టులోకి తీసుకుం టారని, తప్పకుండా ప్రతి ఒక్కరికీ సమయం వస్తుందని భవిష్యత్తులో వారిస్థానాన్ని భర్తీచేసే అవకాశం ఉంటుందన్నాడు. ప్రతిసారి సవాళ్లను ఎదుర్కొడం నాకిష్టమేనని ఇపుడు ప్రపంచకప్ జట్టులోని ఆటగాళ్లు అద్భుతంగా ఆడేవారేనని అన్నాడు. భారత్ విజయం సాధి స్తేచాలు. ఇదేమీ వ్యక్తిగతగేమ్‌కాదని, తాను జట్టులో ఉన్నా లేకపోయినా వారంతా నా సహోదరులేనన్నాడు. భారత్‌కే నేనే మద్దతు ఇస్తా. మళ్లీ తీవ్రంగా శ్రమించి జట్టులోకి వచ్చేందుకు కృషిచేస్తానని చాహల్ అన్నాడు. మాజీలు కూడా అనేకమంది చాహల్‌ను తీసుకుంటే బాగుండేదని వ్యాఖ్యలుచేసారు.

# ఒకేరోజు 2సార్లు పాక్ ఓటమి

## ఆసియాడ్‌లో చెలరేగుతున్న భారత ప్లేయర్లు



**హ్యాంగ్జౌ:** చైనా వేదికగాజరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత్‌కు షూటింగ్‌లో మరో పతకం వచ్చింది. పురుషుల వ్యక్తిగత ట్రాప్ ఈవెంట్‌లో 32 ఏళ్ల షూటర్ కైనన్ చెనాయ్ కాంస్యపతకం సాధించాడు. ఈ ఈవెంట్ ఫైనల్‌లో 40కి 32 పాయింట్లుసాధించి కైనన్ మూడోప్లేస్‌లో నిలిచాడు. ఆతడికి కాంస్యం వచ్చింది. ఇదే ఈవెంట్‌లో మరో షూటర్ జొరావార్ సింగ్ సంధూ ఐదోస్థానంలో నిలిచాడు. ఫైనల్‌లో జొరావర్ కేవలం 23/30 స్కోరు మాత్రమే సాధించాడు. ఇక మరో మ్యాచ్‌లో భారత స్క్వాష్ మిక్సెడ్ డబుల్స్ జోడీ మరో విజయం సాధించింది. పాకిస్థాన్ జోడీతోజరిగిన మ్యాచ్‌ను కేవలం 11 నిమిషాల్లోనే భారత్ జోడీ విజయం సాధించింది. దీపికా పల్లికల్, హారీందర్‌పాల్ సంధూ ఇద్దరూ మంచి ఆటతీరును ప్రదర్శించారు.పాక్‌జోడీ మెహ్‌విష్ ఆలీ,నూర్‌జమాన్ ఏమాత్రం పోటీ ఇవ్వలేకపోయింది. కేవలం 11 నిమిషాలుమాత్రమే సాగిన ఈమ్యాచ్‌లో పల్లికల్, హారీందర్‌పాల్ ఇద్దరూ కూడా 11-4, 11-1 తేడాతో చిత్తుగా పాక్‌ను ఓడించారు. తర్వాతకాసేపటికే మరో మ్యాచ్‌లోకూడా పాక్‌ను ఓడించారు.స్క్వాష్‌లోనే జరిగిన మిక్సెడ్ డబుల్స్ విభాగంలో జరిగిన పూల్ డీమ్యాచ్‌లో భారత్‌కు చెందిన అనాహత్‌సింగ్, అభయ్‌సింగ్ చెలరేగారు. పాక్‌కు చెందిన సదియాగుల్, ఫర్హాన్ జమాన్‌పై భారత్‌జోడీ11-3, 11-2 తేడాతో విజయంసాధించింది. దీనితో స్క్వాష్‌లో భారత్ ఒకేరోజు రెండుసార్లు పాక్‌ను ఓడించినట్లయింది. ఇక బాక్సింగ్‌లో 2022 వరల్డ్‌ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం గెలిచిన జాస్మిన్‌లంబోరియా తడబడింది. 60 కిలోల విభాగంలో పోటీపడిన ఆమె ఉత్తరకొరియా బాక్సర్‌చేతిలో పరాజయం పాలయింది. దీనితో ఆమె ఆసియా క్రీడలనుంచి నిష్క్రమించింది. మరో మహిళా బాక్సర్‌ప్రవీణ్ ఈ పోటీల్లో రాణించింది. 57 కిలోల విభాగంలో ఉజ్బెకిస్తాన్ బాక్సర్‌నోడించి సెమీఫైనల్స్‌లో అడుగుపెట్టింది. దీనితో బాక్సింగ్‌లో భారత్‌కు మరో మెడల్ ఖాయమైంది.



# హాకీలో పాక్‌పై భారత్ గెలుపు

**హ్యాంగ్జౌ:** చైనాలోజరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత హాకీజట్టు చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో పోటీపడి గెలిచింది. భారత్ జట్టు 10-2 తేడాతో ఘనవిజయం సాధించింది. ఇదే పోటీల్లో పాల్గొనేందుకు భారత క్రికెట్‌జట్టుకూడా హ్యాంగ్‌జౌ చేరుకుంది. భారత హాకీ టీమ్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ ఏకంగా నాలుగు గోల్స్‌చేసి జట్టును నడిపించాడు.

ఆతనితోపాటు మన్‌దీప్‌సింగ్, సుమిత్ వరుణ్‌కుమార్,షంషేర్‌సింగ్, లలిత్‌కుమార్ ఉపాధ్యాయ కూడా గోల్స్‌చేసారు. బదులుగా పాకిస్తాన్ కేవలం రెండుగోల్స్ మాత్రమే చేయగలిగింది. దీనితో భారత హాకీ టీమ్ మ్యాచ్ ఆడుతుండగా క్రికెట్‌టీమ్ మొత్తం స్టాండ్స్‌లో కూర్చుని హాకీ టీమ్‌ను చీర్‌చేసింది.,ఈ మ్యాచ్‌కోసం భారత క్రికెట్‌జట్టుసభ్యులు ప్రేక్షకులుగా కూర్చుని హాకీటీమ్‌ను ప్రోత్సహించారు.



# ఆసియాడ్‌లో మరో రెండు స్వర్ణాలు

**హ్యాంగ్జౌ:** ఆసియా క్రీడల్లో భారత్‌మరో రెండు స్వర్ణాలను కైవసంచేసుకుంది. మూడువేలమీటర్ల స్టీపుల్‌ఛేజ్, షాట్‌పుట్ విభాగాల్లో రెండు బంగా రుపతకాలు వచ్చాయి. స్టీపుల్‌ఛేజ్ 3వేలమీటర్ల రేసులో అవినాశ్ సాబ్లే విజయం సాధించాడబు. ఇక షాట్‌పుట్‌లో భారతబాహుబలి తేజిందర్ పాల్‌సింగ్ తూర్ స్వర్ణం నెగ్గాడు. అందరికంటే ఎక్కువగా 20.36 మీటర్లు విసిరి విజేతగా నిలతిచాడు. అంతకుముందు హైదరాబాదీ బాక్సర్ నిఖత్‌జరీన్ 50 కిలోల విభాగంలో కాంస్యంతో నిలిచింది. పురుషుల 50 మీటర్లట్రాప్ ఈవెంట్‌లో భారత్ కాంస్యం నెగ్గింది. మహిళల 1500 మీటర్ల ఫైనల్‌లోహార్మిలన్ రజతంతో నిలిచింది. పురుషుల 1500 మీటర్ల ఫైనల్‌లో అజయ్‌రజతం, జిన్సన్ జాన్సన్ కాంస్యంతో సత్తాచాటారు. ఇప్పటివరకూ మొత్తం 48 పతకాలను భారత క్రీడాకాలరు సాధించిన సంగతి తెలిసిందే.

# వన్డే వరల్డ్‌కప్‌లో వికెట్ల వీరులు ఎక్కువే!



**న్యూఢిల్లీ:** వన్డేప్రపంచకప్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్లు కూడా ఎక్కువ మందే ఉన్నారు. ఈలిస్ట్‌లో ఆసీస్ పేస్ దిగ్గజం గ్లెన్ మెక్‌గ్రాట్ మొదటిస్థానంలోఉన్నాడు. మెక్‌గ్రాట్ పదేళ్లకాలంలో 39 వరల్డ్‌కప్ మ్యాచ్‌లు ఆడి 71 వికెట్లు తీసాడు. ఇందులో రెండు ఐదు వికెట్లు రికార్డుకూడా ఉంది. వరల్డ్‌కప్‌లో మెక్‌గ్రాత్ అత్యుత్తమ గణాంకాలు 15/7గా ఉన్నాయి. ఇక స్పిన్ లెజెండ్, శ్రీలంక మాజీ బౌలర్ ముత్తయ్య మురళీధరన్ రెండోస్థానంలో ఉన్నాడు. 1996నుంచి 2011 మధ్యలో 40 మ్యాచ్‌ల్లో 68 వికెట్లుతీసాడు. వీటిలో నాలుగు వికెట్ల రికార్డుకూడా ఉంది. మురళ మంచి రికార్డు ఇ/19గా ఉంది. మూడోస్థానంలో శ్రీలంకమాజీ పేసర్ లసిత్‌మలింగ్ నిలిచాడు. 2007-2019మధ్యలో 29 మ్యాచ్‌ల్లో 56 వికెట్లుతీసాడు. వీటిలో నాలుగు వికెట్లు రికార్డుకూడా ఉంది. మరోసారి ఐదు వికెట్లుసాధించాడు. మలింగ రికార్డు 38/6గా ఉంది.మలింగ తర్వాత పాక్ పేస్ లెజెండ్ వసీమ్ అక్రమ్: నిలిచాడు. 1987-2003 మధ్యలో 38 మ్యాచ్‌ల్లో 55 వికెట్లు తీసారు. ఇందులో రెండు నాలుగు వికెట్లు ఘనతలు ఓ ఐదు వికెట్ల ఘనత ఉన్నాయి. ప్రపంచకప్‌లో అక్రమ్ మంచి గణాంకాలు 5/28గా ఉన్నాయి. ఇక భారత బౌలర్ జహీర్‌ఖాన్ ఏడోస్థానంలోఉన్నాడు. జహీర్ 2003-2011మధ్యలో 23 మ్యాచ్‌ల్లో 44 వికెట్లుతీసాడు. వాటిలో ఒకేసారి నాలుగువికెట్లు రికార్డుకూడా ఉంది. జహీర్ సగటు 4/42గా ఉంది. ప్రస్తుతం క్రికెట్‌లో కొనసాగుతున్న ఆసీస్ పేసర్‌మెచెల్‌స్టార్క్ 18 మ్యాచ్‌ల్లో 49 వికెట్లుతీసాడు. ఐదోస్థానంలో కివీస్ స్పీడ్‌గన్ ట్రెంట్ డబౌల్ట్ 19 మ్యాచ్‌ల్లో 39 వికెట్లు తీసాడు. పదోస్థానంలో నిలిచాడు. ఇదిలా ఉంటే ఈనెల ఐదవ తేదీనుంచి ప్రపంచకప్ స్టార్ట్ అవుతోంది.



# గోల్ఫ్‌లో అదితికి రజతం

**హ్యాంగ్జౌ:** ఆసియా క్రీడల్లో భారత్ ఖాతాలోకి మరో మూడు పతకాలుచేరాయి. షూటింగ్‌లోరెండు, గోల్ఫ్‌లో ఒక పతకం టీమిండియా సొంతం అయింది. భారత గోల్ఫ్ క్రీడలో తొలిసారి ఒక మహిళ పతకం సాధించింది. మహిళల వ్యక్తిగత విభాగంలో అదితి అశోక్‌రజతపతకం సాధించింది. ఆసియాక్రీడల్లో గోల్ఫ్‌లో పతకం గెలిచిన తొలి భారతీయ వమిళగా ఆమె చరిత్రసృష్టించింది. పురుషులట్రాప్ టీమ్ ఈవెంట్‌లో చెనాయ్, జొరావర్‌సింగ్; పృథ్వీరాజ్‌బృందం పసిడిని గెలుచుకుంది. మహిళల ట్రాప్‌టీమ్ విభాగంలో మనీషా ప్రీతి, రాజేశ్వరిజట్టు రజతం సాధించింది.ఇప్పటివరకూ భారత్ పతకాలు 41కి పెరిగాయి. 11 స్వర్ణపతకాలు, 16 రజతాలు, 14 కాంస్యపతకాలున్నాయి. వీటిలో ఒక్క షూటింగ్‌లోనే 21 పతకాలు లభించాయి. ఇకపై స్టార్ బాక్సర్ నిఖత్‌జరీన్ 50 కిలోల విభాగంలో సెమీస్‌లో తలపడుతోంది. బ్యాడ్మింటన్‌టీమ్ విభాగంలో భారత్‌ఫైనల్‌కు చేరింది. చైనాతో గోల్డ్ కోసం తలపడుతోంది. లాంగ్‌జంప్‌లోమురళీ శ్రీశంకర్ ఫైనల్ చేరాడు

# పుంజుకుంటున్న రిటైల్ రంగం

**ముంబై, అక్టోబరు 1:** కరోనా మహమ్మారి ప్రభావం రిటైల్ రంగంపై తీవ్ర ప్రభావాన్ని చూపించింది. దీంతో షాపింగ్ మాల్స్ విలవిల్లాడిపోయాయి. ఆన్‌లైన్ కొనుగోళ్ల వృద్ధి చూశాక ఇక ఆఫ్‌లైన్ లోని రిటైల్ రంగం కొలుకోవడం కష్టమేమో



అనిపించింది. కానీ ఇప్పుడు పరిస్థితులు మారి పోయాయి. కరోనా ప్రభావం నుంచి షాపింగ్ మాల్స్ శరవేగంగా కోలుకున్నాయి. మాల్స్‌లోని రిటైల్ దుకాణాలలో కొనుగోలుదారుల సందడి, మలీప్లెక్స్‌లలో వీక్షకుల తాకిడి పెరగడంతో మాల్స్ నిర్వాహకులలో కొత్త ఉత్సాహం నెల కొంది. మరోవైపు దేశవ్యాప్తంగా కొత్త షాపింగ్ మాల్స్ వస్తున్నాయి. షాపింగ్ మాల్స్, హైస్ట్రీట్‌లలో వాణిజ్య కార్యకలాపాలు పెరిగాయి. ఈ యేడాది ప్రథమార్థంలో హైదరాబాద్‌లో రిటైల్ లీజులు 137శాతం పెరిగాయని నివేదిక వెల్లడించింది. అయితే రిటైల్ మార్కెట్ పరిమాణం ఇంకా పెరగాల్సి ఉందని, ఇతర నగరాలతో పోలిస్తే హైదరాబాద్ రిటైల్ రంగం చాలా వెనకబడి ఉంది. ఫ్యాషన్, హోమ్‌వేర్, డిపార్ట్‌మెంటల్ స్టోర్స్ వంటి రిటైలర్ల డిమాండ్‌ను బట్టి షాపింగ్ మాల్స్‌లో లీజు లావాదేవాలు జరుగుతుంటాయి. ఈ యేడాది ముగింపు నాటికి దేశంలోని ఎనిమిది ప్రధాన నగరాలలో రిటైల్ లీజులు 17-28 శాతం మేర పెరిగి 55-60 లక్షల చదరపు అడుగులకు చేరు తుందని అంచనా వేసింది. 2019లో అత్యధికంగా 68 లక్షల చదరపు అడుగుల లీజు లావా దేవీలు జరిగాయి. 2021లో 39 లక్షలు, 2022లో 47 లక్షల చదరపు అడుగుల రిటైల్ లీజు కార్యకలాపాలు పూర్తయ్యాయి. డిమాండ్ ఉన్న ప్రాంతాలలో నిర్మాణం పూర్తికాక ముందే లీజులు జరుగుతు న్నాయి. గత యేడాది డిమాండ్ అంతంత మాత్రంగానే ఉండడంతో పూర్తయ్యే దశకు చేరినా లీజు లావాదేవీలు ఆశించిన స్థాయి లో జరగలేదు. అయితే ఈయేడాది కొంత సాను కూల వాతావరణం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ యేడాది జనవరి నుంచి జూన్ వరకు నగరంలో 2.5 లక్షల చదరపు అడుగుల రిటైల్ స్థల లీజు లావాదేవీలు జరి గాయి.

# ఫండ్స్ నామినీ ఎంపికపై సెబి కొత్త రూల్స్

**ముంబై, అక్టోబరు 1:** ఈ మధ్య కాలంలో మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టే వారి సంఖ్య అంతకంతకు పెరుగుతూ వస్తోం ది. అయితే ఇన్వెస్టర్ల సంపద వారి తదనంతరం ఎవరికి చెందాలో నిర్ణ యించుకునేందుకు నామినీని ఎంచుకోవ డాన్ని సెబి తప్పనిసరి చేసింది. ఈ గడువు సెప్టెంబరు నెలాఖరుతో ముగియ నుండగా, తాజాగా మరో ప్రకటన చేసింది. పెట్టుబడిదారుల ప్రయోజ నాలను రక్షించేందుకు పలు చర్యలు తీసుకుంటున్నర మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి, నామినీ ఎడిషన్‌పై మరోసారి స్పందిం చింది. గడువు తేదీ లోగా నామినీని ఎంచుకోలేని వారికి మరో అవ కాశం కల్పించింది. ఈ యేడాది చివరిలోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశిం చింది. ఈ నిర్ణయం వల్ల మరింత మంది లబ్ధి పొందుతారని మార్కెట్ వర్గాలు భావి స్తున్నాయి. తమ కుటుంబీకులు పెట్టుబడి పెట్టిన మొత్తాన్ని వారి అనంతరం చట్టబద్ధ వారసులకు ఆ మొత్తం అందే విధంగా సెబి గతంలోనే చర్యలు మొదలుపెట్టింది.



ఇందుకుగాను నామినీని యాడ్ చేయడం తప్పనిసరి చేసింది. ఇదే సమయంలో నామినీ ఎంపిక నుంచి వైదొలగడానికీ అవకాశం కల్పించింది. అయితే గడువు తేదీలోగా ఈ ప్రక్రియను పూర్తి చేయకపోతే ఫోలియోలను స్తంభింప చేస్తామని కూడా హెచ్చరించిం ది. అంతటితో ఆగని సెబి, పెట్టు బడిదారులను అప్రమత్తం చేసేం దుకు 15 రోజులకు ఒకసారి రిమైం దర్ మెయిల్స్, మెసేజ్‌లు పంపించాలని అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలను కోరిం ది. తద్వారా ఈ నామినేషన్ ఎంపిక ప్రక్రియను పూర్తిగా విజయవంతం చేయాలని భావిస్తోంది. అందుకే తమపరిధిలోని ఇన్వెస్టర్స్, నామి నీ ఎంపిక పూర్తి చేయడం లేదా వైదొలగడం తప్పని సరి చేసేలా ఎఎంసిల పై ఒత్తిడి తీసు కొస్తోంది.

# ఐపిఒకు జునిపర్ హోటల్స్

**ముంబై, అక్టోబరు 1:** లగ్జరీ హోటల్స్ డెవలప్‌మెంట్ కంపెనీ జునిపర్ హోటల్స్ స్టాక్ మార్కెట్లో లిస్టింగ్‌కు సిద్ధమవుతోంది. ఐపిఒను ప్రారంభించేందుకు కంపెనీ స్టాక్ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీకి డ్రాఫ్ట్ పేపర్‌ను దాఖలు చేసింది. జునిపర్ హోటల్స్ సరాఫ్ హోటల్స్, జునిపర్ ఇన్వెస్ట్‌మెంట్స్, హయత్ హోటల్స్ కార్పొరేషన్ యాజమాన్యంలో ఉంది. జునిపర్ హోటల్స్ రూ.10 ముఖ విలువ తో తాజా ఈక్విటీని జారీ చేయనుంది. ఈ కంపెనీ ఐపిఒ ద్వారా రూ.1800కోట్లు సమీకరించనుంది. ఈ ఐపిఒలో ఆఫర్ ఫర్ సేల్ ఉండదు. అంటే ప్రమోటర్లు లేదా పెట్టుబడిదారులు తమ వాటాను విక్రయిం చరు. ఐపిఒలో సంస్థాగత పెట్టుబడి దారులకు 75శాతం, సంస్థాగత పెట్టుబడి దారులకు 15శాతం, రిటైల్ పెట్టుబడి దారులకు 15 శాతం ఈక్విటీ జారీ చేయనున్నారు. డ్రాఫ్ట్ పేపర్ ప్రకారం, ఐపిఒ ద్వారా సేకరించిన మొత్తంలో, కంపెనీ 1500 కోట్ల రూపాయలతో రుణాన్ని తిరిగి చెల్లించ నున్నారు. మిగిలిన మొత్తాన్ని సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం ఉపయోగి



స్తుంది. కంపెనీ వ్యవస్థాపకులు అరుణ్ కుమార్ సరాఫ్ జునిపెర్ హోటల్స్ చైర్మన్, ఎండి, వరుణ్ సరాఫ్ ఉన్నారు. భారత దేశంలో హయత్ వ్యూహాత్మక పెట్టుబడులు పెట్టిన ఏకైక హోటల్ డెవలప్‌మెంట్ కంపెనీ జునిపర్ హోటల్స్ ఉంది. సరాఫ్ గ్రూప్, హయత్ నాలుగు దశా బ్దాల భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయి. 1982లో రాజధాని న్యూఢిల్లీలో తొలి హయత్ హోటల్ ప్రారంభమైంది. కంపెనీ భారత్, నేపాల్‌లో 12 హోటళ్లను అభివృద్ధి చేసింది. 2022-23 ఆర్థిక సంవత్స రంలో కంపెనీ ఆదాయం రూ.827.8 కోట్లు కాగా, 2021-22లో రూ.188 కోట్లతో పోలిస్తే కంపెనీ నష్టం రూ.1.2 కోట్లకు తగ్గింది. జెఎం ఫైనాన్షియల్ లిమిటెడ్, సిఎల్ఎస్ఎ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఐసిఐసిఐ సెక్యూరిటీస్ లిమిటెడ్ ఐపిఒ యొక్క బుక్ రన్నింగ్ లీడర్ మేనేజర్లుగా ఉన్నాయి.

# అదానీలో అబుదాబి కంపెనీ ఐహెచ్‌సి వాటా విక్రయం

**ముంబై, అక్టోబరు 1:** అదానీ గ్రూప్ కంపెనీల్లో భారీగా పెట్టు బడులు పెట్టిన 18 నెలల్లోనే అబుదాబికి చెందిన ఇంటర్నేష నల్ హోల్డింగ్ కంపెనీ పిజెఎస్‌సి (ఐహెచ్‌సి) భారీ నష్టాలకు విక్రయించనుంది. ఈ సంస్థ 18 నెలల క్రితం మూడు అదానీ గ్రూప్ కంపెనీల్లో 15,400 కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టింది. ఇందులో అదానీ గ్రీన్ ఎనర్జీలో 3,850 కోట్ల రూపాయలు, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్‌లో 3,850 కోట్ల రూపాయలు, అదానీ ఎంటర్‌ప్రైజెస్‌లో 7,700 కోట్ల రూపాయలు చొప్పున ఇన్వెస్ట్ చేసింది. ఇప్పుడు అదానీ గ్రీన్‌లో తనకున్న 1.26 శాతం వాటా, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ 1.41 శాతం వాటాను విక్రయించనున్నట్లు అబుదాబి సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్‌కు సమాచారం ఇచ్చింది. ఈ రెండు కంపెనీల్లో తనకున్న పెట్టుబడులను విక్రయించేందుకు వ్యూహాత్మక కొనుగోలుదారుతో ఒప్పందానికి వచ్చినట్లు తెలిపింది. ఎంత విలువకు విక్రయించేదీ వెల్లడించలేదు. కాకపోతే ఐహెచ్‌సి ఇన్వెస్ట్ చేసిన దానితో పోలిస్తే, ఈ రెండు కంపెనీలు చాలా తక్కువలో ట్రేడ్ అవుతున్నాయి. దీంతో భారీ నష్టాలకే విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది.

# వాణిజ్యం

# చైనా పారిశ్రామిక కార్యకలాపాలు భేష

**బీజింగ్, అక్టోబరు 1:** ఇటీవల కాలంలో చైనా ఆర్థిక వ్యవస్థ ఆటుపోట్లను ఎదుర్కొంటోంది. కరోనా ఆంక్షలు, రియల్ ఎస్టేట్ రంగం పడిపోవడం వంటి కారణాల వల్ల ఆ దేశ పారిశ్రామిక ఉత్పత్తి భారీగా పడిపోయింది. దేశ ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టడానికి అక్క డి ప్రభుత్వం కీలక చర్యలు కూడా మొదలు పెట్టింది. గత కొద్ది నెలలుగా తీసుకుంటున్న నిర్ణయాల కారణంగా చైనా పారిశ్రామిక కార్య కలాపాలు కొంత మేరకు పుంజుకున్నాయి. గత ఆరు నెలల నుంచి సెప్టెంబరు నాటికి చైనా పారిశ్రామిక కార్యకలాపాలు మొదటిసారిగా పెరిగినట్లు నేషనల్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ నివేదిక పేర్కొంది. ఆ దేశ ఉత్పత్తుల కొనుగోలు సూచిక (పిఎంఐ) సెప్టెంబరులో 49.7 నుంచి 50.2కి పెరిగింది. సేవా రంగ కార్యకలా పాలు, నాన్-మాన్యుఫ్యాక్చరింగ్ పిఎంఐ ఆగస్టులో 51.0 ఉండగా, అది ఇప్పుడు 51.7కు చేరుకుంది. తయారీ, తయారీయేతర కార్యకలాపాల మిశ్రమ పిఎంఐ 51.3 నుంచి సెప్టెంబరు 52.0 పెరిగి నట్లు నివేదిక పేర్కొంది. రియల్ ఎస్టేట్ రంగా నికి సంబంధించి ప్రభుత్వం సడలింపులు ఇవ్వ డం ద్వారా చైనా ఆర్థిక వ్యవస్థ కొంతవరకు గాడినపడ్డట్టు కనిపిస్తుంది. రుణ రేట్లను తగ్గించ డంతో సహా వృద్ధిని పెంచడానికి తీసుకుంటున్న చర్యలు క్రమంగా ఫలిస్తున్నాయి. అయితే చైనా ఆర్థిక వ్యవస్థ ఈ యేడాది ప్రభుత్వ వార్షిక వృద్ధి లక్ష్యమైన 5 శాతానికి చేరుకోవడానికి మరింత విధాన మద్దతు అవసరమని విశ్లేషకులు అంటున్నారు.

# అధిక పెన్షన్‌కు గడువు పెంపు

**న్యూఢిల్లీ, అక్టోబరు 1:** భవిష్యత్ ఆర్థిక అవసరాల గురించి ఆలోచించే ధోరణి ఈ మధ్య ఉద్యోగుల్లో విపరీతంగా పెరుగుతోంది. వచ్చిన జీతాన్ని వెంటనే ఖర్చు చేసే అలవాటు నుంచి క్రమంగా పొదుపు, పెట్టుబడి వంటి పలు మార్గాల అన్వేషణకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రభుత్వం కూడా వారిని ప్రోత్సహించేందుకు పలు పథకాలను అమలు చేస్తోంది. నిబంధనలు ప్రకారం ప్రావిడెంట్ ఫండ్ కింద నమోదైన ఉద్యోగుల వేతనాల్లో కొంత మొత్తం ఇపిఎఫ్ కింద కోత విధించబడుతుంది. ఇందుకు అదనంగా అంతే మొత్తాన్ని యజమాని సైతం పే చేయాల్సి ఉంది. ఈ టోటల్ అమౌంట్‌లో కొంత భాగం సేవింగ్స్ కాగా మరికొంత పెన్షన్ కింద నెల నెలా జమ అవుతుంది. ఉద్యోగికి 60 యేళ్లు వచ్చినప్పటి నుంచి వారికి ఈ పింఛను బెనిఫిట్ లభిస్తుంది. కావాలంటే ఈ పింఛను అమౌంట్ మొత్తాన్ని పెంచుకునే అవకాశాన్ని ప్రభు త్వం కల్పించింది. అధిక పెన్షన్ కోసం యజమానులు తమ ఉద్యోగుల వివరాలను అప్ లోడ్ చేయడానికి గడువును ఇపిఎఫ్ఒ తాజాగా పెంచింది. డిసెంబరు 31 వరకు మరో అవకాశం ఇస్తూ నిర్ణయం తీసుకుంది. ఎంప్లాయర్స్, ఎంప్లాయర్స్ అసోసియేషన్ల నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు గుడవు పొడిగించినట్లు కార్మిక శాఖ తెలిపింది. సెప్టెంబరు 29 నాటికి అధిక పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న 5.52 లక్షల అప్లికేషన్స్ యజమానుల వద్ద పెండింగ్‌లో ఉన్నట్లు లేబర్ మినిస్ట్రీ వెల్లడించింది. అందుకే మరో 3 నెలల సమయం ఇచ్చినట్లు చెప్పింది. ఇలా గడువు తేదీని పొడిగించడం ఇప్పటి వరకు మూడోసారి కావడం విశేషం.





# 64% పెరిగిన ఆఫీస్ స్పేస్ లీజింగ్!

**బెంగళూరు, అక్టోబరు 1:** ఈ యేడాది మొద టి తొమ్మిది నెలల కాలంలో దేశంలోని ప్రధాన ఆరు నగరాల్లో ఆఫీస్ స్పేస్ గిరాకీ క్షీణించింది. జనవరి-సెప్టెంబరు మధ్య కాలంలో ఆఫీస్ స్పేస్ డిమాండ్ 3.8 కోట్ల చదరపు అడుగులుగా నమోదైంది. ఇది గతేడాది తొమ్మిది నెలల్లో ఉన్న 3.98 కోట్ల చదరపు అడుగుల కంటే 4.5శాతం తక్కువని రియల్ ఎస్టేట్‌కన్సల్టెన్సీ సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. మొత్తం ఆఫీస్‌స్పేస్ విభాగంలో దాదాపు సగం వాటాతో బెంగళూరు, ఢిల్లీ-ఎన్‌సిఆర్ అధిక వాటాను కలిగి ఉన్నాయి. త్రైమాసిక పరంగా జులై-సెప్టెంబరు మధ్య ఆరునగరాల్లో ఆఫీస్ స్పేస్ కార్యకలాపాలు 1.32 కోట్ల చదరపు అడుగులుగా నమోదయ్యాయి. ఇది గతేడాది కంటే 2శాతం ఎక్కువ. టెక్ ఆధారిత దక్షిణాది నగరాలు హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలలో సెప్టెంబరు వరకు 57 శాతం ఆఫీస్ స్పేస్ డిమాండ్ ఉంది. వాటిలో చెన్నై స్థిరంగా ఉన్నప్పటికీ, హైదరాబాద్‌లో ఆఫీస్ స్పేస్ లీజింగ్ 64శాతం పుంజుకోవడం విశేషం.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.